# మీడియా టుడే
జాతీయ తెలుగు దినపత్రిక
www.mediatodaydaily.com
CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) మన మీడియా - మన సమాజం
Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham
సంపుటి : 01 సంచిక : 170 CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) సోమవారం 21-9-2026 పేజీలు 12 వెల 5/-


# రేవంత్‌ది రాక్షస పాలన

**కాంగ్రెస్ ఎల్‌నినో కంటే ప్రమాదకారి**

**నిలదీస్తున్నందుకే డైవర్షన్ పాలిటిక్స్**

**మళ్లీ కేసీఆర్‌కే ప్రజల పట్టం: హరీశ్**



**యాదాద్రి, సెప్టెంబరు 20: మీడియా టుడే**

కాంగ్రెస్ ప్రభుత్వ మూడేళ్ల పాలనపై ఇప్పటికిప్పుడు ఎన్నికలు నిర్వహిస్తే ఎవరు గెలుస్తారంటూ చేసిన సర్వేలన్నీ మళ్లీ కేసీఆర్‌కే పట్టం కడుతున్నాయని బీఆర్ఎస్ శాసనసభాపక్ష ఉప నాయకుడు హరీశ్‌రావు చెప్పారు. కేసీఆర్ పాలన రైతు పాలన, సంక్షేమ పాలన అయితే.. రేవంత్‌రెడ్డిది రాక్షస పాలన అని ప్రజలు అభిప్రాయపడుతున్నారని పేర్కొన్నారు. విద్యార్థులు, నిరుద్యోగులు, రైతులు, మహిళలు ఏ వర్గం చూసినా కేసీఆర్ పాలనే బాగుండేదని ముక్తకంఠంతో చెబుతున్నారన్నారు. ఆదివారం యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరులో కాంగ్రెస్ నుంచి పలువురు నాయకులు బీఆర్ఎ?సలో చేరిన సందర్భంగా జరిగిన సభలో హరీశ్‌రావు మాట్లాడారు. రాష్ట్రంలో కరువు పరిస్థితులకు, కరెంటు కోతలకు ఎల్‌నినో కారణం కాదని, రేవంత్‌రెడ్డికి పాలన చేతకాక వచ్చిన కరువు అని ఆరోపించారు. కేసీఆర్ హయాంలో విద్యుత్తు ఉత్పత్తి కోసం థర్మల్ విద్యుత్తు ప్లాంట్లను వద్దించిన విస్తరిలా సిద్ధం చేసిపెడితే, రాష్ట్రంలో బొగ్గు లేదనే సాకుతో 35వేల మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తిని బంద్ పెట్టారన్నారు. కేసీఆర్ హయాంలో 24 గంటలు కరెంటు సరఫరా జరిగిందని, ఎప్పుడో ఒకప్పుడు 21 గంటలో, 22 గంటలో జరిగితే.. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సబ్‌స్టేషన్ల లాగ్‌బుక్ పరిశీలించి రచ్చ చేశారని గుర్తు చేశారు. ఇప్పుడు ఆరేడు గంటలు కూడా విద్యుత్తు సరఫరా కాకున్నా ఎందుకు నోరుమెదపడం లేదని ప్రశ్నించారు. అన్ని వనరులు, హంగులు ఉన్నా ప్రజలకు అందించకుండా మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్‌నినో కన్నా ప్రమాదకారి అని పేర్కొన్నారు.

**కమీషన్ల ప్రభుత్వం**

ఫైల్ క్లియర్‌కు 30శాతం, బిల్లు పాస్ కావాలంటే 15శాతం తీసుకుంటున్నారని, ఇది ముమ్మాటికీ 30శాతం కమీషన్ల ప్రభుత్వమని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. పాలనలో అన్నిరంగాల్లో విఫలమైన ప్రభుత్వంపై ప్రజలు ఎక్కడ తిరగబడతారనే భయంతో డైవర్షన్ పాలిటిక్స్‌కు పాల్పడుతున్నారన్నారు. మీరెంత బురదజల్లి, నీచపు రాజకీయాలు చేసినా ప్రజల పక్షాన నిలబడి నిలదీస్తామని హెచ్చరించారు. తమ భూములు, ఆస్తులు తెరిచిన పుస్తకం వంటివని, తమకు ఎటువంటి గెస్ట్‌హచి?సలు లేవని స్పష్టం చేశారు. సీఎం తమ్ముడి ఇల్లు శిఖం భూమిలో ఉందనే విషయం ప్రభుత్వానికి కనిపించటం లేదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ నాయకులు కేవీపీ, పట్నం మహేందర్‌రెడ్డి, మండలి చైర్మన్ ఇళ్లు కూడా వివాదాస్పద స్థలాల్లోనే ఉన్నాయని, తొలుత వాటిని కూలగొట్టాలని డిమాండ్ చేశారు. తాము బెదిరింపులకు భయపడమని, పోరాటాలు, కేసులు, జైళ్లు తమకు కొత్తకాదన్నారు. ఈ సభలో ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. మరోవైపు, విద్యుత్తు కోతలపై ఆరా తీయడానికి హరీశ్‌రావు మోటకొండూరు సబ్‌స్టేషన్‌ను సందర్శించారు. అక్కడి ఆపరేటర్‌ను లాగ్‌బుక్‌ను చూపించమని కోరగా, ప్రస్తుతం మాన్యువల్ లాగ్ బుక్ నిర్వహించడం లేదని, ఆన్‌లైన్ యాప్ ద్వారా నమోదవుతున్నట్టు సమాధానం ఇచ్చాడు. విద్యుత్తు సరఫరాపై కాంగ్రెస్ ప్రభుత్వం బండారం బయటపడుతుందనే లాగ్‌బుక్ మాయం చేశారని హరీశ్‌రావు ఆరోపించారు.

# ఒక్కొక్కరికి రెండు మూడు
# ఫాంహౌస్‌లు

**కొన్నింటిలో చట్టవ్యతిరేక కార్యకలాపాలు**

**200 ఏళ్లు పాలించిన నిజాం కంటే పదేళ్లు పాలించిన కేసీఆర్ ఆస్తులే అధికం**

**ఉద్యమం సమయంలో చెప్పుల్లేకుండా తిరిగామన్న వారికి ఇంత సంపద ఎలా వచ్చింది?**

**అవి నిజంగా వారి తాతల ఆస్తులైతే ఎన్నికల అఫిడవిట్‌లో ఎందుకు వెల్లడించలేదు?**

**ప్రజలకు నిజాలు తెలియాలనే క్షేత్రస్థాయి పర్యటనలు: కాంగ్రెస్ నేతలు**

**అజీజ్‌నగర్‌లో బీఆర్ఎస్ నాయకులకు చెందిన ఫాంహౌస్‌ల సందర్శన**

**రంగారెడ్డి, సెప్టెంబరు 20 మీడియా టుడే**

డ్రగ్స్ పార్టీలో రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడిన నిందితుడు పైలట్ రోహిత్‌రెడ్డితోపాటు పలువురు బీఆర్ఎస్ నేతలకు ఒక్కొక్కరికి రెండు, మూడు ఫాంహౌస్‌లు ఉన్నాయని, వాటిలో చట్టవ్యతిరేక కార్యకలాపాలు జరుగుతున్నాయని కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. నిజాం నవాబు ఆస్తుల కంటే మాజీ సీఎం కేసీఆర్ కుటుంబం ఆస్తులే అధికంగా ఉన్నాయన్నారు. క్షేత్రస్థాయి భూముల పరిశీలనలో భాగంగా మూడోరోజు ఆదివారం రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని అజీజ్‌నగర్‌లో వారు పర్యటించారు. బీఆర్ఎస్ నాయకులు హరీశ్‌రావు, రోహిత్‌రెడ్డి ఫామ్‌హౌస్‌లను సందర్శించారు. ఈ బృందంలో కాంగ్రెస్ ఎంపీలు చామల కిరణ్ కుమార్‌రెడ్డి, మల్లు రవి, అనిల్‌కుమార్ యాదవ్, బలరాంనాయక్, ప్రభుత్వ విప్‌లు అద్దంకి దయాకర్, బీర్ల ఐలయ్య, బల్మూరి వెంకట్, ఎమ్మెల్యేలు ఈర్లపల్లి శంకరయ్య, నవీన్‌కుమార్‌యాదవ్, మనోహర్‌రెడ్డి, రామ్మోహన్‌రెడ్డి తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ.. హైదరాబాద్ సంస్థానాన్ని 200 ఏళ్ల పాటు పరిపాలించిన నిజాం ఆస్తుల కంటే తెలంగాణను పదేళ్లు పాలించిన కేసీఆర్ కుటుంబం ఆస్తులే ఎక్కువగా ఉన్నాయన్నారు. ప్రజలకు వాస్తవాలు తెలియాలనే ఉద్దేశంతోనే క్షేత్రస్థాయి పర్యటనలు చేస్తున్నామని, బీఆర్ఎస్ నేతల భూములు ఆక్రమించేందుకు కాదన్నారు. ఉద్యమం సమయంలో చెప్పులు లేకుండా తిరిగామని ప్రగల్భాలు పలికిన హరీశ్‌రావు.. ఇన్ని ఆస్తులు ఎలా సంపాదించారని ప్రశ్నించారు. కేసీఆర్ మహానాయకుల పేర్లు చెప్పుకుంటూ, తాను సైతం అదే కోవకి చెందిన వాడిగా ఊహించుకుంటున్నారని ఎద్దేవా చేశారు. కేసీఆర్ తెలంగాణ జాతిపిత ఎలా అవుతాడని, తన హయాంలో రూ.8లక్షల కోట్ల అప్పులు చేసినందుకా? అక్రమంగా భూములు, ఆస్తులు సంపాదించినందుకా? అని ప్రశ్నించారు. తాతల కాలం నుంచి ఆస్తులున్నాయని చెబుతున్న కేసీఆర్ కుటుంబం.. వాటిని ఎన్నికల అఫిడవిట్‌లో ఎందుకు చూపలేదన్నారు. కేటీఆర్‌కు 2009లో లేని ఆస్తులు ఇప్పుడెలా



వచ్చాయో చెప్పాన్నారు. హరీశ్‌రావుకు అజీజ్‌నగర్‌లో ఉన్న ఫామ్‌హౌస్ ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉందని, నిబంధనలకు విరుద్ధంగా ఎలా నిర్మిస్తారని ప్రశ్నించారు. కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు ఆయన ఫామ్‌హౌస్ పక్కన ఉన్న 300 ఎకరాల దళితుల భూములను కబ్జా చేయాలని చూశారని ఆరోపించారు. 24 జిల్లాల్లోని 36 గ్రామాల్లో సుమారు 400 ఎకరాల భూమిని ఎలా సంపాదించారో, రూ.కోట్లు ఎలా వచ్చాయో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. ధరణిని అడ్డుపెట్టుకొని భూములు కొల్లగొట్టింది మీరు కాదా?అని ప్రశ్నించారు. లక్షల ఎకరాలను 22ఏలో పెట్టిన మీరు ఇప్పుడు దొంగ కన్నీళ్లు కారుస్తున్నారన్నారని విమర్శించారు. తెలంగాణ అమరులు, ఉద్యమకారుల కుటుంబాలకు ఈ అక్రమ భూములను పంచాలని సీఎంను కోరుతున్నట్లు చెప్పారు.

**అసైన్డ్ భూమిలో ఫాంహౌస్**

బీఆర్ఎస్ నేత పైలట్ రోహిత్‌రెడ్డి అజీజ్‌నగర్‌లో సర్వే నెంబర్ 177లో పేదల కోసం కేటాయించిన 2.20 ఎకరాల అసైన్డ్ భూమి కొనుగోలు చేసి, అందులో ఫాంహౌస్ నిర్మించారని కాంగ్రెస్ బృందం పేర్కొంది. ఫాంహచి?సను డ్రగ్స్ పార్టీలకు అడ్డాగా మార్చారని.. డ్రగ్స్‌ను సరఫరా కూడా చేస్తున్నారేమో అన్న అనుమానాలు ఉన్నాయని ఆరోపించారు. రోహిత్‌రెడ్డి ఫాంహచి?సలోనే ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారం జరిగిందని గుర్తు చేశారు. 111 జీఓ పరిధిలో రోహిత్‌రెడ్డి అక్రమ నిర్మాణాలు చేస్తుంటే.. గత ప్రభుత్వ యంత్రాంగం ఎందుకు ఉపేక్షించిందని ప్రశ్నించారు. కేంద్రమంత్రి బండి సంజయ్ ఆరోపిస్తున్నట్లు తాము ప్రైవేట్ భూముల్లోకి వెళ్లడం లేదని, ప్రజలకు నిజాలు తెలిపేందుకే ఈ పర్యటనలు చేస్తున్నామని స్పష్టం చేశారు. మరోవైపు, షాబాద్ మండలంలోని మద్దూర్‌లో ఉన్న మాజీ మంత్రి జగద?ిశరెడ్డి ఫాంహచి?సను సందర్శించడానికి కాంగ్రెస్ నేతల బృందం రానుందని, వారిని బీఆర్ఎస్ శ్రేణులు అడ్డుకోనున్నాయన్న సమాచారంతో పోలీసులను భారీగా మోహరించారు. ఉదయం 11నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు ఫాంహౌస్ వద్ద పహారా కొనసాగించారు. అయితే, కాంగ్రెస్ బృందం మద్దూర్‌కు రావడం లేదని తెలిసి పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు.



# బహుజనుల బాణాన్ని నేను

**- మగ మహారాజులను చాలెంజ్ చేస్తున్న వీరవనితను - బలవంతుడినని సీఎం రేవంత్ విర్రవీగుతున్నారు**

**- ఆంధ్రావాళ్ల వల్లే యువతకు ఉద్యోగాలు రాలేదన్నాం - తెలంగాణ వచ్చినా ఉద్యోగాలు రావడం లేదు**

**- నన్ను ఆశీర్వదిస్తే రేవంత్, కేసీఆర్, మోదీలతో పోరాడతా - కోస్గి పాంచజన్య సభలో టీఆర్ఎస్ అధ్యక్షురాలు కవిత**

**కొడంగల్, సెప్టెంబరు 20: మీడియా టుడే**

"నేను బహుజనుల బాణాన్ని, యువకుల యుద్ధ నినాదాన్ని. సావిత్రీబాయి పూలే ఆశయాలను నింపుకొని మగ మహారాజులను చాలెంజ్ చేస్తున్న వీర వనితను. నన్ను ఆశీర్వదిస్తే సీఎం రేవంత్‌రెడ్డి, మాజీ సీఎం కేసీఆర్, ప్రధాని మోదీలతో పోరాడతా" అని టీఆర్ఎస్ అధ్యక్షురాలు కవిత పేర్కొన్నారు. కొడంగల్ నియోజకవర్గం పరిధిలోని కోస్గిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఆదివారం నిర్వహించిన 'పాంచజన్య సంకల్ప సభ'లో ఆమె ప్రసంగించారు. తాను రెండోసారి కొడంగల్ గడ్డకు వచ్చానని.. 2009లో టీడీపీతో పొత్తులో భాగంగా కోస్గికి చంద్రబాబు, రేవంత్‌రెడ్డిలతో కలిసి వచ్చానని, ఇప్పుడు వారిద్దరు ముఖ్యమంత్రులుగా ఉన్నారని చెప్పారు. రానున్న రోజుల్లో కోస్గి, కొడంగల్ ప్రజల ఆశీర్వాదం, తెలంగాణ ప్రజల అండతో తాను కూడా ఈ రాష్ట్రాన్ని నడిపిస్తానన్న విశ్వాసంతో ఉందని పేర్కొన్నారు. "కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ ఉండగా ఇంకో పార్టీ ఎందుకని మా అక్కాచెల్లెళ్లు ఆలోచిస్తున్నారు. కానీ ఆ పార్టీలతో మన బతుకులు ఏమైనా మారాయా? మన యువతకు ఉద్యోగాలు రాకపోతే ఆంధ్రావాళ్లు కారణమని భావించాం. కానీ తెలంగాణ వచ్చాక కూడా యువతకు ఉద్యోగాలు రావడం లేదు. అందుకే ఈ తంగేడుపువ్వు రంగు జెండాతో మీ ముందుకు వచ్చి ఆశీర్వాదం కోరుతున్నా. సమాజంలో అధర్మం పెరిగినప్పుడు శ్రీకృష్ణుడు పాంచజన్యం ఊది పోరాటం చేయాలని చెప్పాడు. అదే పేరుతో ప్రజలకోసం పోరాటం చేయాలని భావిస్తున్నా.." అని కవిత చెప్పారు.

**ప్రజల కోసం బాధ్యతగా ఉండేవారు కావాలి..**

ఇప్పుడు అసెంబ్లీలో చాలా వరకు పార్టీలు, బాధ్యత లేని నాయకులు ఉన్నారని కవిత విమర్శించారు. అందుకే ఇప్పుడు బాధ్యతగల ప్రజల కోసం కదన రంగంలో యుద్ధం చేసే నాయకులు అవసరమన్నారు. తాము పెట్టిన పార్టీ తన కోసమో, కొందరు నాయకుల కోసమో కాదని.. పూర్తిగా తెలంగాణ ప్రజల కోసమేనని పేర్కొన్నారు. తెలంగాణలో ప్రతీ బిడ్డను చదివించే బాధ్యతను తాను తీసుకుంటానన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి పాలిటెక్నిక్ విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసేందుకు కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు. తాము అధికారంలోకి వస్తే ఎంత పెద్ద జబ్బు అయినా రూపాయి ఖర్చు లేకుండా ప్రభుత్వమే చికిత్స చేయిస్తుందని హామీ ఇచ్చారు.

## దళితుల భూములకు సంపూర్ణ రక్షణ

**అంగుళం భూమిని కూడా ప్రభుత్వం తీసుకోదు**

**విషప్రచారాన్ని నమ్మొద్దు: మంత్రి పొంగులేటి**

**హైదరాబాద్, సెప్టెంబరు 20 మీడియా టుడే**

"దళితులు, గిరిజనుల భూములను లాక్కోవడం ప్రజా ప్రభుత్వ విధానం కాదు. వారి అంగుళం భూమిని కూడా ప్రభుత్వం తీసుకోదు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం దళితుల భూములకు సంపూర్ణ రక్షణగా నిలుస్తుంది. ఈ విషయంలో ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. విషప్రచారాన్ని నమ్మొద్దు. రెచ్చగొట్టే ప్రయత్నాలను తిప్పికొట్టాలి" అని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పిలుపునిచ్చారు. భూములకు సంబంధించిన రికార్డుల పరిశీలన, సర్వేలు, భూ సమస్యల పరిష్కారం వంటి ప్రక్రియలను ప్రజల భూములను లాక్కోవడానికి చేస్తున్న చర్యలుగా చూడటం సరికాదని ఆదివారం ఒక ప్రకటనలో ఆయన పేర్కొన్నారు.

# మీ భూమి.. మా పరిష్కారం!

**బల్క్ ల్యాండ్ సమస్యలపై ప్రభుత్వం దృష్టి**

**దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలపై ఆరా**

**ఇప్పటికే 72 చోట్ల వివాదాల గుర్తింపు**

**ఎనిమిది రకాలుగా సమస్యల వర్గీకరణ**

**ప్రతి నెలా ఒక జిల్లాలో 'విముక్తి'**

**కేటగిరీలవారీగా నివేదికలు, రికార్డులుపంపాలని కలెక్టర్లకు సీఎస్ ఆదేశాలు**

**జిల్లాలకు చెక్‌లిస్టు పంపిన రెవెన్యూ శాఖ**



**కర్నూలుమీడియా టుడే**

తరాలు గడచినా పరిష్కారం కాని భూ వివాదాలను గుర్తించి వాటికి పరిష్కార మార్గాలతో నివేదికలు పంపాలంటూ రాష్ట్రప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలు సత్ఫలితాలిచ్చాయి. రాష్ట్రవ్యాప్తంగా 72 చోట్ల బల్క్ ల్యాండ్ వివాదాలు తన దృష్టికి రాగా.. వాటిన్నిటికీ పరిష్కారం చూపిస్తూ ఒక్కో నెలలో ఒక్కో జిల్లాలో ఈ విముక్తి కార్యక్రమాలను నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. భూవివాదాల పరిష్కారంపై కూటమి ప్రభుత్వం దృష్టిసారించింది. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా క్లిష్టమైన 232 భూ వివాదాలను పరిష్కరించింది. దీనివల్ల 1,18,799 సామాన్య, పేద రైతు కుటుంబాలు లబ్ధిపొందాయి. గరిష్ఠంగా 31,827 ఎకరాల భూమిపై పేదలకే హక్కులు దక్కేలా గత 25 నెలల కాలంలో చర్యలు చేపట్టింది. రెవెన్యూ శాఖ అధికారిక అంచనాల ప్రకారం.. పేదలకు మేలు చేసిన భూముల విముక్తి విలువ రూ.5,014 కోట్లు. అయితే జిల్లాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు వెళ్తున్నప్పుడు ప్రజలు, బాధితులు అనేక రకాల భూసమస్యలను ఆయన ఎదుట ఏకరువు పెడుతున్నారు. ఇటు రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్, సీఎస్ జి.సాయిప్రసాద్, సీసీఎల్ఏ జి.జయలక్ష్మి, జిల్లాల కలెక్టర్ల దృష్టికీ అనేక భూ వివాదాలు వస్తున్నాయి. అందులో దశాబ్దాల నాటి వివాదాలు కూడా ఉన్నాయి. వీటికి తోడు ప్రజాఫిర్యాదుల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)కు, కలెక్టరేట్లలో నిర్వహిస్తున్న రెవెన్యూ క్లినిక్‌లకు పరిష్కారం కోసం రైతుల భూ వివాదాలు వస్తున్నాయి. ఇందులో వ్యక్తుల మధ్య ఉన్న గొడవలు, కోర్టు కేసులను మినహాయిస్తే.. తమ యంత్రాంగం దృష్టిపెడితే పరిష్కారమయ్యే సమస్యలు చాలానే ఉన్నాయని రెవెన్యూ శాఖ గుర్తించింది. ఈ నెల 17-18 తేదీల్లో అమరావతిలోని సీసీఎల్ఏ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్లు, సబ్‌కలెక్టర్లు, ఆర్డీవోలు, సర్వే, సెటిల్మెంట్ అధికారుల వర్క్‌షాప్ జరిగింది. ప్రజలు సుదీర్ఘకాలంగా ఎదుర్కొంటున్న భూ వివాదాల పరిష్కారమే దీని అజెండా. భూ వివాదాలు, సమస్యలను ఎనిమిది రకాలుగా రెవెన్యూ శాఖ వర్గీకరించింది. రాష్ట్రవ్యాప్తంగా దీర్ఘకాలంగా పరిష్కారం కోసం ఎదురుచూస్తున్న వివిధ రకాల వివాదాలు 72 చోట్ల ఉన్నట్లు ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చింది.

## మహిళా వ్యాపారవేత్త పోస్టు వైరల్

**సీఎం ఖాతాకు ట్యాగ్ చేసి సమస్యను**

**ఆయన దృష్టికి తీసుకెళ్లిన శోభారెడ్డి**

**పోస్టుపై దృష్టి సారించిన ప్రభుత్వ నిఘా వర్గాలు**



**హైదరాబాద్, సెప్టెంబరు 20 : మీడియా టుడే**

తన సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు సీఎంకు సన్నిహితుడిగా భావించిన వ్యక్తిని సంప్రదించగా.. ఆయన తన గెస్ట్‌హచి?సకు రావాలని అడిగారంటూ మిథునా యాడ్స్ అధినేత కె.శోభారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. తనకు ఎదురైన చేదు అనుభవాన్ని ఎక్స్ వేదికగా పంచుకుని సమస్యను సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తెచ్చారు. ఈ పోస్టు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఔట్‌డోర్ అడ్వర్టైజింగ్ రంగంలో గత మూడేళ్లుగా చట్టబద్ధంగా వ్యాపారం చేసుకునేందుకు అవకాశం కోరుతున్న తనకు అన్యాయం జరుగుతోందని.. రెగ్యులర్ టెండర్లు పిలిచే వరకు రెవెన్యూ షేరింగ్ విధానంలో తాత్కాలిక అవకాశమివ్వాలని సర్కారుకు ప్రతిపాదనలు సమర్పించినా స్పందన లేదని శోభారెడ్డి పేర్కొన్నారు. నిబంధనల ఉల్లంఘనలపై నోటీసులు అందుకున్నా కొన్ని ప్రకటనల నిర్మాణాలు కొనసాగుతున్నాయని, మరికొన్ని పైలట్ ప్రాజెక్టులకు జీవో నంబర్ 68 కింద మినహాయింపులు, సడలింపులిచ్చారన్నారు. తన సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే క్రమంలో సీఎంకు సన్నిహితుడిగా తాను భావించిన వ్యక్తిని సంప్రదించగా.. ఆ విషయం మాట్లాడేందుకు గెస్ట్‌హచి?సకు రావాలని ఆయన కోరడం తనను తీవ్రంగా కలచివేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ వ్యక్తి పేరు వెల్లడించేందుకు, బహిరంగ వేదికలపై వ్యక్తిగత ఆరోపణలు చేసేందుకు తాను ఇష్టపడటం లేదని, మహిళా వ్యాపారవేత్తగా తనకు ప్రత్యేక ప్రయోజనాలు అవసరం లేదని.. చట్టబద్ధమైన అవకాశం, సమానమైన ఆదరణ, గౌరవం మాత్రమే కోరుకుంటున్నానని స్పష్టం చేశారు.

# అశ్రునయనాలతో మా ప్రియతమ భాస్కర్ అన్నకు శ్రద్ధాంజలి

**- ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ కుమార్**

**ఏబీవీపీ కార్యకర్తల గుండెల్లో భాస్కర్ అన్న అంటే ఏనుగంత బలం**

**అపారమైన విశ్వాసం, ఆయన ఒక టైగర్**




**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, సెప్టెంబర్ 20:** ఈ జీవన ప్రయాణంలో ఎంతోమందిని కలుస్తుంటాం. కానీ కొందరు మాత్రమే చిరస్మరణీయమైన జ్ఞాపకాలుగా, గుండెల్లో నిలిచిపోయే అనుబంధాలుగా మిగిలిపోతారు. వారిలో భాస్కర్ అన్న ఒకరు. 1985–86 సమయంలో, నల్లగొండ నుండి, ఉస్మానియా యూనివర్సిటీకి వచ్చిన కొత్తలో భాస్కర్ అన్నను కలిశాను. తాను అప్పటికే పెద్ద నాయకుడు అనే గర్వం లేకుండా, నవ్వుతూ, హుందాగా, ఆప్యాయతతో పలకరింపు ఆయన ప్రత్యేక లక్షణం.. నాడు హైదరాబాద్ నగరంలో, ఉస్మానియా విశ్వవిద్యాలయ విద్యార్థి ఉద్యమాల్లో ఆయన ఒక 'టైగర్'. ాాదీవూ నగర కార్యదర్శిగా విద్యార్థి సమస్యలపై, అదురు బెదురు లేకుండా నిర్మాణాత్మక పోరాటాలు నడిపిన నికార్సైన యోధుడు.ఆయనతో కలిసి విద్యార్థి పరిషత్ కార్యకర్తగా పనిచేసిన రోజులు నా జీవితంలో ఎప్పటికీ మరిచిపోలేనివి. నాడుఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్‌కు ఆయన వచ్చిండంటే చాలు, మేమంతా ఏనుగంత అండగా ఫీల్ అయ్యేవాళ్ళం.ఆ రోజుల్లో ప్రత్యర్థుల, గూండాల చేతుల్లో దారుణమైన దాడికి గురై, తీవ్రంగా గాయపడి, ఉస్మానియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆయనపై కొంతమంది దుండగులు హత్యయత్నం చేస్తే, వంతులవారీగా ఆయనకు రక్షణగా ఉండేవాళ్లం. ఒకానొక రోజు, ాాఖ కి చెందిన కొంతమంది తపంచలు, కత్తులతో దాడి చేస్తే, ప్రస్తుత స్టాన్లీ ఇంజనీరింగ్ కాలేజ్ కృష్ణా రావు, సైదాబాద్ విజయ్, అడ్వొకేట్ పాండన్న, నేను ఆ దాడిని తట్టుకొని, భాస్కరన్న ప్రాణాలు కాపాడుకున్నం. ఉన్నతమైన కుటుంబం, తండ్రి ఐఏఎస్ ఆఫీసర్, తాను మాత్రం రాజీలేని విద్యార్థి ఉద్యమాలు చేసిన విద్యార్థి పరిషత్ నాయకుడు.తన ప్రాణాలు పోయే పరిస్థితి వచ్చినా, భాస్కర్ అన్న ఏనాడూ వెనకడుగు వేయలేదు; సిద్ధాంతాన్ని వీడలేదు. అంతటి నిఖార్సైన నిబద్ధత కలిగిన ధైర్యశాలి ఆయన.కానీ కాలం క్రూరమైనది.. అందరికీ అన్నీ అవకాశాలను, తగిన గుర్తింపును ఇవ్వకపోవచ్చు.జీవితాంతం కష్టనష్టాలు, అవమానాలు చిరునవ్వుతో భరిస్తూ నమ్మిన సిద్ధాం తానికే అంకితమైన వ్యక్తి, ఆయనకు ఆశించిన స్థాయి లో తగిన గుర్తింపు, ప్రాతి నిధ్యం దక్కక పోవడం నిజంగా విచారకరం. కానీ పదవులు, పార్టీల గుర్తింపు కంటే మిన్నగా సమ కాలీనుల, తోటి కార్యకర్తల గుండెల్లో భాస్కర్ అన్న అంటే ఏనుగంత బలం, అపారమైన విశ్వాసం, ఆయన ఒక టైగర్; అపారమైన ప్రేమను పంచే ఒక స్వచ్ఛమైన నిష్కల్మ‍ష మైన నాయకుడు.ఈ రోజు ఆయన ఇక లేరనే వార్త నన్ను తీవ్రంగా కలచివేసింది. ఆయన మరణం తీరని లోటు. అశ్రునయనాలతో మా ప్రియతమ భాస్కర్ అన్నకు శ్రద్ధాంజలి ఘటిస్తున్నాను.వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను.

## ఈనెల 28, 29, 30 తేదీల్లో ఖమ్మంలో

# రైతు కూలీ సంఘం జాతీయ మహాసభలు  గోడ పత్రికల ఆవిష్కరణ




**గరిడేపల్లి: సెప్టెంబర్ 20: మీడియా టుడే:** ఈనెల 28, 29, 30 తేదీలలో ఖమ్మం జిల్లా కేంద్రంలో జరగనున్న అఖిల భారత రైతు కూలీ సంఘం ( ఏ ఐ కె ఎమ్ ఎస్ ) జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని ఏఐకేఎంఎస్ డివిజన్ కార్యదర్శి మేకల కనకారావు పిలుపునిచ్చారు. సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం వెలిదండ గ్రామంలో నిర్వహించిన జాతీయ మహాసభల గోడ పత్రికల (పోస్టర్ల) ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.?ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన రైతు వ్యతిరేక విధానాలపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కార్పొరేట్ శక్తులకు రూ. 16 లక్షల కోట్ల రుణాలను మాఫీ చేసిన కేంద్ర ప్రభుత్వం, దేశానికి వెన్నెముక అయిన అన్నదాతల అవసరాలను పట్టించుకోకపోవడం దారుణమన్నారు. వ్యవసాయ రంగానికి ఇస్తున్న సబ్సిడీలను పూర్తిగా రద్దు చేయడాన్ని ఖండించారు. రైతులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్న యూరియా యాప్‌ను తక్షణమే రద్దు చేసి, అందరికీ సకాలంలో ఎరువులను అందుబాటులోకి తేవాలని డిమాండ్ చేశారు.?అలాగే, రాష్ట్ర ప్రభుత్వం గత నెల 13న అర్ధరాత్రి నిలిపివేసిన రైతు బీమాను వెంటనే పునరుద్ధరించి, రైతు కుటుంబాలకు భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు. రైతాంగ సమస్యల పరిష్కారం కోసం, హక్కుల సాధన కోసం ఖమ్మంలో జరిగే జాతీయ మహాసభలకు పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు.?ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం గ్రామ కార్యదర్శి చిన్నగాని పెద్ద సాంబయ్య, గ్రామ నాయకులు తాళ్లూరి చిన్న సూర్యం, చిన్నగాని లక్ష్మయ్య, పర్వతాలు, గండు రాంబాబు, గండు మల్లయ్య, కమల శ్రీను, ముత్తయ్య, రేణుక, నరసయ్య, రుతమ్మ, లక్ష్మి, సువార్త, కళ్యాణి, మల్లమ్మ, మాజీ సర్పంచ్ మాశెట్టి అంజయ్య, గండు నాగేష్, వల్లపుదాసు నరేష్, వల్లపుదాసు వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఏఐకేఎంఎస్ నాల్గవ  జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని బైక్ ర్యాలీ

**వరంగల్/నర్సంపేట, సెప్టెంబర్ 20 (మీడియా టుడే):**
ఈనెల 28 29 30 తేదీలలో ఖమ్మం జిల్లా కేంద్రంలో జరగనున్న అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) నాల్గవ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ ఆ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నర్సంపేట పట్టణ పురవీధుల్లో బైక్ ర్యాలీని నిర్వహించారు. పట్టణంలోని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చౌరస్తా నుండి జరిగిన ఈ ర్యాలీని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఎలకంటి రాజేందర్ జెండా ఊపి ప్రారంభించారు. ర్యాలీ పాకాల సెంటర్ నుండి అంబేద్కర్ సెంటర్, అంగడి మీదుగా బస్టాండ్ జంక్షన్ గ్రేయిన్ మార్కెట్ వరకు ర్యాలీ కొనసాగింది. మహాసభలను జయప్రదం చేయాలని, దున్నేవానికి భూమి కావాలని, మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న వ్యవసాయ వ్యతిరేక విధానాలపై పోరాడుదాం అని, వ్యవసాయక విప్లవం వర్ధిల్లాలని తదితర నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు జక్కుల తిరుపతి, ప్రధాన కార్యదర్శి రాచర్ల బాలరాజు, జిల్లా నాయకులు భీమ గాని మల్లయ్య, ఉపాధ్యక్షులు గట్టి కృష్ణ, ఐ ఎఫ్ టి యు జిల్లా జిల్లా సహాయ కార్యదర్శి బండి కుమార్, నర్సంపేట డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు పరిగెల కుమార్ స్వామి, గొర్రె ప్రదీప్, ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సిలివేరు పూలక్క,



పివైఎల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకుల వెంకటస్వామి, కానుగుల రంజిత్, పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు గుర్రం అజయ్ తోపాటు బుర్రి వీరస్వామి, ఎల్లబోయిన ఐలయ్య, సల్వాల రమేష్, మల్లేష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు కరెంటు ఇవ్వలేని చేతకాని ప్రభుత్వం ఈ కాంగ్రెస్ ప్రభుత్వం

**దున్నపోతు మీద వర్షం పడ్డట్టుగా కాంగ్రెస్ ప్రభుత్వ తీరు..**

**అధికారుల మీద నెపం నెట్టి పబ్బం గడుపుకుంటున్న రేవంత్ రెడ్డి**

**వ్యవసాయ రంగాన్ని సంక్షోభంలో నెట్టి 22ఎ పేరుతో వ్యవసాయ రంగాన్ని రియల్ ఎస్టేట్ రంగంగా మార్చే దిశలో రేవంత్ రెడ్డి**

**వెంటనే నాణ్యమైన విద్యుత్ ఇచ్చి రైతులను ఆదుకోకపోతే జాతీయ రహదారులు స్తంభింపచేస్తం, సబ్ స్టేషన్ లను ముట్టడిస్తాం**

**మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్**

**కోదాడ, సెప్టెంబర్ 20 (మీడియా టుడే)–:** రాష్ట్రంలో పాలన చేతగాక, సంక్షేమం అందించలేక రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. నడిగూడెం మండలం కరివిరాల గ్రామంలోని విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద కరెంటు కోతలకు నిరసనగా రైతులతో కలిసి ఆయన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కనీసం వ్యవసాయానికి కరెంటు ఇవ్వలేని దుస్థితిలో ఈ కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తోందని మండిపడ్డారు. అధికారులను నామమాత్రం చేసి, ప్రభుత్వం మీద ఉన్న నెపాన్ని క్షేత్ర స్థాయి ఉద్యోగుల మీదకు నెడుతూ రేవంత్ రెడ్డి చోద్యం చూస్తున్నారని ఆరోపించారు. విద్యుత్ సంస్థలలో పనిచేస్తున్న అధికారులకు రైతుల పట్ల మానవత్వం ఉందని, వారు సహాయం చేద్దామనుకున్నా పైనుంచి ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వల్లే ఈ దుస్థితి దాపురించిందని స్పష్టం చేశారు. రైతులు బోర్లు, బావుల కింద వేసుకున్న పంటలు నాణ్యమైన విద్యుత్ లేక కళ్ల ముందే ఎండిపోతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు కన్నీరు పెడుతున్నా ఈ ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు కూడా లేదని, చెవిటోని ముందు శంఖం ఊదినట్లుగా ప్రభుత్వ తీరు ఉందని విమర్శించారు. దున్నపోతు మీద వర్షం పడ్డట్లుగా కాంగ్రెస్ ప్రభుత్వం నిద్రపోతోందని, ప్రతిపక్షంగా




తాము ముల్లు కర్ర పెట్టి పొడిస్తే తప్ప ఈ ప్రభుత్వం మేల్కొనేలా లేదని హెచ్చరించారు. వెంటనే ప్రభుత్వం దిగివచ్చి రైతులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయకపోతే కేవలం అధికారులను అడ్డుకోవడమే కాకుండా, జాతీయ రహదారులను స్తంభింపజేస్తామని మల్లయ్య యాదవ్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రైతులను ఆదుకోవడమే తమ ఏకైక లక్ష్యమని, అవసరమైతే ప్రత్యక్ష ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని తేల్చి చెప్పారు.

# నిమర్జనానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలి

## మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి

**మీడియా టుడే/ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా: షామీర్పేట్ సెప్టెంబర్ 20**
షామీర్పేట్ చెరువు వద్ద వినాయక నిమజ్జనానికి ఏర్పాటు చేసిన ప్రదేశాన్ని ఆదివారం మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి, మల్కాజ్గిరి జోనల్ కమిషనర్ గంగవార్ తో కలిసి సందర్శించారు. జరుగుతున్న పనులను పరిశీలించిన ఆయన పోలీస్, హెల్త్ డిపార్ట్మెంట్ వారు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచించారు. భక్తుల కొరకు ఏర్పాటు చేసిన




మొబైల్ టాయిలెట్స్ ను పరిశీలించి అశుభ్రంగా ఉండకుండా ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని కీసర సర్కిల్ డిప్యూటీ కమిషనర్ రామలింగానికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కీసర సర్కిల్ ఈ ఈ లక్ష్మణ్, మెయింటెనెన్స్ డి ఈ మాధవ చారి, శానిటేషన్ డి ఈ సంతోష్, ఎఈ నిరీషా సర్కిల్ సిబ్బంది పాల్గొన్నారు.

# సాయిబాబా కాలనీలో శనివారం రాత్రి దొంగతనం



**సంగారెడ్డి జిల్లా :** నారాయణఖేడ్ పట్టణంలోని సాయిబాబా కాలనీ లో శనివారం రాత్రి దొంగతనం జరిగింది. సాయిబాబా కాలనీ లో రమేష్ ఇంటికి తాళం వేసి వినాయక నిమజ్జనానికి జూకల్ గ్రామానికి వెళ్ళాడు. దీంతో గుర్తు తెలియని దొంగలు ఇంట్లోకి ప్రవేశించి ఇంటి తాళం పగలగొట్టి బీరువాలో ఉన్న నాలుగున్నర తులాల బంగారం, ఒక లక్ష 25 వేల నగదు అపహరించుకుని వెళ్లారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరిస్తున్నారు. క్లూస్ టీం అధికారులు విచారిస్తున్నారు.

# సిద్ధి బుద్ధి వినాయక యూత్ ఆధ్వర్యంలో ఘనంగా వినాయక చవితి వేడుకలు

**ప్రత్యేక పూజల్లో పాల్గొన్న కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్**



**కోదాడ, సెప్టెంబర్ 20 (మీడియా టుడే):**
కోదాడ పట్టణంలోని 12వ వార్డులో సిద్ధి బుద్ధి వినాయక యూత్ ఆధ్వర్యంలో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో గొర్రె సత్యనారాయణ -- కృష్ణవేణి దంపతులతో పాటు, 12వ వార్డు బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గొర్రె రాజేష్ -- శైలజ దంపతులు పీటలపై ఆశీనులై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోదాడ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ హాజరై వినాయకుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వినాయకుడి కృపాకటాక్షాలతో నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. తెలంగాణ రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి, రైతులు పండించిన పంటలు బాగా పండి, ప్రజలందరికీ మేలు జరగాలని విఘ్నేశ్వరుడిని ప్రార్థించినట్లు తెలిపారు.ఈ పూజా కార్యక్రమంలో బ్రహ్మంగారి గుడి బజార్ సభ్యులు, సిద్ధి బుద్ధి వినాయక యూత్ సభ్యులు, స్థానిక నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



**మేడ్చల్ ప్రతాప్ సింగారంలో భారీ వర్షాలకు చెట్లు విరగడంతో వెంటనే స్పందించిన పోచారం డివిజన్ ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ బద్దం కుమార్**

**ఈరోజు మేడ్చల్ డిస్ట్రిక్ట్  ప్రతాప్ సింగారం గ్రామంలో కురిసిన వర్షాలకు మరియు వీధి గాలులతో చెట్లు విరగడంతో వెంటనే హైడ్రా అధికారులతో మాట్లాడి క్లియర్ చేయించిన పోచారం డివిజన్ ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ బద్దం కుమార్**

# జడ్పీహెచ్ఎస్ ఎన్నారంలో నో బ్యాగ్ డే,హిందీ దివస్,తల్లిదండ్రుల సమావేశం



**యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే, సెప్టెంబర్ 20: రామన్నపేట,ప్రతినిధి**
జడ్పీహెచ్ఎస్ ఎన్నారం పాఠశాలలో శనివారం నో బ్యాగ్ డే, హిందీ దివస్ వేడుకలు,తల్లిదండ్రుల సమావేశం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు సృజనాత్మక కార్యక్రమాలు,ఆటలు, హిందీ వ్యాసరచన, కవితా పఠనం పోటీల్లో పాల్గొన్నారు.అనంతరం విద్యార్థుల ప్రగతి, హాజరు ,క్రమశిక్షణపై తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించి ఉపాధ్యాయులు చర్చించారు. చివరగా పాఠశాలలో ఏర్పాటు చేసిన వినాయకుని విగ్రహాన్ని భక్తి శ్రద్ధలతో నిమజ్జనం చేశారు.

# బాబు నగర్ లో గణేష్ మండపం వద్ద మహా అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించినారు



**కోదాడ సెప్టెంబర్ 20 (మీడియా టుడే–:)** కోదాడ మున్సిపాలిటీ పరిధిలోని బాబు నగర్ 8వ వార్డులో ఆదివారం ఏ ఎస్ ఆర్ యూత్ అధ్వర్యంలో  గణేష్ నవరాత్రుల సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఇట్టి కార్యక్రమానికి సహకరించిన దాతలకు ఏ ఎస్ ఆర్ యూత్ ఆధ్వర్యంలో శాలువతో ఘనంగా సత్కరించినారు

# ఉచిత షుగర్ బీపీ పరీక్షలు



**రాయికల్-మీడియా టుడే-సెప్టెంబర్ 20:**
రాయికల్ పట్టణంతో ఆదివారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత షుగర్, బీపీ పరీక్షలు నిర్వహించారు. ఇందులో సుమారు 50మందికి ఉచితంగా షుగర్, బీపీ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షుడు వాసం ప్రసాద్ మాట్లాడుతూ ప్రజలు తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని, షుగర్ బీపీ వంటి సమస్యలను ముందుగానే గుర్తించి తగిన వైద్య సలహాలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి మురళి గౌడ్, సభ్యులు బత్తిని భూమయ్య, ఆడెపు రాంప్రసాద్, దాసరి గంగాధర్, సంకోజి అశోక్, పులి రమేష్, దివాకర్ రెడ్డి, ల్యాబ్ టెక్నీషియన్ మోసారపు సంతోష్, ఆర్ఎంపి కట్కం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలపై స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలి

**రాయికల్-మీడియా టుడే-సెప్టెంబర్ 20:**



ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో సోమవారం ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలతో జరుగనున్న చర్చల్లో ప్రధాన సమస్యలపై స్పష్టమైన నిర్ణయాలు తీసుకోవాలని పిఆర్టియు టిఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కుంభాల శ్రీనివాస్ రెడ్డి డిమాండ్ చేశారు. 51శాతం ఫిట్‌మెంట్‌తో పిఆర్సిని వెంటనే ప్రకటించి అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న 6 డిఏలను తక్షణమే విడుదల చేయాలని, సిపిఎస్ ను రద్దు చేసి ఓపిఎస్ ను అమలు చేయాలని... అలాగే 2003 డిఎస్సి ఉపాధ్యాయులకు వెంటనే ఓపిఎస్ అమలు చేసేలా ఉత్తర్వులు జారీ చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో కేవలం చర్చలకే పరిమితం కాకుండా... వాయిదాలు లేకుండా స్పష్టమైన నిర్ణయాలతో ముగియాలని...ఉద్యోగ, ఉపాధ్యాయుల ప్రధాన డిమాండ్లపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని శ్రీనివాస్ రెడ్డి కోరారు.

## కుంకుమ పూజ కార్యక్రమం



**రాయికల్-మీడియా టుడే-సెప్టెంబర్ 20:**
రాయికల్ మండలం భూపతిపూర్ గ్రామంలో ఆదివారం పద్మశాలి సేవా సంఘంలో మార్కండేయ యూత్ ఆధ్వర్యంలో కుంకుమ పూజ కార్యక్రమాన్ని అర్చకులు కాకుస్తం వెంకటకృష్ణ, రమణలు నిర్వహించారు. మాతలు పెద్ద ఎత్తున కుంకుమ పూజలో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కండేయ యూత్ అధ్యక్షులు కట్టెకోల రాజ్ కుమార్, పద్మశాలి సేవా సంఘం అధ్యకులు కట్కం సతీష్, బోగ రాజు, మహేష్, సాగర్, లోకేస్, శివ, రంజిత్, పద్మశాలి, మార్కండేయ యూత్ సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

**పట్టణంలో.....**
రాయికల్ పట్టణంలో గోసంగి యువజన సంఘం ఆధ్వర్యంలో రుద్రసేన యూత్ శ్రీ విగ్నేశ్వర స్వామి మండపం వద్ద మహిళలచే సామూహిక కుంకుమార్చన, ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్త్రీ సౌభాగ్యలో చిహ్నం కుంకుమ అని...హిందూ ధర్మంలో కుంకుమ ధరించడం వల్ల దిష్టి దోషాలు తొలగిపోయి సుఖ సంతోషాలు చేకూరుతాయని పురోహితులు చెరుకు మహేశ్వర శర్మ వివరించారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు కలమడుగు తిరుపతి, నవదీప్, అల్లె పురుషోత్తం, రవికుమార్, భూమేష్, రమేష్, పవన్, శ్రీకాంత్, మల్లేష్, రాజు, శ్యామ్, రఘు, చిన్న నర్సయ్య, పెద్ద నర్సయ్య, గంగరాజం, తదితరులు పాల్గొన్నారు.

**మైతాపూర్ లో రక్తదాన శిబిరం..**
మండలంలోని మైతాపూర్ యువ ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి ఉత్సవాలలో బాగంగా రక్తదాన కార్యక్రమం నిర్వహిశీచారు. ఆద్యాత్మిక కార్యక్రమంలో సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప వైద్యాధికారి శ్రీనివాస్, డాక్టర్ తురుక విజయ్ కుమార్ రెడ్డి, సర్పంచ్ తలారి నాగమణి రాజేష్, ఉపసర్పంచ్ ప్రణయ్, ఇల్లెందుల శ్రీనివాస్, గంగ, తులసి, మమత, యూత్ సభ్యులు కుర్మ సుధాకర్, నాగుల మహేందర్, మిట్టపల్లి విజయ్, గరిపెల్లి వెంకి, మిట్టపల్లి వినోద్, పాలడుగు వేణు, గన్నే రఘు, రెడ్డి విజయ్, ఇద్దం వికాస్ తదితరులు పాల్గొన్నారు.



# కన్నుల పండుగగా శ్రీనివాస కల్యాణం

**అనిరుద్‌రెడ్డి ఆధ్వర్యంలో భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహణ..**

**ముఖ్యఅతిథిగా మహిళా కమిషన్ సభ్యురాలు గోక శశికళ యాదవ్‌రెడ్డి**



**అమీన్పూర్, సెప్టెంబర్ 20 (మీడియా టుడే):** అమీన్పూర్ డివిజన్ పరిధిలోని ఓడీఎఫ్ కాలనీలో శ్రీనివాస కల్యాణ మహోత్సవం కన్నుల పండుగగా, భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా జరిగింది. అమీన్పూర్ మాజీ కౌన్సిలర్, కాంగ్రెస్ యువ నాయకుడు గోక అనిరుద్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కల్యాణోత్సవానికి కాలనీవాసులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి ఆశీస్సులు పొందారు .చందానగర్ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ పురోహితులు "సాయి ఆధ్వర్యంలో శ్రీనివాస స్వామివారి కల్యాణాన్ని వేద మంత్రోచ్చారణల నడుమ శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనిరుద్‌రెడ్డి దంపతులు కల్యాణోత్సవంలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళవాయిద్యాలు, వేద మంత్రోచ్చారణలతో ఓడీఎఫ్ కాలనీ ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మహిళా కమిషన్ సభ్యురాలు గోక శశికళ యాదవ్‌రెడ్డి హాజరై శ్రీనివాస స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కాలనీవాసులు, భక్తులతో మమేకమై వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. స్థానికంగా ఎదురవుతున్న సమస్యలను కూడా అడిగి తెలుసుకుని ప్రజలతో ఆత్మీయంగా మాట్లాడారు. అనంతరం భక్తులతో కలిసి తీర్థప్రసాదాలు స్వీకరించారు.కార్యక్రమంలో కాలనీ వాసులు, భక్తులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు.

## మామునూరు ఎయిర్‌పోర్ట్‌కు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పేరు పెట్టాలి

**తెలంగాణ గౌడ సంఘం ములుగు జిల్లా అధ్యక్షుడు తోటకూరి శ్రీకాంత్ గౌడ్**



**ములుగు ప్రతినిధి సెప్టెంబర్ 20 (మీడియా టుడే)**
మామునూరు విమానాశ్రయానికి బహుజన వీరుడు, గౌడ జాతి ఆత్మగౌరవ ప్రతీక సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పేరు పెట్టాలని తెలంగాణ గౌడ సంఘం ములుగు జిల్లా అధ్యక్షుడు తోటకూరి శ్రీకాంత్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉత్తర తెలంగాణ ప్రజల చిరకాల ఆకాంక్షగా ఉన్న మామునూరు విమానాశ్రయ అభివృద్ధి పనులు ముందుకు సాగుతున్న నేపథ్యంలో,చారిత్రక ప్రాధాన్యత కలిగిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పేరును విమానాశ్రయానికి పెట్టి ఆయనకు తగిన గౌరవం కల్పించాలని కోరారు. సామాజికసమానత్వం, బహుజనుల ఆత్మగౌ రవం కోసం పాపన్న గౌడ్ చేసిన పోరాటం చరిత్రలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుందని తెలిపారు. వరంగల్ ప్రాంతంతో పాపన్నగౌడ్‌కుఉన్న చారిత్రక అనుబంధాన్ని గుర్తిస్తూ విమానాశ్రయానికి ఆయన పేరు పెట్టడం సముచితమని పేర్కొన్నారు. ఈ నిర్ణయం ద్వారా ఆయన పోరాట స్ఫూర్తి, వీరగాథ భవిష్యత్ తరాలకు చేరుతాయని అన్నారు.గౌడలు, బహుజనులు,ఉత్తర తెలంగాణ ప్రజల ఆకాంక్షలను పరిగణనలోకి తీసుకుని ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని తోటకూరి శ్రీకాంత్ గౌడ్ కోరారు.

# గీ రోడ్డు యమపురి కి ధారాయే.!
# అధికారులేమో పట్టించుకోరాయే

**రామన్నపేట--పల్లెపహాడ్ రోడ్డును వెంటనే మరమ్మతులు చేయాలి**

**ప్రమాదకరంగా మారిన గుంతలపై ప్రభుత్వ యంత్రాంగం తక్షణమే స్పందించాలి**

**దుబ్బాకలో రోడ్డుపై నీటి గుంతల్లో కూర్చొని సిపిఎం సర్పంచుల వినూత్న నిరసన**



**యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే, సెప్టెంబర్ 20:రామన్నపేట,ప్రతినిధి**
రామన్నపేట నుంచి పల్లెపహాడ్ వరకు ప్రధాన రహదారి పూర్తిగా ధ్వంసమై, అడుగడుగునా భారీ గుంతలు ఏర్పడి ప్రమాదకరంగా మారినా ప్రభుత్వం,సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని నిరసిస్తూ సీపీఎం ఆధ్వర్యంలో దుబ్బాక, మునిపంపుల గ్రామాల సర్పంచులు వినూత్న నిరసన చేపట్టారు.దుబ్బాక గ్రామంలో రోడ్డుపై ఏర్పడిన నీటి గుంతల్లో కూర్చొని ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసించారు.ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జల్లెల పెంటయ్య మాట్లాడుతూ రామన్నపేట- పల్లెపహాడ్ రహదారి పూర్తిగా శిథిలావస్థకు చేరిందన్నారు.రోడ్డుపై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి,వర్షాలు కురిసినప్పుడు వాటిలో నీరు నిలవడంతో గుంతలు కనిపించక వాహనదారులు ప్రమాదాలకు గురయ్యే పరిస్థితి ఏర్పడిందన్నారు. ముఖ్యంగాద్విచక్రవాహనదారులు,ఆటోలు, విద్యార్థులు ,వృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని తెలిపారు.ప్రతిరోజూ ఈ రహదారి మీదుగా అనేక గ్రామాల ప్రజలు రాకపోకలు సాగిస్తున్నారని, రహదారి దుస్థితి కారణంగా ప్రయాణ సమయం పెరగడంతో పాటు వాహనాలు దెబ్బతిం టున్నాయని అన్నారు.అత్యవసర పరిస్థితుల్లో ఆసుపత్రులకు వెళ్లే రోగులు,విద్యార్థులు, ఉద్యోగులు ,రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. రోడ్డంతా ధ్వంసమై ప్రజల ప్రయాణాలు నరకప్రాయంగా మారుతున్నా, కనీసం తాత్కాలికంగా గుంతలను పూడ్చేందుకు తట్టెడు మట్టి కూడా పోయలేని స్థితిలో ఆర్‌డబి అధికారులు వ్యవహ రించడం తీవ్ర నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. ప్రజల ప్రాణాలకు ముప్పు ఏర్పడే వరకు అధికారులు స్పందించకపోవడం సరికాదన్నారు. ప్రజా పాలన అంటూ గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలు ఎదుర్కొంటున్న ఇంత తీవ్రమైన సమస్యపై తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ యంత్రాంగం ఇప్పటికైనా కళ్లు తెరిచి రహదారి సమస్యను అత్యవసరంగా పరిష్కరించాలని కోరారు. మునిపంపుల సర్పంచ్ బొడ్డుపల్లి వెంకటేశం, దుబ్బాక సర్పంచ్ గట్టు నర్సింహా మాట్లాడుతూ, రామన్నపేట--పల్లెపహాడ్ రహదారి దుస్థితిపై సంబంధిత అధికారులకు పలుమార్లు సమస్యను తెలియజేసినా ఇప్పటివరకు శాశ్వత పరిష్కారం చూపలేదన్నారు. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే విధంగా రహదారిని నిర్లక్ష్యం చేయడం తగదన్నారు. ముందుగా ప్రమాదాలను నివారించేందుకు రోడ్డుపై ఉన్న అన్ని గుంతలను తక్షణమే పూడ్చాలని, అనంతరం పూర్తిస్థాయి మరమ్మతులు చేపట్టి నాణ్యమైన రహదారిని నిర్మించాలని డిమాండ్ చేశారు.రహదారి మరమ్మతుల విషయంలో అధికా రులు కాలయాపన చేయకుండా అత్యవసర చర్యల కోసం ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని కోరారు. ప్రభుత్వ యంత్రాంగం వెంటనే స్పందించి రోడ్డు సమస్యను పరిష్కరించకపోతే ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టి జిల్లా కలెక్టరేట్‌ను ముట్టడిస్తామని సీపీఎం సర్పంచులు హెచ్చరించారు .ప్రజల భద్రతకు సంబంధించిన ఈ సమస్యను ప్రభుత్వం ఇకనైనా అత్యంత ప్రాధాన్యతతో తీసుకొని తక్షణమే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు కల్లూరి నగేష్, జంపాల అండాలు, మండల కమిటి సభ్యులు తొలుపునూరి శ్రీనివాస్, మేడి గణేష్,పల్లివాడ ఉప సర్పంచ్ పావిరాల మత్స్యగిరి,శాఖ కార్యదర్శి తాళ్లపల్లి జితేందర్,నాయకులు తొలుపునూరి చంద్రశేఖర్ ,పుట్టల ఉదయ్ కుమార్,గంటెపాక శివ కుమార్, దండిగ నర్సింహా, ఉంద్రాతి నర్సింహా, జోగుల శ్రీనివాస్,గాదె పరమేష్, మేడి భాషయ్య, వేముల మల్లేశం,కంబాలపల్లి శ్రీశైలం కార్యకర్తలు,దుబ్బాక గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మట్టి వినాయకుడిని పూజిస్తాం పర్యావరణాన్ని కాపాడుదాం



**కోదాడ, సెప్టెంబర్ 20 (మీడియా టుడే)-:**
మట్టి విగ్రహాలను పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుకుందాం అనే ఉద్దేశంతో టీచర్స్ కాలనీలో రెండో వార్షికోత్సవ గణేష్ నవరాత్రి ఉత్సవాలు నిర్వహించడం జరిగిందిటీచర్స్ కాలనీలో గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏడవ రోజు ప్రత్యేకంగా పూజలు నిర్వహించి, అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించిన టీచర్స్ కాలనీ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్న 28వ వార్డు కౌన్సిలర్ తోట జ్యోతి శ్రీనివాస్, 20వ వార్డు కౌన్సిలర్ డాక్టర్ జిల్లేపల్లి నాగేశ్వరరావు అలాగే మట్టి గణనాధుని పూజించి పర్యావరణాన్ని కాపాడుతున్నందుకు, గణేష్ ఉత్సవ కమిటీ నియోజకవర్గ అధ్యక్షులు కోడుమూరి ప్రవీణ్, గౌరవ అధ్యక్షులు చెన్నకేశవరావు, కమిటీ సభ్యులను ప్రత్యేక ధన్యవాదాలు తెలిపి సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో మహిళలు కమిటీ సభ్యులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని గణనాధుని కృపాకటాక్షాలు ఉండాలని కోరుకున్నారు

## వరంగల్ ఎయిర్పోర్ట్ కు మాజీ ప్రధాని
## పివి నరసింహారావు పేరును పరిశీలించాలి

**సీఎం రేవంత్ రెడ్డికి ఎక్స్ వేదికగా. సూచించిన సర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ.**

**మునగాల సెప్టెంబర్ 20 (మీడియా టుడే-:)**
మండల పరిధిలోని నరసింహాపురం గ్రామ సర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ. నిన్న సీఎం రేవంత్ రెడ్డి వరంగల్ ఎయిర్పోర్టుకు ఒక పేరును సూచించాలని. ప్రజలకు విజ్ఞప్తి చేసిన నేపథ్యంలో. స్పందించిన గ్రామ సర్పంచ్ ఎక్స్ వేదికగా సీఎం రేవంత్ రెడ్డికి మాజీ ప్రధాని పివి నరసింహారావు పేరును పరిశీలించి వరంగల్ ఎయిర్పోర్టుకు పీవీ నరసింహారావు .ఎయిర్పోర్టుగా నామకరణం చేయాలని కోరినట్లు సర్పంచ్ సత్యనారాయణ . ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ సత్యనారాయణ మాట్లాడుతూ. పీవీ నరసింహారావు ఆంధ్ర ప్రదేశ్ మంత్రిగా ముఖ్యమంత్రిగా. అదేవిధంగా కేంద్ర మంత్రిగా. వివిధ శాఖలు నిర్వహించి తదుపరి . భారతదేశానికి తొమ్మిదవ ప్రధానమంత్రిగా. పనిచేశారని. ఈయన బహుభాషా వేత్త గా రచయితగా. ప్రసిద్ధిగాంచారని. అదేవిధంగా దక్షిణ భారతదేశం నుంచి. ప్రధాని పదవిని అదిష్టించిన మొదటి ఒకే ఒక్క తెలుగువాడని. భారత ఆర్థిక వ్యవస్థలో విప్లవాత్మమైన సంస్కరణలకు బీజంవేసి కుంటు పడుతున్న.వ్యవస్థను తిరిగి పట్టాలెక్కించిన ఘనతను సొంతం చేసుకున్న వ్యక్తి అదే సమయంలో దేశ లౌకిక విధానమునకు సంబంధించిన బాబ్రీ మసీదు కూల్చివేత కూడా ఆయన ప్రధాన మంత్రిగా ఉన్నప్పుడే జరిగిందని ముఖ్యంగా తగిన సంఖ్యాబలం లేని మైనార్టీ ప్రభుత్వాన్ని పూర్తి కాలం నడిపించిన రాజకీయ అపర చాణిక్యుడని. అదేవిధంగా వరంగల్ జిల్లా నర్సంపేట మండలం లక్నేపల్లి గ్రామం గ్రామంలో జన్మించిన పీవీ నాడు స్వాతంత్ర ఉద్యమంలోనూహైదరాబాదు విముక్తి పోరాటంలోనూ పాల్గొన్నారు అని. సాధారణ కుటుంబంలో జన్మించి అంచెలంచెలుగా ఎదిగిన. పీవీ నరసింహారావు పేరును. వరంగల్ ఎయిర్పోర్టుకు నామకరణం చేసి. ఆయన సేవలను. చిరకాలం చిరస్మనీయంగా. గుర్తుంచు కునేలాగా తగిన ప్రాధాన్యత ఇవ్వాలని. విజ్ఞప్తి చేశారు



# వాడవాడనా ప్రజలచే ఘనంగా గణనాధులకు పూజలు

**ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాలు**

**ప్రత్యేక పూజలు చేసిన టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్**

**వరంగల్ /నర్సంపేట, సెప్టెంబర్ 20 (మీడియా టుడే):**
గణపతి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని వరంగల్ జిల్లాలోని పట్టణ కేంద్రాలు, గ్రామాల్లో వాడవాడనా కొలువైన గణనాధులకు ప్రత్యేక పూజలు నిర్వహించి వేడుకలను అంగరంగ వైభవంగ నవరాత్రి ఉత్సవాలను జరుపుకుంటున్నారు. అందులో భాగంగానర్సంపేట మున్సిపల్ పరిధిలోని వివిధ వార్డులకు చెందిన గణనాథులను తెలంగాణ రాష్ట్ర పీసీసీ సభ్యులు పెండెం రామానంద్, కాంగ్రెస్ యూత్ నాయకులు ఆదివారం దర్శించుకుని ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం గణపతి నవరాత్రి ఉత్సవాల కమిటీల ఆధ్వర్యంలో నిర్వహి ంచిన మహా అన్నదాన కార్యక్రమాల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పీసీసీ సభ్యులు పెండెం రామానంద్ మాట్లాడుతూ విఘ్నేశ్వరుడి కృప, దీవెనలు ఆశీస్సులతో నర్సంపేట ప్రాంత ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షి ంచారు. ఈ ప్రాంతంలో విస్తరంగా వర్షాలు కురిసి పాడి పంటలతో ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. గణపతి నవరాత్రి ఉత్సవాలు ముగింపు దశకు దగ్గరవుతున్న సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పూర్తి బాధ్యతలను ఉత్సవ కమిటీ బాధ్యులు జాగ్రత్తలు వహిం చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పంబి వంశీకృష్ణ, కౌన్సిలర్ మాదాసి రవి, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుమ్మలపెల్లి



సందీప్, నర్సంపేట మార్కెట్ డైరెక్టర్ స్వామిశెట్టి ప్రభాకర్, కాంగ్రెస్ వార్డు అధ్యక్షుడు పెద్దపెల్లి శ్రీనివాస్, మహాదేవుని రాజ్ వీరు, మెరుగు కిరణ్ యాదవ్, కొయ్యడి సందీప్, అపరాధపు శ్రీనివాస్, మాజీ వార్డు మెంబర్లు గాజుల రమేష్, కొయ్యడి సంపత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కోల చరణ్ గౌడ్, గోక వేద ప్రకాష్, కోల పృధ్విరాజ్, స్వామిశెట్టి శేఖర్, కొయ్యడి సనత్, నాడెం సాగర్, కాట రాహుల్, భూక్య గణేష్, ఉప్పుల షాలోమ్, చీకటి శివమణి, తదితరులు పాల్గొన్నారు..

# తపస్ ఆధ్వర్యంలో ఘనంగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుకు సన్మానం

**మరికల్ గ్రామ ఉపాధ్యాయులు కమ్మరి పాండురంగయ్య చారి సమాజ సేవకులు కాసోజు దివ్య ప్రభాకర చారికి సన్మానం**

**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, సెప్టెంబర్ 20:** వికారాబాద్ జిల్లా కేంద్రంలో విద్యా రంగంలో విశిష్ట సేవలు అందించిన ఉపాధ్యాయులను గుర్తించి తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో "గురువందనం " కార్యక్రమం నిర్వహించారు.జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా చౌడపూర్ మండలం మరికల్ ఉన్నత పాఠశాల లో చిత్రలేఖనం ఉపాధ్యా యులుగా పనిచేస్తున్న కమ్మరి పాండురంగయ్య చారి ,కొత్తపల్లి ఉన్నత పాఠశాలలో గణిత ఉపాధ్యాయులు సంగెం రమేష్,కన్మన్ కాల్వ పాఠశాల ఉపాధ్యా యురాలు మంజులత, .మరికల్పాఠశాలలో విద్యార్థులకు సహాయ సహకారాలు అందించిన సమాజ సేవకులు కాసోజు దివ్య ప్రభాకర చారికి శాసనమండలి సభ్యులు గౌరవనీయ




చాంచీ రెడ్డి చే సన్మానం చేసి అభినందించారు.పరిగి నియోజకవర్గం ,కొడంగల్ నియోజక వర్గం తాండూర్ నియోజకవర్గం, వికారాబాద్ నియోజకవర్గం లోని ఉత్తమ ఉపాధ్యా యులకు తపస్ నాయకులు సన్మానించారు.

# మట్టి గణపతితో శివానంద కాలనీ ఆదర్శం అభినందనీయం

**భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహిత రామకోటి రామరాజు**

**రామకోటి రామరాజు సేవకు కాలని వాసుల ఘన సన్మానం**



**గజ్వేల్ సెప్టెంబర్ 20 మీడియా టూ డే**
మట్టి గణపతిని ప్రతిష్ఠించి పర్యావరణ పరిరక్షణకు బాటలు వేసిన సిద్దిపేట జిల్లా కుకునూర్ పల్లి మండల కేంద్రంలోని శివానంద కాలనీ వాసులను ఆదివారం నాడు శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు,భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు అభినందించి ఘనంగా సన్మానించారు .సీతారాముల చిత్రపటాన్ని అందజేసి వారి భక్తి సంకల్పాన్ని ప్రోత్సహించారు.ఈ సందర్భంగా రామకోటి రామరాజు మాట్లాడుతూ భక్తితో పాటు ప్రకృతిని కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. మట్టి గణపతిని ప్రతిష్ఠించడం ద్వారా సాంప్రదాయాన్ని గౌరవిం చడమే కాకుండా పర్యావరణ పరిరక్షణకు కూడా సందేశం ఇస్తున్నారన్నారు.మట్టి గణపతుల మీద ప్రతి గ్రామం, ప్రతి కాలనీని ప్రోత్సహించడం రామకోటి రామరాజు చేస్తున్న సేవ అమోఘం అని కాలని వాసులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాల్లో మతసామరస్యానికి ప్రతీకగా మహా అన్నదానం

**అన్నదానంలో పాల్గొన్న ముస్లిం సోదరులు**

**జామా మసీదు కమిటీ అధ్యక్షుడికి సన్మానం**



**ములుగు జిల్లా ఏటూరునాగారం సెప్టెంబర్20(మీడియా టుడే)**
గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఏటూరునాగారం మండల కేంద్రంలో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమం మతసామరస్యానికి ప్రతీకగా నిలిచింది. గణేష్ ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో స్థానిక ముస్లిం సోదరులు సైతం పాల్గొని భక్తులకు అన్నప్రసాదాన్ని అందించారు.కులమతాలకు అతీతంగా అందరూ కలిసి అన్నదాన కార్యక్రమంలో పాల్గొనడం ద్వారా ఏటూరునాగారంలో నెలకొన్న సోదరభావం, మతసామరస్యాన్ని చాటిచెప్పారు. గణేష్ ఉత్సవాల్లో ముస్లిం సోదరులు భాగస్వాములు కావడాన్ని పలువురు అభినందించారు. పండుగలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలోని అన్ని వర్గాలను ఒకే వేదికపైకి తీసుకువచ్చి ఐక్యతను పెంపొందిస్తాయని నిర్వాహకులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు ఏటూరునాగారం జామా మసీదు కమిటీ అధ్యక్షుడు సయ్యద్ అబ్జల్ పాషాను శాలువాతో సత్కరించి సన్మానించారు. మతసామరస్యాన్ని చాటే ఇలాంటి కార్యక్రమాలు సమాజంలో పరస్పర గౌరవం, స్నేహభావాన్ని మరింత బలోపేతం చేస్తాయని పలువురు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కిశోర్ కుమార్, రంజిత్, చిన్ని కృష్ణ, శ్రీను, కందకట్ల శ్రీను, ప్రసాద్, కళ్యాణ్, అన్వర్, అలీ, అఫ్రిది, బాబా, చోటు, మహేమూద్, సోనూ, అఫ్రాజ్ తదితరులు, నిర్వాహకులు పాల్గొన్నారు.మతాలు వేరైనా.. మనసులు ఒక్కటే అనే సందేశాన్ని చాటుతూ జరిగిన ఈ మహా అన్నదానం ఏటూరునాగారం ప్రాంతంలో సోదరభావానికి, సామాజిక ఐక్యతకు ప్రతీకగా నిలిచింది.

# అందాల పాకాల అధరహో!

**చుట్టూ పచ్చని అడవి... నీలి సరస్సు మధ్యలో... ఒక అందమైన రహస్యం!**

**.పాకాల సరస్సు -తెలంగాణ అందాల్లో ఒక మణిహారం!**



**వరంగల్/పాకాల, సెప్టెంబర్ 20( మీడియా టుడే):**
వరంగల్ జిల్లాలోని అపురూప ప్రకృతి అందాలకు నిలయం పాకాల సరస్సు. పచ్చని అడవుల మధ్య విస్తరించి ఉన్న ఈ సరస్సు ఎప్పుడూ పర్యాటకులకు కనువిందే. ఆదివారం ఇక్కడ కనిపించినఒక అద్భుత దృశ్యం పర్యాటకులను మంత్రముగ్ధులను చేసింది. సరస్సు మధ్యలో ఉన్న చిన్న కొండ, దాని నీడ నీటిలో పడినప్పుడు చూడడానికి రెండు సుందరమైన అధరాలలా కనిపిస్తోంది. పైన నీలి ఆకాశం, చుట్టూ పచ్చని చెట్లు, మధ్యలో ప్రశాంతమైన నీటిపై ఈ అధరాల ఆకారం... ప్రకృతి గీసిన చిత్రంలా ఉంది.ఈ దృశ్యాన్ని చూసిన ప్రతి ఒక్కరూ "ప్రకృతి కూడా అందాన్ని ఆరాధిస్తుంది" అని అంటున్నారు. సోషల్ మీడియాలో ఈ దృశ్యం వైరల్ అవుతుండడంతో పర్యాటకుల తాకిడి మరింత పెరిగింది. పాకాల అంటేనే ప్రశాంతతకు చిరునామా. ఇక్కడికి వస్తే అలసట మర్చిపోయి మనసు తేలికవుతుంది. ఇప్పుడు ఈ 'అధరాల కొండ' నీడతో పాకాల అందం మరో స్థాయికి చేరిందని చెప్పవచ్చు.

# గణనాథుని పూజలో పాల్గొన్న నల్లెంకి ధన్‌రాజ్ గౌడ్



**బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి ), సెప్టెంబర్ 20:**
ఉమ్మడి సరూర్‌నగర్ డివిజన్ పరిధిలో ఏర్పాటు చేసిన వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన గణనాథుని ప్రత్యేక పూజా కార్యక్రమంలో డాక్టర్స్ కాలనీ డివిజన్ అధ్యక్షులు నల్లెంకి ధన్‌రాజ్ గౌడ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారి ఆశీస్సులు పొందారు. అనంతరం ఉత్సవ నిర్వాహకులు, స్థానిక నాయకులు, భక్తులతో కలిసి గణపతి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.విఘ్నాలను తొలగించే విఘ్నేశ్వరుడిని భక్తిశ్రద్ధలతో పూజించడం ద్వారా ప్రజలకు ఆరోగ్యం, సుఖసంతోషాలు, ఐశ్వర్యం, శాంతి కలగాలని ఆయన ఆకాంక్షించారు. వినాయక ఉత్సవాలు ప్రజలందరినీ ఒకే వేదికపైకి తీసుకువచ్చి ఐక్యతను చాటుతాయని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఉత్సవ నిర్వాహకులు నల్లెంకి ధన్‌రాజ్ గౌడ్‌ను ఘనంగా సన్మానించి, గణనాథుని ఆశీస్సులు అందరికీ ఉండాలని కోరుకున్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, యువత, కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.భక్తుల గణపతి నామస్మరణలతో ఉమ్మడి సరూర్‌నగర్ డివిజన్ పరిసరాలు ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకున్నాయి.

# డైమండ్ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో వినాయక పూజలో యాంకర్ శ్యామల



**మీడియా టుడే, ఉప్పల్, సెప్టెంబర్ 20**
:ఉప్పల్‌లోని డైమండ్ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ వినాయక నవరాత్రి ఉత్సవాల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, యాంకర్ శ్యామల పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా డైమండ్ ఫ్రెండ్స్ అసోసియేషన్ కమిటీ సభ్యులు ఆమెను శాలువాతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు.కార్యక్రమంలో కమిటీ సభ్యులు గుడ్డిసా రాజు, చిలుగూరి శ్రీకాంత్, ఒక్కస్ నరేందర్, బోనం నరేష్, మద్దూరి నాగరాజు, మల్లేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో ఆర్యవైశ్య సంఘం అన్న వితరణ కార్యక్రమం



**యాదాద్రి భువనగిరి జిల్లా**
**మీడియా టుడే,సెప్టెంబర్ 20:రామన్నపేట,ప్రతినిధి**
రామన్నపేట,సెప్టెంబర్ 20: రామన్నపేటలోని ఆర్యవైశ్య వినాయక మండపం వద్ద శనివారం అన్నదాన కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వందలాది మంది భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు కొంపల్లి విజయనందం,మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఉప్పు ఈశ్వరయ్య,ఆర్యవైశ్య భవన్ అధ్యక్షులు కొంపల్లి సుదేష్,టౌన్ ప్రెసిడెంట్ తమ్మిశెట్టి సందీప్,ఉప్పు ప్రకాష్ మాజీ సర్పంచ్ లక్ష్మాపురం,డోగుపర్తి సుభాష్,రాయిని కృష్ణమూర్తి,రాయిని నవీన్,మధు ,రాంబాబు, తడకమళ్ల వేణు,కాచం శ్రీను,కొంపల్లి నరసయ్య, షీలా నాగభూషణం, రంగా విఠల్, శ్రీను,కొంపల్లి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు.**

**జిల్లా కలెక్టరేట్, ఆర్డీవో, ఎంపీడీవో కార్యాలయాల్లో ప్రజావాణి కార్యక్రమం.**




**ములుగు జిల్లా సెప్టెంబర్ 20(మీడియా టుడే)**
ప్రజా సమస్యల పరిష్కారానికి నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ములుగు జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం ములుగు జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడంతో పాటు ములుగు ఆర్డీవో కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయాల్లో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు.జిల్లా పరిధిలో జిల్లా స్థాయి అధికారులు, రెవెన్యూ డివిజన్ పరిధిలో రెవెన్యూ డివిజన్ అధికారులు, మండల స్థాయిలో మండల స్థాయి అధికారులు ప్రజావాణి నిర్వహించాలని ఈ ప్రజావాణిలో ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటన లో పేర్కొన్నారు.

# బీరప్పగడ్డలో ఘనంగా వినాయక చవితి వేడుకలు

**- వినాయక మండపాల్లో పూజలు, అన్నదానంలో పాల్గొన్న ఇర్షాద్ ఖాన్**

**- భక్తులతో మమేకమైన కాంగ్రెస్ నాయకుడు**



**మీడియా టుడే, బీరప్పగడ్డ, సెప్టెంబర్ 20**
వినాయక చవితి సందర్భంగా కాంగ్రెస్ నాయకులు ఇర్షాద్ ఖాన్ (ఉప్పల్ ఖాన్) బీరప్పగడ్డ డివిజన్‌లోని పలు వినాయక మండపాలను సందర్శించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొని నిర్వాహకులు, యువత, భక్తులతో మమేకమయ్యారు. ప్రజల్లో ఐక్యత, సోదరభావం పెంపొందించేలా ఉత్సవాలను నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. డివిజన్ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.

# న్యూ అయోధ్య నగర్‌లో ఘనంగా అన్నదాన కార్యక్రమం

## యువ విఘ్నహర్త టీమ్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాద వితరణ



బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి ) సెప్టెంబర్ 20 న్యూస్

వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా న్యూ అయోధ్య నగర్ రోడ్డు నంబర్--06లో భక్తిశ్రద్ధలతో వివిధ ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా యువ విఘ్నహర్త టీమ్ ఆధ్వర్యంలో శ్రీ వినాయకుని సన్నిధిలో ఘనంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భక్తులు, కాలనీ వాసులకు అన్నప్రసాదాన్ని వితరణ చేశారు.ఈ అన్నదాన కార్యక్రమానికి మాజీ కార్పొరేటర్ వేముల నరసింహ ముఖ్య అతిథిగా హాజరై భక్తులకు స్వయంగా అన్నప్రసాదాన్ని వితరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వినాయక చవితి ఉత్సవాలను కేవలం ఆధ్యాత్మిక కార్యక్రమాలకే పరిమితం చేయకుండా సమాజ సేవా కార్యక్రమాలకు వేదికగా మలచడం అభినందనీయమన్నారు. భక్తులకు అన్నదానం చేయడం గొప్ప సేవా కార్యక్రమమని, ఆకలితో ఉన్న వారికి ఆహారం అందించడం ద్వారా మానవతా విలువలను చాటిచెప్పవచ్చని పేర్కొన్నారు. యువత సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనడం స్ఫూర్తిదాయకమని వేముల నరసింహ అన్నారు. యువ విఘ్నహర్త టీమ్ సభ్యులు ఐక్యంగా ముందుకు వచ్చి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించాలని ఆకాంక్షించారు. అన్నదాన కార్యక్రమానికి న్యూ అయోధ్య నగర్‌తో పాటు పరిసర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో కాలనీ వాసులు, భక్తులు తరలివచ్చారు. చిన్నారులు, మహిళలు, యువత, వృద్ధులు సహా పలువురు భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు. భక్తులతో ప్రాంగణం సందడిగా మారింది.వినాయకుని ఆశీస్సులతో నిర్వహించిన ఈ అన్నదాన కార్యక్రమం భక్తుల్లో ఆధ్యాత్మికతతో పాటు సేవాభావాన్ని పెంపొందించేలా సాగింది. కార్యక్రమాన్ని ఎలాంటి ఇబ్బందులు లేకుండా విజయవంతంగా నిర్వహించేందుకు యువ విఘ్నహర్త టీమ్ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. భక్తులకు అన్నప్రసాదం అందించడంతో పాటు కార్యక్రమంలో క్రమశిక్షణ, సౌకర్యాలపై దృష్టి సారించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ, వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా యువ విఘ్నహర్త టీమ్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించడం సంతోషకరమని అన్నారు. భక్తులకు అన్నప్రసాదం అందించి సేవా స్ఫూర్తిని చాటిన టీమ్ సభ్యులను అభినందించారు .కార్యక్రమంలో కాలనీ పెద్దలు, యువ విఘ్నహర్త టీమ్ సభ్యులు, యువత, మహిళలు, భక్తులు, స్థానికులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భక్తిశ్రద్ధలతో సాగిన అన్నదాన కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

# కోటి రూపాయలతో అభివృద్ధి పనులకు శ్రీకారం

## మహేశ్వరం నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్న ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి ) సెప్టెంబర్ 20:

మహేశ్వరం నియోజకవర్గంలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు.బడంగ్‌పేట్ సర్కిల్ పరిధిలోని వివిధ కాలనీల్లో సుమారు రూ.కోటి అంచనా వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి శంకుస్థాపన చేశారు. గుర్రంగూడలోని హరితపురి కాలనీ, సాయి హోమ్స్ కాలనీ, సిటీ సివిల్ కోర్ట్ కాలనీ, అలాగే బడంగ్‌పేట్ రోమా కాలనీ ఫేజ్--1లో ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు సంబంధించిన పనులు చేపట్టనున్నారు. ఈ సందర్భంగా కాలనీవాసులు తమ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలు, అభివృద్ధి అవసరాలను ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను దశలవారీగా కల్పిస్తూ నియోజకవర్గ అభివృద్ధికి నిరంతర కృషి చేస్తామని ఆమె తెలిపారు.అభివృద్ధి పనులు ప్రారంభం కావడంతో ఆయా కాలనీల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



# బడంగ్‌పేట్‌లో BJYM ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి ) సెప్టెంబర్ 20 న్యూస్

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని భారతీయ జనతా పార్టీ దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న లి"సేవా సంకల్ప అభియాన్"లిలో భాగంగా మహేశ్వరం నియోజకవర్గం, గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని బడంగ్‌పేట్ సర్కిల్, బడంగ్‌పేట్ డివిజన్‌లో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు.బీజేపీ సర్కిల్, భారతీయ జనతా యువమోర్చా (బీజేవైఎం) ఆధ్వర్యంలో బీజేవీ నాయకుడు సతీష్ నంద నేతృత్వంలో నిర్వహించిన ఈ రక్తదాన శిబిరాన్ని మహేశ్వరం నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జ్ అందెల శ్రీరాములు ప్రారంభం చారు. ఈ సందర్భంగా అందెల శ్రీరాములు మాట్లాడుతూ.. రక్తదానం ఒక గొప్ప మానవతా సేవ అని అన్నారు. అవసరమైన సమయంలో మనం అందించే రక్తం ఒక ప్రాణాన్ని కాపాడే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. సేవా సంకల్ప అభియాన్‌లో భాగంగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని, బీజేపీ కార్యకర్తలు సేవా భావంతో మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎల్మేటి దేవేందర్ రెడ్డి, నడికుడి యాదగిరి, గుర్రం మల్లారెడ్డి, అనిత, ప్రభాకర్, మద్ది రాజశేఖర్ రెడ్డి, రేసు నరసింహారెడ్డి, బెల్ల రాజు, అంకం శ్రీనివాస్, విజేందర్, బిట్టు, లాలా సందీప్, చికూరి రాంబాబు, సైదులు, ప్రవీణ్ గౌడ్, బంగారు రాహుల్, పవన్ కుమార్, పటేల్ కిరణ్, పాశం శివ, అంజి యాదవ్ తదితర బీజేపీ, బీజేవీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు."రక్తదానం -- మహాదానం... సేవే సంకల్పం... సమాజ సేవే లక్ష్యం" అనే సందేశంతో కార్యక్రమాన్ని నిర్వహించారు.

# రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పటిష్టతకు శక్తివంచన లేకుండా కృషి

## DCC అధ్యక్షురాలిగా అవకాశం కల్పించిన పార్టీ అధిష్టానానికి చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి కృతజ్ఞతలు

బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి ) సెప్టెంబర్ 20 న్యూస్



రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ (ఐఐజ) అధ్యక్షురాలిగా తనపై నమ్మకం ఉంచి మహత్తర బాధ్యతలు అప్పగించిన పార్టీ అధిష్టానానికి చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.తన సేవలను గుర్తించి ఈ బాధ్యతను అప్పగించిన ాాఇఐజ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, కే.సి. వేణుగోపాల్, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ాాఇఐజ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, ాాజఐజ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, చల్లా వంశీచంద్ రెడ్డి, జిల్లా ఇంచార్జ్ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, వేం నరేందర్ రెడ్డితో పాటు పార్టీ అధిష్టానానికి ఆమె ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.పార్టీ కోసం తాను చేసిన కృషిని గుర్తించి ఈ అవకాశం కల్పించిన కాంగ్రెస్ పార్టీకి ఎల్లప్పుడూ కృతజ్ఞతతో ఉంటానని చిగిరింత పారిజాత పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లాలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు .అలాగే తనకు సహకరిస్తున్న జిల్లా నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులకు ఆమె ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అందరి సహకారంతో జిల్లాలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు సమష్టిగా పనిచేస్తామని చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి పేర్కొన్నారు.

# సూర్యాపేట మీదుగా బుల్లెట్ రైలు సాధించే వరకు ఉద్యమం కొనసాగిస్తాం

## తెలంగాణ జన సమితి అనుబంధ సంఘాల నేతలు

సూర్యాపేట, సెప్టెంబర్ 20 (మీడియా టుడే):

జాతీయ రహదారి-65కి సమాంతరంగా సూర్యాపేట మీదుగా బుల్లెట్ రైలు, రైల్వే కారిడార్ సాధించే వరకు జరిగే ప్రతి ఉద్యమంలో తెలంగాణ జన సమితి క్రియాశీలకంగా పాల్గొంటుందని ఆ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు ప్రకటించారు.సూర్యాపేటలో బుల్లెట్ రైలు, రైల్వే కారిడార్ సాధన కోసం కొనసాగుతున్న నిరాహార దీక్షలు ఆదివారం 38వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా సూర్యాపేట నియోజకవర్గ స్థాయికి చెందిన తెలంగాణ జన సమితి అనుబంధ సంఘాల నాయకులు దీక్షలో కూర్చున్నారు. ఈ సందర్భంగా జన సమితి లీగల్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు వీరేష్ నాయక్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు గోపి, రైతు జన సమితి జిల్లా అధ్యక్షులు కొల్లు కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ జిల్లాకు గతంలో ఉమ్మడి రాష్ట్ర పాలకులు, ప్రస్తుత కేంద్ర, రాష్ట్ర పాలకులు అన్యాయం చేస్తూనే ఉన్నారని ఆరోపించారు. ఈ అన్యాయాలకు వ్యతిరేకంగా నిరంతర పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. తెలంగాణ ప్రజాప్రతినిధులు స్పందించక పోవడం వల్ల నాగార్జున సాగర్ నీటి విషయంలో ప్రాంతానికి అన్యాయం జరిగిందని, ప్రస్తుతం హైవే ప్రాంత ప్రజాప్రతినిధులు కూడా స్పందించకపోతే రైల్వే విషయంలోనూ అన్యాయం జరిగే అవకాశం ఉందని అన్నారు. అలాంటి పరిస్థితి ఏర్పడితే అందుకు సంబంధిత ప్రజాప్రతినిధులే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. దీక్షలో గిరిజన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి సుమన్ నాయక్, ఉపాధ్యక్షులు, విద్యార్థి జన సమితి జిల్లా అధ్యక్షులు బొమ్మగాని వినయ్ గౌడ్, యువజన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి నాగు



నాయక్, జన సమితి జిల్లా ఉపాధ్యక్షులు పానుకోటి సూర్యనారాయణ, ఫరీద్, సూర్యాపేట మండల కన్వీనర్ ఏనుగు మధుసూదన్ రెడ్డి, యాకూబ్ రెడ్డి, ఈశ్వర్ సింగ్, బొజ్జ అనిల్, నీలా లోకేష్, పిట్టల మురళి, మల్సూర్ నాయక్ తదితరులు కూర్చున్నారు. పోరాట సమితి కన్వీనర్ జానకిరామ్ రెడ్డి వారికి పూలమాలలు వేసి దీక్షలో కూర్చోబెట్టారు.ఈ కార్యక్రమానికి సూర్యాపేట బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి తల్లమల్ల హసేన్, తదితరులు కూర్చున్నారు.వేదిక రాష్ట్ర కన్వీనర్ వెలుగు వనిత, సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి కోటపల్లి శివకుమార్, భూపతి రాములు, కట్టు నాగయ్య, మీరునాయక్, ఎర్రవర్ర శోభ, రేసు సత్తిరెడ్డి, మైల మనీష్, ధరావత్ రవి తదితరులు సంఘీభావం ప్రకటించారు.

# నాదర్గుల్‌లో గణపతి లడ్డూకు భారీ ధర

## రూ.1.71 లక్షలకు లడ్డూ.. రూ.66,666లకు శాలువా వేలం



బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి ) సెప్టెంబర్ 20 న్యూస్

నాదర్గుల్ గ్రామంలోని బీఎంఆర్ కాలనీలో నాదర్గుల్ గణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన శ్రీ గణనాథుడి లడ్డూ, శాలువా వేలం కార్యక్రమం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు.గణపతి చేతిలోని పవిత్ర లడ్డూను ూ=ఖూవీ జఙఱశీఙఱఙఱశీం అధినేతలు వల్లపు ప్రవీణ్ యాదవ్, ఎంపలా ప్రణీత్ రెడ్డిలు కలిసి రూ. 1,71,000కు దక్కించుకున్నారు. అదేవిధంగా గణపతి మెడలోని శాలువాను జీఖ దీబఱశ్రీఎవతీం ఉ ఐవజవశ్రీశీఙవతీం అధినేత ముద్ద వెంకట్ రెడ్డి రూ. 66,666కు వేలంలో సొంతం చేసుకున్నారు.గణపతి లడ్డూ, శాలువాకు భక్తులు, స్థానికులు ఉత్సాహంగా వేలంలో పాల్గొనడం విశేషంగా నిలిచింది. వేలంలో దక్కించుకున్న వారికి ఉత్సవ కమిటీ సభ్యులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాదర్గుల్ గణ. పతి ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ప్రసిద్ధ బాలాపూర్ గణనాథుని దర్శించుకున్న కాంగ్రెస్ నేతలు



బాలాపూర్,(మీడియాటుడే ప్రతినిధి ) సెప్టెంబర్ 20:

ప్రసిద్ధ బాలాపూర్ గణనాథుని మాజీ ఎమ్మెల్యే, సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితులు శ్రీ చల్లా వంశీచంద్ రెడ్డి, కార్పొరేషన్ చైర్మన్ శ్రీమతి సరిత తిరుపతయ్య, రంగారెడ్డి జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షులు శ్రీ చల్లా నర్సింహారెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి రంగారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షురాలు శ్రీమతి చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి ఘన స్వాగతం పలికారు. అనంతరం గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించి, రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో, సుభిక్షంగా ఉండాలని ప్రార్థించారు.బాలాపూర్ గణేష్ ఉత్సవాల సందర్భంగా స్వామివారి దర్శనానికి విచ్చేసిన కాంగ్రెస్ నాయకులను బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ సమితి ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ముఖ్య నేతలకు చిగిరింత పారిజాత నర్సింహా రెడ్డి దంపతుల మర్యాదపూర్వక భేటీ



బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి ), సెప్టెంబర్ 20:

రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ (ఐఐజ) అధ్యక్షురాలిగా నూతనంగా నియమితులైన చిగిరింత పారిజాత నర్సింహా రెడ్డి దంపతులు ఆదివారం కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తొలుత టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆయన నివాసంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష బాధ్యతలను తనకు అప్పగించడంలో, తన నియామక ప్రక్రియకు సహకరించినందుకు మహేష్ కుమార్ గౌడ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం రాజ్యసభ సభ్యులు శ్రీ వేం నరేందర్ రెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. అలాగే శిశు సంక్షేమ శాఖ మంత్రి శ్రీ దనసరి సీతక్క (అనసూయ)ను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వారికి పుష్పగుచ్ఛాలు అందజేసి కృతజ్ఞతలు తెలిపారు.రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలిగా తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని చిగిరింత పారిజాత నర్సింహా రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాచిగూడలో భక్తిశ్రద్ధలతో దివ్య పూజ, మహా హారతి కార్యక్రమం

మీడియాటుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి సెప్టెంబర్ 20



హైదరాబాద్, బజరంగ్ సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.ఆర్. లక్ష్మణ్ రావు ఆధ్వర్యంలో కాచిగూడ కార్యాలయంలో ఆదివారం దివ్య పూజ మరియు మహా హారతి కార్యక్రమాలు అత్యంత భక్తిశ్రద్ధలతో, ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా నిర్వహిం చారు. కార్యక్రమంలో శివసేన రాష్ట్ర కార్యదర్శి సుదర్శన్, రాఘవ, అభినయ్ తివారీ, రామేశ్వర్ మిశ్రా, ప్రవీణ్ యాదవ్, సంజయ్ దాయమా, కొండల్ రెడ్డి, నరేష్ తదితరులు పాల్గొని భక్తిప్రపత్తులతో విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భగవంతుని దివ్య ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలు, ఐక్యమత్యం మరియు అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

## సైదాబాద్‌లో ఉద్రిక్తత అన్నదాన కార్యక్రమం వద్ద వివాదంపై నిరసన



**బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి ) సెప్టెంబర్ 20న్యూస్**
హైదరాబాద్‌లోని సైదాబాద్‌లో నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమం వద్ద వివాదం చోటుచేసుకున్నట్లు సమాచారం. గణేశ్ మండపం వద్ద భక్తులకు అన్నదానం జరుగుతున్న సమయంలో మాంసం ముద్దలు పడేసిన ఘటన జరిగిందని నిర్వాహకులు ఆరోపించారు. ఈ ఘటనపై బీజేపీ నేత అందెల శ్రీరాములు యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పండుగల సందర్భంగా ఇలాంటి ఘటనలు చోటుచేసుకోవడం పట్ల ఆయన అభ్యంతరం వ్యక్తం చేస్తూ, ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో సైదాబాద్‌లో రాస్తారోకో నిర్వహించి, హైదరాబాద్‌లో మత సామరస్యాన్ని కాపాడాలని, ప్రతి ఒక్కరి మత విశ్వాసాలను గౌరవించాలని ఆయన కోరారు. పండుగల సమయంలో శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా ప్రభుత్వం, పోలీసులు తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. "హిందువుల పండుగల గౌరవం, భక్తుల హక్కుల పరిరక్షణ కోసం మా పోరాటం కొనసాగుతుంది" అని అందెల శ్రీరాములు యాదవ్ పేర్కొన్నారు.

## కొడకంచిలో ఐమాక్స్ లైట్లను ప్రారంభించిన కాట శ్రీనివాస్ గౌడ్



**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, సెప్టెంబర్ 20 :**
పటాన్‌చెరు నియోజకవర్గం జిన్నారం మున్సిపాలిటీ పరిధిలోని కొడకంచి 7, 8వ వార్డుల్లో కౌన్సిలర్లు వడ్డె లక్ష్మి, వడ్డె క్రిష్ణ సొంత నిధులతో ఏర్పాటు చేసిన ఐమాక్స్ లైట్లను పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రజల అవసరాలను గుర్తించి కౌన్సిలర్లు సొంత నిధులతో ఐమాక్స్ లైట్లను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. లైట్ల ఏర్పాటుతో రాత్రివేళల్లో ఆయా ప్రాంతాల్లో వెలుతురు మెరుగుపడి ప్రజలకు, వాహనదారులకు సౌకర్యం కలుగుతుందని తెలిపారు.

## సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు కల్వకుంట్ల ఉపేందర్ రెడ్డి సౌజన్యంతో వినాయక మండపం వద్ద అన్నదానం కార్యక్రమం



**ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు20 (మీడియా టుడే):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం సర్వేపల్లి గ్రామంలో సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు సర్వపల్లి గ్రామ సర్పంచ్ కల్వకుంట్ల ఉపేందర్ రెడ్డి సౌజన్యంతో వినాయక మండపం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అంతకంటే ముందు వారు వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ యాస లక్ష్మారెడ్డి,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్దులు గౌడ్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు చెరుకు శ్రీనివాస్ గౌడ్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంతర బోయిన భాస్కర్,సోషల్ మీడియా మండల కన్వీనర్ ఎలగందుల మహేష్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిత్తార్ల అనిల్ గౌడ్ మరియు సర్వపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు,గణేష్ భక్తులు,తదితరులు పాల్గొన్నారు.

## తన్నీరు హరీష్ రావుకి స్వాగతం పలికిన యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకులు

**ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు20(మీడియా టుడే):**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మాజీ శాసనసభ్యులు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి సమక్షంలో వివిధ పార్టీల నుండి బిఆర్ఎస్ పార్టీలోకి చేరుతున్న సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేస్తున్న మాజీ మంత్రి బిఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్ తన్నీరు హరీష్ రావుకి మార్గం మధ్యలో బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి స్వాగతం పలికిన భువనగిరి పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ క్యామ మల్లేష్.ఈ కార్యక్రమంలో భువనగిరి, మునుగోడు మాజీ ఎమ్మెల్యేలు పైళ్ల శేఖర్ రెడ్డి, కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కేపీహెచ్‌బీ నెక్సస్ మాల్‌లో ఘనంగా ముగిసిన

# 'ఓజోన్ రన్ ఫర్ హ్యాపీనెస్' 5వ ఎడిషన్



**కేపీహెచ్‌బీ, సెప్టెంబర్ 20 (మీడియా టుడే ప్రతినిధి)**
నెక్సస్ హైదరాబాద్ మాల్‌లో 'ఓజోన్ రన్ ఫర్ హ్యాపీనెస్' 5వ ఎడిషన్ ఘనంగా ముగిసింది.స్వాన్ సంస్థవ్యవస్థాపకురాలు,చైర్‌పర్సన్‌మేఘన ముసునూరి, ఓజోన్ రన్ వ్యవస్థాపకులు తీర్థ వున్నం, రేస్ డైరెక్టర్ కొయ్య సుధారాణి ఆధ్వర్యంలో ఈ కార్యక్ర ˇమాన్నినిర్వహించారు.ఐక్యరాజ్య సమితి సుస్థిరా భివృద్ధి లక్ష్యాల సాధన, పర్యావరణ పరిరక్షణ, వాతావ రణ మార్పులపై అవగాహన కల్పిం చడమే లక్ష్యంగా నిర్వహించిన ఈ రన్‌లో వేలాది మంది పౌరులు, కుటుంబాలు, విద్యార్థులు, రన్నర్లు పాల్గొన్నారు. 2కే, 5కే, 10కే, 20కే విభాగాల్లో రన్ నిర్వహించగా.. 10కే, 20కే ట్రైన్డ్ రన్నర్లు మీదికుంట చెరువు పరిసరాల్లో రన్ పూర్తి చేశారు. 2కే, 5కే ఫన్ రన్స్ నెక్సస్ మాల్ ప్రాంగణంలో సందడిగా సాగాయి.ఈ కార్యక్రమానికి సైబరాబాద్ జాయింట్ పోలీస్ కమిషనర్ డాక్టర్ రమేష్, ఐపీఎస్, తెలంగాణ ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ జయేష్ రంజన్, ఐఏఎస్, బ్రింగ్ ఎ స్మైల్ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు అర్చన సురేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.పర్యావరణ సేవలకు కృషి చేసిన పలువురికి క్లైమేట్ యాక్షన్ అంబాసిడర్ అవార్డులు, ఓజోన్ అంబాసిడర్ గుర్తింపులు అందజేశారు. 10కే, 20కే విభాగాల్లో విజేతలకు ట్రోఫీలు ప్రదానం చేశారు.'ఓజోన్ రన్ కేవలం క్రీడా పోటీ కాదు.. నగరాన్ని గ్రే నుంచి గ్రీన్‌గా మార్చే పౌర ఉద్యమం' అని స్వాన్ సంస్థ చైర్‌పర్సన్ మేఘన ముసునూరి తెలిపారు.

## ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ మహాసభలు

**మీడియాటుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి సెప్టెంబర్ 20**
సైదాపూర్ మండల కేంద్రంలోనిఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ మహాసభలకు భారీగా తరలిరావాలన ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఏర్పడి 50 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సెప్టెంబర్ 27న హైదరాబాద్‌లో నిర్వహించనున్న ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ మహాసభలకు భారీగా తరలిరావాలనిజిల్లా అధ్యక్షుడు జేరిపోతుల మహేందర్ పిలుపునిచ్చారు. సైదాపూర్ మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు మారుపాక తిరుపతి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో జిల్లా అధ్యక్షుడు మహేందర్ మాట్లాడుతూ జాతీయ కోఆర్డినేటర్ వరుణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహాసభలను విజయవంతం చేసేందుకు అంబేద్కర్ వాదులు, సంఘం నాయకులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి, జిల్లా ఇన్‌చార్జి వంతడుపుల సంపత్, జిల్లా అధ్యక్షుడు జేరిపోతుల మహేందర్ మాట్లాడుతూ జాతీయ మహాసభలను విజయవంతం చేయడానికి మండలం నుండి పెద్ద ఎత్తున అంబేద్కర్ వాదులు తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో శంకరపట్నం మండలా ధ్యక్షుడు ఎలుక పెల్లి సుదీర్, గొట్టె అర్జున్,



నియోజకవర్గ ఇన్‌చార్జి దేవునూరి కిష్టయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు, అందె వెంకటేశ్వర్ రావు, మండల అధ్యక్షుడు మారపాక తిరుపతి, గొల్లపల్లి కనకయ్య, వెంకటేష్, మొలుగురి కొమురయ్య,తో పాటు పలువురు అంబేద్కర్‌వాదులు పాల్గొన్నారు.

## పర్యావరణ శాస్త్రంలో కెజియా ఎలిజబెత్‌కు పీహెచ్‌డీ

**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, సెప్టెంబర్ 20**



హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, పర్యావరణ శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థిని ఎం. కెజియా ఎలిజబెత్ డాక్టరేట్‌కు అర్హత సాధించారు. 'హరిత పద్ధతిలో సంశ్లేషించిన మెటల్ సల్ఫైడ్ నానోపార్టికల్స్, వ్యవసాయం, మురుగునీటి శుద్ధి, సూక్ష్మజీవనాశక చర్యల్లో వాటి అను వర్తనాల'పై ఆమె అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ జీవ (పర్యావరణ) శాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రంధి ఉమాదేవి ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. ఎలిజబెత్ చేసిన డాక్టరల్ పరిశోధన, మొక్కల ఆధారిత పదార్థాలను ఉపయోగించి మెగ్నీషియం సల్ఫైడ్ (వీస్రూ ) ఫెర్రస్ సల్ఫైడ్ (ఫీమా ) నానో పార్టికల్స్ యొక్క పర్యావరణ అనుకూల సంశ్లేషణను అన్వేషించిందని తెలియజేశారు. ఈ సంశ్లేషణ చేసిన నానోపార్టికల్స్ విత్తన అంకురోత్పత్తిని పెంచడంలో, రోడమైన్ బి డైని విచ్ఛిన్నం చేయడంలో, సూక్ష్మజీవనాశక వ్యాధికారకాలను ఎదుర్కోవడంలో ఆశాజన కమైన సామర్థ్యాన్ని ప్రదర్శిం చాయ న్నారు. వ్యవసాయ ఉత్పాదకతను మెరుగు పరచడానికి, రంగులతో కలుషితమైన మురుగునీటిని శుద్ధి చేయడానికి, సూక్ష్మజీవుల సవాళ్లను పరిష్కరించడానికి పర్యావరణ అనుకూల పద్ధతిలో సంశ్లేషణ చేసిన నానోకణాలు సుస్థిర పరిష్కారాలుగా ఉపయోగపడ తాయని, తద్వారా హరిత నానోటెక్నాలజీ పురోగతికి దోహదపడతాయని ఈ అధ్యయనం నిరూపించిందని వివరించారు. డాక్టర్ ఎలిజబెత్ సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డి.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ డైరెక్టర్ డాక్టర్ ఎం.రెజా, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు ఈ పరిశోధనలో ఆమె చేసి గణనీయమైన కృషిని అభినందించినట్టు తెలిపారు. డాక్టరేట్ పరిశోధన అంతటా అంకితభావంతో మార్గనిర్దేశనం చేయడంతో పాటు సలహాలు అందించినందుకు డాక్టర్ ఉమాదేవిని కూడా ప్రశంసించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# నిమజ్జనంలో అప్రమత్తతే ప్రాణరక్షణ

**- విద్యుత్ తీగలు, హైటెన్షన్ వైర్ల పట్ల జాగ్రత్త తప్పనిసరి**

**- విగ్రహాల తరలింపులో ముందస్తు జాగ్రత్తలు పాటించాలి: ఎస్పీ డా. జి. జానకి షర్మిల**

**నిర్మల్ సెప్టెంబర్ 20 మీడియా టుడే జిల్లా ప్రతినిధి**
గణేష్ నిమజ్జన కార్యక్రమాల నేపథ్యంలో ప్రజలు, మండపాల నిర్వాహకులు అప్రమత్తంగా ఉండాలని నిర్మల్ జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీఎస్ సూచించారు. జిల్లాలో వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో నిమజ్జన ఊరేగింపుల సమయంలో విద్యుత్ తీగలు, హైటెన్షన్ వైర్ల విషయంలో మరింత జాగ్రత్త వహించాలని హెచ్చరించారు. చిన్నపాటి నిర్లక్ష్యం కూడా ప్రాణాపాయానికి దారితీసే అవకాశం ఉన్నందున నిర్వాహకులు, భక్తులు భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. హైటెన్షన్ వైర్ తగిలి వ్యక్తి మృతి నేపథ్యంలో..నిర్మల్‌లో ఆదివారం గణేష్ విగ్రహాన్ని నిమజ్జనానికి తరలించే సమయంలో హైటెన్షన్ విద్యుత్ వైర్ తగిలిన ఘటనలో ఒక వ్యక్తి మృతి చెందిన నేపథ్యంలో ఎస్పీ ఈ సూచనలు చేశారు. ఈ ఘటనను దృష్టిలో ఉంచుకుని నిమజ్జన ఊరేగింపుల్లో పాల్గొనే ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా వ్యవహరించాలని తెలిపారు. విగ్రహాల తరలింపులో ప్రత్యేక జాగ్రత్తలుగణేష్ విగ్రహాలను వాహనాలపై తరలించే సమయంలో రహదారులపై ఉన్న విద్యుత్ తీగలు, ముఖ్యంగా హైటెన్షన్ వైర్లను ముందుగానే గుర్తించాలని సూచించారు. విగ్రహం ఎత్తు, విద్యుత్ తీగల స్థాయిని పరిశీలించిన తర్వాతే తరలింపు చేపట్టాలని తెలిపారు. విద్యుత్ తీగలకు విగ్రహాలు, అలంకరణలు, ఇనుప వస్తువులు తగలకుండా నిర్వాహకులు ప్రత్యేకంగా పర్యవేక్షించాలని పేర్కొన్నారు. వర్షాల నేపథ్యంలో మరింత అప్రమత్తత అవసరం జిల్లాలో వర్షాలు కురుస్తున్నందున రహదారులు తడిగా ఉండటం, విద్యుత్ తీగలు, స్తంభాల వద్ద తేమ ఉండటం వంటి పరిస్థితుల్లో ప్రమాదాల తీవ్రత పెరిగే అవకాశం ఉందని ఎస్పీ సూచించారు. నిమజ్జన ప్రదేశాల్లో విద్యుత్ సంబంధిత ప్రమాదాలు చోటుచేసుకోకు ండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, అనుమానా స్పద పరిస్థితులు కనిపిస్తే వెంటనే సంబంధిత



అధికా రులకు సమాచారం అందిం చాలని కోరారు. ప్రజల భద్రతే ప్రధాన లక్ష్యంగణేష్ నిమజ్జనం భక్తిశ్రద్ధలతో, ప్రశాంతంగా జరుపుకో వడంతో పాటు ప్రతి ఒక్కరి భద్రతను దృష్టిలో పెట్టుకోవాలని ఎస్పీ డా. జి. జానకి షర్మిల తెలిపారు. మండపాల నిర్వా హకులు పోలీసు, విద్యుత్ శాఖ అధికారుల సూచనలు తప్పనిసరిగా పాటిం చాలని, ఊరేగింపులో పాల్గొనే యువత అత్యుత్సా హానికి వెళ్లకుండా జాగ్రత్తలు తీసు కోవాలని సూచిం చారు. అప్రమ త్తతతోనే ప్రమా దాలను నివారిం చగలం. నిమజ్జన కార్యక్రమాన్ని సురక్షితంగా నిర్వహిం చేందుకు ప్రతి ఒక్కరూ పోలీసు శాఖకు సహకరించాలి" అని ఎస్పీ కోరారు.

## మృతుడు గడ్డం రామనర్సయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం

**కూరెళ్ల మాజీ సర్పంచ్ భాషబోయిన ఉప్పలయ్య యాదవ్, బిఆర్ఎస్ నాయకులు బచ్చు రాధాకిషన్**



**ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు20 (మీడియా టుడే):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కూరెళ్ల గ్రామంలో నీరుపేద కుటుంబానికి చెందిన చిందు కళాకారుడు గడ్డం రామనర్సయ్య మృతి చెందడం జరిగింది.వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ వారి కుటుంబానికి మాజీ సర్పంచ్ భాషబోయిన ఉప్పలయ్య యాదవ్ 5000 మరియు బిఆర్ఎస్ నాయకులు బచ్చు రాధాకిషన్ 5000 రూపాయలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గడ్డం ముత్తమ్మ ఉపసర్పంచ్ అనుమంతుల రమేష్ బి.ఆర్. ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు ఎరుకల స్వామి జెనరల్ సెక్రటరీ గడ్డం అశోక్ మాజీ సర్పంచ్ ఉప్పల నర్సింహా వార్డు మెంబర్స్ తుమ్మలగూడెం యాదయ్య వడ్లకొండ ధనలక్ష్మి నర్సింహా సిపిఎం మండలకార్యదర్శి వేముల బిక్షం బిఆర్ఎస్ నాయకులు మోతె యాదగిరిరెడ్డి ఉప్పల మచ్చగిరి కూరెళ్ల మణి కుమార్ నర్మాటపెల్లి ప్రేమ్ కుమార్
ఐలయ్య మచ్చగిరి ఎరుకల సోమయ్య బూరుగు భాషయ్య అవనగంటి రాజు భాషబోయిన శంకరయ్య ఉప్పల పుల్లయ్య బండ బీరయ్య గడ్డం గిరి తదితరులు పాల్గొన్నారు.

## వినాయక నిమజ్జనం కార్యక్రమానికి
# ప్రతి ఒక్కరూ సహకరించాలి

**ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు20(మీడియా టుడే):**
యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూర్ --లక్ష్మీదేవికాల్వ గ్రామంలో వినాయక నిమజ్జనం సందర్భంగా ప్రతి ఒక్కరూ సహకరించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.మతాలు, వర్గాలు, పార్టీలకు అతీతంగా మనమందరం ఒక్కటిగా ఉండి, గణపతి నిమజ్జన ఊరేగింపులో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రతి వినాయక మండపం సభ్యులు బాధ్యతగా వ్యవహరించాలి. అందరూ ఆనందంగా, ప్రశాంతంగా నిమజ్జన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి."మన ఐక్యతే మన గ్రామానికి బలం. మన ప్రశాంతతే మన ఊరికి గౌరవం."మన గ్రామంలో ఐకమత్యం, సోదరభావం ఎల్లప్పుడూ ఇలాగే కొనసాగుతూ, మన ఊరిని చూసి చుట్టుపక్కల గ్రామాలు కూడా ఆదర్శంగా తీసుకునేలా గణపతి నిమజ్జనాన్ని ప్రశాంతంగా, ఆనందంగా జరుపుకుందాం అంటున్న అడ్డగూడూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి.

## యక్షగానం కళాకారుడు గడ్డం రామనర్సయ్య మృతదేహానికి నివాళులు అర్పించిన సిపిఎం



**ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు20(మీడియా టుడే):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కూరెళ్ళ గ్రామానికి చెందిన యక్షగానం కళాకారుడు గడ్డం రామనర్సయ్య మృతికి సిపిఎం గ్రామ శాఖ తరపున సంతాపాన్ని ప్రకటించి వారి పార్థివదేహానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించిన అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసినారు. అనంతరం వారి కుటుంబ సభ్యులు వారి కుమారుడు వారి కుటుంబ సభ్యులు గడ్డం పాండురంగానికి శాఖ తరపున 5000 రూపాయలు, ఉప సర్పంచ్ హన్మంతుల రమేష్ 50 కిలోల బియ్యం అందించినారు.ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ, జిల్లా కమిటీ సభ్యులు గడ్డం వెంకటేష్, సంగీత డైరెక్టర్ ప్రజానాట్యమండలి రాష్ట్ర కమిటీ సభ్యులు మద్దూరి ఐలయ్య, దేశపాక రవి సిపిఎం మండల కార్యదర్శి వేముల బిక్షం, శాఖ కార్యదర్శి తుమ్మలగూడెం యాదయ్య, గ్రామ ఉపసర్పంచ్ అన్మంతుల రమేష్, మాజీ ఉపసర్పంచ్ మరిపల్లి మల్లయ్య, సిపిఎం భాషబోయిన బుగ్గయ్య, సభ్యులు బండ బీరయ్య, కూరెళ్ళ నాగయ్య, మారుపాక యాదయ్య, నార్కట్ పల్లి మల్లయ్య, బాషబోయిన ఐలయ్య, వనం బక్కమ్మ, నార్కట్ పల్లి లక్ష్మి , ప్రజానాట్యమండలి కళాకారులు గుండ నర్సింహ,పండుగు రాజమల్లు, మేడి పృథ్వి తదితరులు పాల్గొన్నారు.

## మోటకొండూరులో బిఆర్ఎస్ పార్టీలోకి చేరికలు సందర్భంగా ర్యాలీ
### పాల్గొన్న మాజీమంత్రి తన్నీరు హరీష్ రావు



**ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు20(మీడియా టుడే):**
యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూర్ మండలం ఆదివారం రోజు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నుంచి బిఆర్ఎస్ పార్టీలోకి మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో చేరికల సందర్భంగా మాజీమంత్రి హరీష్ రావు ర్యాలీలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యేలు బూడిద బిక్షమయ్య గౌడ్, గొంగిడి సునీత మహేందర్ రెడ్డి,పైళ్ల శేఖర్ రెడ్డి, కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మరియు సహచర మాజీ ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

## శ్రీగణేష్ యూత్ వారి వినాయక విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన బీర్ల ఫౌండేషన్ చైర్పర్సన్ బీర్ల అనిత ఐలయ్య



**ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు20(మీడియా టుడే):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో 1వ వార్డు నందు శ్రీగణేష్ యూత్ వారి వినాయకుడి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించిన బీర్ల ఫౌండేషన్ చైర్పర్సన్ బీర్ల అనిత ఐలయ్య.ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు నీలం పద్మ ఆలేరు పట్టణ మున్సిపల్ చైర్పర్సన్ బీజని బాలమణి భాస్కర్ మరియు కౌన్సిలర్ మల్లెల సరిత శ్రీకాంత్, ఆంజనేయులు, జెట్ట నీరజ సిద్ధులు, ఆలేరు పట్టణ మాజీ అధ్యక్షులు ఎజాజ్, యం.డి బాబా మరియు యూత్ అధ్యక్షులు దొనకొండ కృష్ణ, భోగం రమేష్, మల్యాల మహేష్, దొనకొండ రాజేష్, మద్దెల భాను, మచ్చ మణి, బబ్బురీ సిద్దు, రాజేష్, సన్నీ, అఖిల్, లోకేష్, విపిన్, పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నాయకుడు పాశం ప్రభాకర్ రెడ్డి చిత్రపటానికి నివాళులు

**ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు20 (మీడియా టుడే):**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పాశం ప్రభాకర్ రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఆదివారం జరిగిన దశదినకర్మ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు ప్రభాకర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బీసు చందర్ గౌడ్, జిల్లా నాయకులు యాస ఇంద్రారెడ్డి, కోరే బిక్షపతి, నాతి రాజు గౌడ్, నాతి స్వామి గౌడ్, సీనియర్ జర్నలిస్ట్ ఎలిమినేటి నగేష్,లోడి ప్రదీప్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

# పోరాటాలతోనే చట్టాలు వస్తాయి ప్రజా సమస్యలు పరిష్కారమవుతాయి
### సిపిఐ పార్టీ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్ రెడ్డి



**ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు20(మీడియా టుడే):**
ప్రజా పోరాటాలతోనే చట్టాలు వస్తాయని,ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయని, చట్టాల అమలుకు పోరాటాలుచేయవలసివస్తుందని,మాజీ శాసనసభ్యులు సిపిఐ పార్టీ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్ రెడ్డి అన్నారు.యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం)మండల కేంద్రంలో ఆదివారం రోజు సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పుల ముత్యాలు,మండల కార్యదర్శి మారుపాక వెంకటేశం ఆధ్వర్యంలో లో లెవెల్ బ్రిడ్జిలను హై లెవెల్ బ్రిడ్జిల నిర్మాణ సాధనకై చేపట్టిన రెండు రోజుల పాదయాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భావం నుండి నేటి వరకు ప్రజా సమస్యలపై అనేక పోరాటాలు చేపట్టాయని,ప్రజా సమస్యలు, రైతాంగ సమస్యలు, వ్యవసాయ కూలీల సమస్యలు, సంఘటిత అసంఘటిత కార్మిక సమస్యల పైన ఉద్యమాలు చేపడుతున్నాయని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటా లలో ఎప్పుడూ ముందుంటుం దని, మండలంలోని లో లెవెల్ బ్రిడ్జిలు రాయిపల్లి కాలువపల్లి మధ్య,ఆత్మకూరు మొరిపిరాల గ్రామాల మధ్య,ఆత్మకూరు కొరటికల్ గ్రామాల మధ్య, రహీంఖాన్ పేట పోతిరెడ్డిపల్లి మధ్య,సారగండ్ల గూడెం పారుపల్లి,రాఘవాపురం కూరెళ్ళ గ్రామాల మధ్యలో, కూరెళ్ళ పల్లెర్ల మధ్యలో, లింగరాజు పల్లి వలిగొండ హైవే రోడ్డు మధ్యలో ఉన్న లో లెవెల్ బ్రిడ్జిలను హై లెవెల్ బ్రిడ్జిలుగా నిర్మాణ సాధనకై మండల సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించి సంబంధిత అధికారులకు వినతిపత్రం అందజేస్తారని అన్నారు. పాదయాత్ర ముగింపు కార్యక్రమానికి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం పాల్గొంటారని తెలిపారు. పాదయాత్రలో జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పుల ముత్యాలు, మండల కార్యదర్శి మారుపాక వెంకటేశం,ఎండీ నయీమ్,గుర్రం రాజమణి, జక్క దయాకర్ రెడ్డి,బొబ్బల లాల్ రెడ్డి,అంబోజు రాములు, జల్ది రాములు,మజ్జిగ నరసయ్య,కల్వల నరసయ్య, మారుపాక అంజయ్య, సోలిపురం లింగారెడ్డి,గాజుల సిద్దులు, పాదయాత్రలో పాల్గొనగా జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి, సహాయ కార్యదర్శులు బోలగాని సత్యనారాయణ,చేడే చంద్రయ్య,జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండి ఇమ్రాన్,చెక్క వెంకటేష్ , కల్లెం కృష్ణ, కుసుమని హరిచంద్ర, పేర బోయిన మహేందర్, బండి జంగమ్మ, జిల్లా కౌన్సిల్ సభ్యులు బబ్బూరి శ్రీధర్, తెలంగాణ ప్రజా నాట్యమండలి కళాకారులు ఖుషి పాక నరసింహ,కలకొండ సంజీవ, గణేష్,కట్ల యాదగిరి, మోత్కూర్ మోటకొండూర్ కార్యదర్శులు అన్నెపు వెంకటేష్,గాదగాని మాణిక్యం పాదయాత్రకు సంఘీభావం తెలుపగా అన్ని గ్రామాల నుండి పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మామ వరికుప్పల ఎల్లయ్య పై దాడి చేసిన అల్లుడు బిడ్డ పై కేసు నమోదు

**ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు20(మీడియా టుడే):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రానికి చెందిన వరికుప్పల ఎల్లయ్య ఇంటికి అల్లుడు బొంత కిష్టయ్య, కూతురు బొంత సత్తమ్మ, కుమారుడు బొంత రవి, కలిసొచ్చి నీకాడ అప్పు కాగితాలు ఉన్నాయి ఏం చేసుకుంటావు అని కొట్టడంతో స్పృహ కోల్పోయారు. అక్రమంగా దొంగతనంగా వచ్చి రెండు తులాల బంగారం ఇంట్లో ఉన్న అప్పు కాగితాలు తీసుకొని వెళ్లారు. నా నా బూతులు తిట్టడంతో బాధితుడు ఎల్లయ్య ముగ్గురిపై పోలీస్ స్టేషన్లో పిటిషన్ ఇచ్చారు. తీవ్రంగా గాయాలు కావడంతో వెంటనే అతన్ని భువనగిరి ఏరియా ఆసుపత్రి తరలించారు. అనంతరం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు మేరకు వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై లక్ష్మీనారాయణ తెలిపారు.

## ఆత్మీయ మిత్రుడు పాశం ప్రభాకర్ రెడ్డి దశదిన కర్మకు హాజరై నివాళులు అర్పించిన1995-96పదవ తరగతి బ్యాచ్ మిత్రులు



**ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు20 (మీడియా టుడే):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో ఆదివారం రోజు ఆత్మీయ మిత్రుడు పాశం ప్రభాకర్ రెడ్డి దశదిన కర్మ సందర్భంగా జడ్పీహెచ్ఎస్ ఆత్మకూరు క్లాస్ మెంట్స్ 1995 -1996 పదవ తరగతి బ్యాచ్ మెంట్ మిత్రులు వారి చిత్రపటానికి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు. పిల్లల భవిష్యత్తు నిమిత్తం పదవ తరగతి బ్యాచ్ కి సంబంధించిన మిత్రులందరు కలిసి ఒక లక్ష రూపాయలు నగదుని కుటుంబ సభ్యులకు, పిల్లలకు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మిత్రులు పుట్ట శ్రీనివాస్, తవిటి వెంకటేశ్వర్లు, పలసం పాండు, పీసరి నర్సిరెడ్డి, మల్లికార్జున్ నరుకుడు బిందెల, బద్దం వెంకటరెడ్డి, బోనగిరి యాదగిరి, మామిడి శ్రీనివాస్ రెడ్డి, యాస సురేందర్ రెడ్డి, రచ్చ రాము, రంగ శ్రీను, లక్ష్మణ్ మరియు సహచర మిత్రుల సహకారంతో కుటుంబ సభ్యులకి సానుభూతి తెలియజేస్తూ ఆ దేవుడు మనోస్థైర్యాన్ని ప్రసాదించాలని కోరుకున్నారు.

# నాగార్జున హిల్స్‌లో ఘనంగా గణనాథుని దర్శనం
### అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యులు సామిడి గోపాల్ రెడ్డి

**బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి ) సెప్టెంబర్ 20 న్యూస్**
నాగార్జున హిల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన గణనాథుని సామూహిక పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యులు సామిడి గోపాల్ రెడ్డి గణనాథుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో సామిడి గోపాల్ రెడ్డి పాల్గొని భక్తులకు అన్నప్రసాదం వడ్డించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు, భక్తులతో ఆయన ముచ్చటించారు.ఈ కార్యక్రమంలో నాగార్జున హిల్స్ అసోసియేషన్ అధ్యక్షులు బసవేశ్వరయ్య, జనరల్ సెక్రటరీ సురేష్, వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాసరావు, సెక్రటరీ దిలీప్ రెడ్డి, జాయింట్ సెక్రటరీ సత్యం, ట్రెజరర్ రాము, అసోసియేషన్ సభ్యులు, మాజీ అధ్యక్షులు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.గణనాథుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఈ సందర్భంగా నిర్వాహకులు ఆకాంక్షించారు.



## కల్మటి తండాలో ఎండిపోయిన పొలాలను, రైతుల పరిస్థితి పై ఆవేదన
### బిఆర్ యస్ పార్టీ నాయకులు పిల్లుట్ల రఘు



**సూర్యాపేట / పాలకీడు, సెప్టెంబర్ 20. మీడియా టుడే**
ఎండిపోయిన రైతుల పొలాలను చూసి, ఆవేదన వ్యక్తం చేస్తూ రఘు అన్న మాట్లాడుతూ.. నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి రైతుల సాగునీటి సమస్యపై వెంటనే స్పందించాలని కోరారు. ఆయకట్టు ప్రాంతాలకు సాగునీటిని అందించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని, సాగర్ కాలువ ద్వారా కోమటికుంట తో పాటు చుట్టుపక్కల గ్రామాలకు నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రైతులు ఎంతో కష్టపడి సాగు చేసిన పంటలు నీరు అందక ఎండిపోతున్నాయని, ప్రభుత్వం వెంటనే స్పందించి పంటలను కాపాడేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.సాగునీటి సమస్య పరిష్కారం కోసం రైతులతో కలిసి ప్రజాస్వామ్య పద్ధతిలో పోరాటాన్ని కొనసాగిస్తామని, అవసరమైతే నియోజకవర్గ వ్యాప్తంగా రైతులు, ప్రజలతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.

## విద్యుత్ ఘాతుకంతో వ్యక్తి మృతి

**మీడియా టుడే వలిగొండ సెప్టెంబర్ : 20**



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వేములకొండ గ్రామానికి చెందిన ఏనుగుల ఐలయ్య తండ్రి సత్తయ్య వయస్సు 41 సంవత్సరాలు రోజువారి పనిలో భాగంగా ఉన్న ఉన్న ఉంటే ఉప ఉప వ్యవసాయ బావి వద్ద మోటారు స్విచ్ ఆన్ చేయగా మోటారు స్విచ్ బోర్డు కు కరెంటు రాకపోవడంతో దగ్గరలో ఉన్న ట్రాన్స్ ఫార్మర్ వద్దకు వెళ్లి ఏ బి స్విచ్ ఆన్ చేస్తుండగా ప్రమాదవశాత్తు చేతి వేలుకు కరెంటు షాక్ తగిలి ఏనుగుల ఐలయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ విషయంపై స్థానిక పోలీస్ స్టేషన్ లో మృతి కుమారుడు ఏనుగుల శివ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసామని స్థానిక ఎస్సై ఏ. శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.

## అన్నదాన కార్యక్రమంలో భక్తులకు నోట్ల కానుకలు అందజేసిన అంజన్ గౌడ్

**భక్తిశ్రద్ధలతో వినాయకుడి మెడలో పూజలు నిర్వహించిన నోట్ల దండలో నుంచి కానుకలు.**

**అభ్యుదయ యూత్ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అన్నదానం**



**కోదాడ, సెప్టెంబర్ 20 (మీడియా టుడే)-:**
కోదాడ పట్టణంలో ఉన్న 35వ వార్డులో అభ్యుదయ యూత్ అధ్యక్షులు తోటపల్లి నాగరాజు ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తుల కోసం వినూత్నంగా వినాయకుడి మెడలో భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించిన 10 రూపాయల నోట్లను ప్రతి ఒక్క భక్తునికి లక్ష్మీ కటాక్షం కలగాలని జర్నలిస్టుల సంఘం రాష్ట్ర నాయకులు కారింగుల అంజన్న గౌడ్ చేతుల మీదుగా నోట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ తోట జ్యోతి శ్రీను , గంధం పాండు బాలేంద్ర మరియు బిఆర్ఎస్ పార్టీ వార్డు ఇంచార్జ్ బత్తుల ఉపేందర్ 35 వ వార్డు పెద్దలు చిమట శ్రీనివాసరావు, బత్తుల బాలకృష్ణ, బెజవాడ శ్రీను,సన్నీరు మురళి మరియు యూత్ సభ్యులు బండ్ల దాస్, కోపెల్లి రవి, వెంకన్న, హన్మంతరావు, కనకరావు, నాగి, ఎపూరి క్రాంతి, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# వర్షాల కోసం ప్రత్యేక ప్రార్థనలు చేసిన ముస్లిం సోదరులు



**కోదాడ, సెప్టెంబర్ 20 (మీడియా టుడే)–:**
కోదాడ పట్టణంలోని సాలార్జంగ్‌పేట ఈద్గా వద్ద ముస్లింలు వర్షాల కోసం సామూహిక ప్రార్థనలు నిర్వహించారు. ప్రపంచవ్యాప్తంగా, దేశంలోని పలు ప్రాంతాల్లో వర్షాకాల పరిస్థితులు అతివృష్టి, అనావృష్టి రూపంలో నెలకొని ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ముఖ్యంగా రైతులు వర్షాభావం, అధిక వర్షాల కారణంగా అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని ఈ సమస్యల భారీ నుంచి మానవాళిని కాపాడాలని ముస్లిం ప్రార్థనలు చేశారురాబోయే రోజుల్లో వర్షాలు సమృద్ధిగా కురిసి సాగునీరు, తాగునీటి సమస్యలు తలెత్తకుండా చూడాలని వారు ప్రార్థించారు. ప్రకృతి వైపరీత్యాల నుంచి మానవాళికి ఉపశమనం కలగాలని, అల్లాహ్ కృప సర్వమానవాళిపై ఉండాలని, తన చల్లని చూపుతో ప్రజలను ప్రకృతి విపత్తుల నుంచి కాపాడాలని కోరుతూ ముస్లింలు ప్రత్యేక దువా చేశారు. ఈ కార్యక్రమంలో మత పెద్దలు మరియు ముస్లింలు తదితరులు పాల్గొన్నారు.

# వినాయకుడికి ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ ప్రత్యేక పూజలు

**మిర్యాలగూడ, సెప్టెంబర్ 20 (మీడియా టుడే)**



మిర్యాలగూడ పట్టణంలోని కృష్ణకాలనీలో ఏర్పాటుచేసిన వినాయకుడికి మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, శాసన మండలి సభ్యులు కేతావత్ శంకర్ నాయక్ లు ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వాహకులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. లంబోదరుడి ఆశీస్సులు కాలనీ వాసులపై ఉండాలని, కాలనీ వాసుల విఘ్నాలు తొలగిపోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు ధనవత్ నానిక్య నాయక్, హనుమ నాయక్, మత్రు నాయక్, శివకుమార్, బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ మాలోతు దశరథ నాయక్, తిరుపతి నాయక్, బాషా నాయక్, శంకర్ నాయక్, మురళి నాయక్, సాగరయ్య, రుద్ర ప్రతాప్, రవీందర్ రెడ్డి, శేషగిరి, భాస్కర్, ఆంజనేయులు, చంద్రశేఖర్, తులిసిరాం, రవి, సీతారాం నాయక్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద రెడ్డి కుటుంబానికి రెడ్డి సంఘం ఆర్థిక సహకారం



**ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు20(మీడియా టుడే):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రానికి చెందిన నిరుపేద రెడ్డి కుటుంబం డ్రైవర్ గా పాశం ప్రభాకర్ రెడ్డి తన కుటుంబాన్ని పోషించుకుంటూ అనారోగ్యంతో గత 10 వ తేదీన హఠాన్మరణం చెందడంతో మృతునికి భార్య ఇద్దరు పిల్లలు ఉండడంతో బాధిత కుటుంబానికి దాతల సహకారంతో వచ్చిన నగదు మొత్తం 74008 రూపాయలను అందచేసి మనోధైర్యాన్ని ఇచ్చి మృతుడు ప్రభాకర్ రెడ్డికి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో మండల రెడ్డి సంఘం అధ్యక్షులు బొబ్బల ఇంద్రా రెడ్డి, ప్రతినిధులు యాస లక్ష్మా రెడ్డి, యాస కవితా ఇంద్రా రెడ్డి, జిల్లాల శేఖర్ రెడ్డి,బొబ్బల అంజి రెడ్డి, బొబ్బల పద్మా రెడ్డి, పినింటి మోహన్ రెడ్డి,యాస పద్మా రెడ్డి,బూరెడ్డి మల్లా రెడ్డి, నాగం మధుసూదన్ రెడ్డి, నాగం లక్ష్మా రెడ్డి,నోముల వెంకట్ రెడ్డి,కందడి బుచ్చి రెడ్డి, యాస వెంకట్ రెడ్డి,గోవర్ధన్ రెడ్డి,యాస కిరణ్ రెడ్డి,పైళ్ల రాజు రెడ్డి, పాశం స్వామి రెడ్డి, అనంత రెడ్డి, పాశం ప్రశాంత్ రెడ్డి, నరేష్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ మహిళా యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షురాలుగా తీగల జయలక్ష్మి

**ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు20(మీడియా టుడే):**



బడ్జెట్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ యాదాద్రి భువనగిరి జిల్లా మహిళా అధ్యక్షురాలిగా ప్రెసిడెంట్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్ పర్సన్ తీగల జయలక్ష్మి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఇటీవల జరిగిన జిల్లా సర్వసభ్య సమావేశంలో వారిని ఏకగ్రీవ ఎన్నుకున్నారు. అనంతరం వారికి ఆ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డా.పగిడాల జలంధర్ రెడ్డి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల సమస్యలు పరిష్కారానికి బి స్మార్ట్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. మా ఎన్నికకు సహకరించిన రాష్ట్ర, జిల్లా మండల కమిటీకి, వివిధ పాఠశాలల చెందిన కరస్పాండెంట్లకుధన్యవాదాలు తెలిపారు. వారిని పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

# గణనాధుని దర్శించుకున్న గద్వాల్ ఎమ్మెల్యే



**గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (సెప్టెంబర్ 20)**
గద్వాల పట్టణంలోని 28వ వార్డ్ శేరల్లీ వీధి BKMR TEAM CSG ఆధ్వర్యంలో గజానన మహోత్సవం సందర్భంగా ప్రతిష్టించిన గణపతి నవరాత్రుల సందర్భంగా గణపతి పూజ కార్యక్రమంలో గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీస్సులు పొందారు ఎమ్మెల్యేకి కౌన్సిలర్ శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఇలాగే అంగరంగ వైభవంగా వినాయక నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలన్నారు. పూర్వ వైభోగం తీసుకొచ్చే విధంగా కృషి చేయాలి సంస్కృతి సాంప్రదాయాలను గౌరవించాలి అందరూ కలిసికట్టుగా వేడుకలు జరుపుకోవాలని కోరారు. వచ్చే ఏడాది ప్రతి ఒక్కరు మట్టి వినాయకులను ప్రతిష్టించాలి ప్రతి ఒక్కరూ మట్టి వినాయకుని పూజించాలి పర్యావరణాన్ని కాపాడాలి అని కోరారు గద్వాల నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ప్రజలు నిండు నూరేళ్లు జీవించాలని మనస్ఫూర్తిగా స్వామి వారిని కోరుకోవడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా డిసిసి అధ్యక్షులు రాజీవ్ రెడ్డి జిల్లా సీనియర్ నాయకులు పటేల్ ప్రభాకర్ రెడ్డి బండ్ల రాజశేఖర్ రెడ్డి సత్య రెడ్డి మాజీ ఎంపీపీ విజయ్ జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు రాజశేఖర్ మున్సిపల్ వైస్ చైర్మన్ శంకర్ కౌన్సిలర్స్ చంద్రశేఖర్ గోవిందు మాజీ కౌన్సిలర్ తుమ్మల నరసింహులు యాదవ్ మురళి ఇసాక్ నాయకులు అజయ్ వెంకటేశ్వర్ రెడ్డి ఇలియాస్ కురుమన్న వినోద్ లోకేష్ ఆచారి రవి రెడ్డి ప్రదీప్ రెడ్డి వాం= రాజు రాజు గంట రమేష్ మొయినుద్దీన్ సత్యంరెడ్డి కొత్త గణేష్ వీరేష్ వీఖ ప్రవీణ్ చిరు శివశంకర్ నరసింహ నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సంపద వికేంద్రీకరణ, అసమానతల నిర్మూలన సిపిఎం తోనే సాధ్యం

**గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (సెప్టెంబర్ 20)**
దేశంలో సంపదను వికేంద్రీకరించి కుల సామాజిక ఆర్థిక అసమానతల నిర్మూలన రాజ్యాంగ పరిరక్షణ జూవీ తోనే సాధ్యమని సిపిఎం రాష్ట్ర నాయకులు బి.ప్రసాద్ అన్నారు జిల్లా కేంద్రంలోని స్థానిక బీంనగర్ లో సిపిఎం జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతులలో భాగంగా 2వ రోజు జూవీ విశిష్టత కులం మతం అనే అంశంపై క్లాస్ బోధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూభారతదేశంలో ఉత్పత్తి సృష్టిస్తున్న వర్గాలకే ఉత్పత్తిపై పూర్తి అధికారం ఉండాలని దేశ ఐక్యతకు అభివృద్ధికి తీవ్ర ఆటంకంగా ఉన్న కుల సమస్యను గుర్తించి కుల నిర్మూలన పోరాటాలు నిర్వహించిన ఘనత జూవీ కే దక్కిందన్నారు. జూవీ పుట్టుకే అనేక నిర్బంధాలు అణచివేతలతో ప్రారంభమైనట్లు తెలిపారు. దేశ స్వాతంత్ర ఉద్యమంలో రాజీలేని సమరశీల పోరాటం చేసింది కమ్యూనిస్టు లేనని అన్నారు. దేశంలో అధికారం కోసం బూర్జువా పార్టీలు రాజీ ధోరణిని అనుసరించి కార్పొరేట్ ల పక్షాన నిలిచినప్పటికీ జూవీ మాత్రం ప్రజలు కార్మికుల హక్కులుసమస్యల పరిష్కారం కోసం పోరాడిం దన్నారు. దేశంలో భూ సంస్కరణల అమలు ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ కోసం వెట్టి చాకిరికి వ్యతిరేకంగా భారత రాజ్యాంగ పరిరక్షణ,ప్రతి పౌరుడికి భూమి ఉండడానికి ఇల్లు రాజ్యాంగ హక్కుగా కల్పించాలని జరిపిన పోరాటంలో వేలాది మంది సిపిఎం కార్యకర్తలు అసువులు బాసరని అన్నారు. ఎమర్జెన్సీ సమయంలో ప్రజల వైపు నిలబడి వేలాది మంది జూవీ కార్యకర్తలు జైళ్లు జీవితం గడిపారని అన్నారు. దేశంలో మతోన్మాద ప్రమాదాన్ని గుర్తించి జాతీయస్థాయిలో లౌకిక శక్తులు ఏకం చేసిన ఏకైక పార్టీ సిపిఎం అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం తెభాగా వంటి సమరశీల పోరాటాలను




నిర్వహించి ప్రజలకు అండగా నిలిచిందని అన్నారు పార్లమెంటు లోపల కూడా సమాచార హక్కు,పనికి ఆహార పథకం అటవీ హక్కుల చట్టాల రూపకల్పన లో క్రియా శీలక పాత్ర పోషించిందని అన్నారు. ఆర్థిక సామాజిక పోరాటాలు ఏకకాలంలో నిర్వహించి సామ్యవాద సమాజ స్థాపనే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలని పిలుపునిచ్చారు. జూవీ జిల్లా కమిటీ సభ్యులు ఏ. పరంజ్యోతి, జి.రాజు అధ్యక్షత వహించిన ఈ క్లాసులలో జిల్లా కార్యదర్శి ఏ వెంకటస్వామి జిల్లా కమిటీ సభ్యులు ఉప్పేర్ నరసింహ మద్దిలేటి రమేష్ మండలాల కార్యదర్శులు విజయ్ కుమార్ గట్టు తిమ్మప్ప గోవింద్ నాయకులు మధు మోష కృష్ణ దానయ్య తిరుమలేష్ మధు తదితరులు పాల్గొన్నారు.

# మారవేణి దివ్యకు ఘన సన్మానం



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మీడియా టుడే , సెప్టెంబర్ 20 :**
ఇల్లంతకుంట మండల బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు మారవేణి దివ్య ను ఘనంగా సన్మానించారు. భారతీయ జనతా పార్టీ కరీంనగర్ జిల్లా కార్యాలయంలో ఇల్లంతకుంట మండల బీజేపీ మహిళా మోర్చా అధ్యక్షురాలు మారవేణి దివ్యను కరీంనగర్ జిల్లా బీజేపీ అధ్యక్షులు సాయిని మల్లేశం శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మారవేణి దివ్యను అభినందిస్తూ, పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ మహిళా మోర్చాను బలోపేతం చేయడంతో పాటు ప్రజా సమస్యలపై పనిచేస్తున్నందుకు అభినందనలు తెలిపారు. పార్టీ సంస్థాగత కార్యక్రమాలను గ్రామస్థాయిలో మరింత విస్తృతంగా నిర్వహించాలని సూచించారు. మారవేణి దివ్య మాట్లాడుతూ తనను సన్మానించిన జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశం కు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అప్పగించిన బాధ్యతలను నిబద్ధతతో నిర్వహిస్తూ, మహిళలు మరియు ప్రజల సమస్యలను పార్టీ దృష్టికి తీసుకెళ్లేందుకు నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, మహిళా మోర్చా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సంజన మాలతి కాంప్లెక్స్‌లో అంగరంగ వైభవంగా గణేష్ నిమజ్జనం

**- రూ.1,55,001కు లడ్డూ వేలం - ఆటపాటలతో గణనాథుడికి ఘన వీడ్కోలు**

**- ప్రత్యేక పూజలు, అన్నదానంతో సందడిగా వేడుకలు**



**మీడియా టుడే, ఉప్పల్, సెప్టెంబర్ 20**
ఉప్పల్ డివిజన్ సౌత్ స్వరూప్‌నగర్ కాలనీలోని సంజన మాలతి కాంప్లెక్స్‌లో అపార్ట్‌మెంట్ వాసులు గణేష్ నిమజ్జన వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. లడ్డూ వేలం పాటలో దుగ్యాల రజిని, వేణుగోపాల్ రావు రూ.1,55,001కు లడ్డూను దక్కించుకున్నారు. అనంతరం మహిళలు, చిన్నారులు ఆటపాటలతో ఉత్సాహంగా పాల్గొని గణనాథుడికి ఘనంగా వీడ్కోలు పలికారు. అపార్ట్‌మెంట్ అధ్యక్షుడు నారాయణరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు జలంధర్‌రెడ్డి, కార్యదర్శి వెంకట్‌రెడ్డి, కమిటీ సభ్యులు పురుషోత్తంరావు, కృష్ణతో పాటు పలువురు అపార్ట్‌మెంట్ వాసులు పాల్గొన్నారు.



# గద్వాల పట్టణంలోని పలు వినాయక మండపాలలో గణనాధులను దర్శించుకున్న డీకే అరుణమ్మ



**గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (సెప్టెంబర్ 20)**
గద్వాల పట్టణంలోని 13వ వార్డు రాజవీధి 35 వార్డులో విఘ్నేశ్వర మండపాలలో ఎంపీ డీకే అరుణమ్మ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ డీకే అరుణమ్మ మాట్లాడుతూగణనాథుడి ఆశీస్సులు ఎల్లవేళల ప్రజల అందరిపై ఉండాలని కోరారు విఘ్నాలు కలగకుండా ఆశీర్వదించే దేవుడు వినాయకుడు. ఏ పని మొదలు పెట్టిన విఘ్నేశ్వరుడిని పూజించి ప్రారంభిస్తాం .ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా బీజేపీ అధ్యక్షులు రామాంజనేయులు బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మేంబర్ బండల వెంకట్రాములు జిల్లా కోశాధికారి మీర్జాపురం రామచంద్ర రెడ్డి కౌన్సిలర్ కుమ్మరి శ్రీనివాసులు మాజి కౌన్సిలర్ త్యాగరాజు బిజెవైఎం జిల్లా అధ్యక్షుడు బాబుల్ రెడ్డి బిజెపి నాయకులు కృష్ణంరాజు రఘు గౌడ్ వీర ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు

# ఎస్ఐని సన్మానించిన పెయింటర్ యూనియన్ సభ్యుడు

**నడిగూడెం, సెప్టెంబర్ 20 (మీడియా టుడే)–:**



ఇటీవల నూతనంగా ఎన్నికైన నడిగూడెం మండల పెయింటర్ యూనియన్ సభ్య 678లు మండల ఎస్సై తేజస్విని ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ధర్మంగా ఎస్ఐ మాట్లాడుతూ యూనియన్ సభ్యులు హౌసింగ్ పెయింటింగ్ వేసే సమయంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు ఈ కార్యక్రమంలోనడిగూడెం మండల హౌస్ పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు అనుబంధ సంస్థ యూనియన్ కార్యవర్గ సభ్యులు. అధ్యక్షులు :గంటెపంగు సైదులు. ఉపాధ్యక్షులు నోసిన రవి ప్రధాన కార్యదర్శి సీమ సుధాకర్ కోశాధికారి చిలక భాస్కర్ సహాయ కార్యదర్శిలు కొండూరు యాదాద్రి దాసరి నాగేష్ అట్లాగే తమ్మి కార్యవర్గ సభ్యులు దాసరి నరేష్ సీమ యాకోబు ఎస్కే పాష అట్లాగే స్వామి గెంటపంగు రమేష్ నాగేశ్వరరావు చాందు. అశోక్ నూసిన రఘు

మీడియా టుడే

సోమవారం, సెప్టెంబర్ 21, 2026

# పోయిరా గణపయ్య మళ్లీ రావయ్యా

**- రాంటెక్ లో ఏడు రోజుల పూజలకు ఘనంగా ముగింపు - భక్తి పాటలతో మార్మోగిన గ్రామం**

**- అన్నదానం ఏర్పాటు చేసి పోయిరా గణపయ్య. - మళ్లీ రావయ్యా అంటూ భక్తుల వీడ్కోలు**

**ముధోల్ సెప్టెంబర్ 20**
**మీడియా టుడే జిల్లా ప్రతినిధి**

నిర్మల్ జిల్లా రాంటెక్ గ్రామంలో గణేశ్ నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా ఆదివారం గణేశ్ నిమజ్జనం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఏడు రోజుల పాటు ప్రత్యేక పూజలు, భక్తి కార్యక్ర మాలతో గణనాథుడిని కొలిచిన గ్రామస్థులు.. ఆదివారం కన్నుల పండువగా నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉదయం నుంచే గణేశ్ మండపాల వద్ద భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గణేశ్ విగ్రహాన్ని ట్రాక్టర్‌పై అలంకరించి గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ఊరేగించారు. భక్తి పాటలు, గణపతి నామస్మరణలతో యువత, చిన్నారులు, మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. భక్తులు నృత్యాలు చేస్తూ, గణపతి బప్పా మోరియా అంటూ సందడి చేయడంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. గ్రామస్థులు భక్తిశ్రద్ధలతో బియ్యం, పప్పులు తదితర సామగ్రిని సేకరించి రామాలయం మందిరం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. నిమజ్జనానికి తరలివచ్చిన భక్తులకు అన్నదానం చేశారు. గ్రామస్థుల ఐక్యత, భక్తిభావం ఈ కార్యక్రమంలో ప్రతిఫలించింది. గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడికి గ్రామ ప్రజలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామ ప్రజలతో కలిసి నిమజ్జన ఊరేగింపులో పాల్గొన్నారు. ఎలాంటి అవాంఛ నీయ ఘటనలు చోటుచేసుకోకుండా గ్రామస్థులు సమన్వయంతో నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏడు రోజుల పాటు తమ ఇళ్లలో, గ్రామంలో భక్తిశ్రద్ధలతో పూజలందుకున్న గణ



నాథుడికి నిమజ్జనం సందర్భంగా భక్తులు భావో ద్వేగంతో వీడ్కోలు పలికారు. 'పోయిరా గణపయ్య.. మళ్లీ రావయ్యా' అంటూ మొక్కులు చెల్లించుకున్నారు. వచ్చే ఏడాది మరింత వైభవంగా గణేశ్ ఉత్సవాలు నిర్వహిం చాలని ఆకాంక్షిస్తూ గణనాథుడిని సాగనం పారు .గణేశ్ నిమజ్జన కార్యక్రమంలో గ్రామస్థులు, యువకులు, మహిళలు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవాన్ని విజయవంతం చేశారు.

## వాణిని కేతన్ హైస్కూల్ తునికి తిరుపతికి. అక్షర కిరీటి అవార్డు



**ఇల్లంతకుంట మండల రిపోర్టర్**
**మీడియా టుడే , సెప్టెంబర్ 20**

శ్రీశ్రీ కళావేదిక జాతీయ ద్వి శతాధిక కవి సమ్మేళనంలో పాల్గొనుటకు వానినికేతన్ తెలుగు ఉపాధ్యాయుడు ముస్కాన్ పేట గ్రామానికి చెందిన తునికి తిరుపతికి ఆహ్వానం అందింది ఆహ్వానం మేరకు ఆదివారం రోజు భద్రాచలంలో డాక్టర్ పాల్ రాజ్ ఇంజనీరింగ్ కాలేజీలో నిర్వహించిన జాతీయ శతాధిక కవి సమ్మేళనంలో పాల్గొని మత్తు పదార్థాలకు బానిస కావద్దని రోడ్డు భద్రత పాటించాలనే అంశాలపై కవిత గానం చేసినందుకు గాను.. మరియు తునికి తిరుపతి చేస్తున్న సాహిత్య సేవను గుర్తించి... అక్షర కిరీటి... జాతీయ పురస్కారాన్ని అందించినట్లు శ్రీ శ్రీ కళావేదిక చైర్మన్ శ్రీ కత్తిమండ ప్రతాప్ గారు తెలియజేశారు అంతేకాకుండా జీవితంలో తిరుపతి మరిన్ని అవార్డులు అందుకోవాలని ఆయన ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో జాతీయ అధ్యక్షురాలు ఈశ్వరి భూషణం జాతీయ ప్రణాళిక అధ్యక్షులు డాక్టర్ టి పార్థసారథి మరియు ఐటీడీఏ పీవో శ్రీ రాహుల్ పాల్గొన్నారు ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ మరింత కష్టపడి పేదరికంలో ఉన్నప్పటికీ సాహితీ రంగాన్ని మరువలేనని సాహితీసేవ చేస్తున్న ఉంటానని పేర్కొన్నారు.. అక్షర కిటి జాతీయ పురస్కారం వచ్చినందుకు పాఠశాల కరస్పాండెంట్ తూముకుంట శ్రీనివాస్ రెడ్డి , ప్రిన్సిపాల్ శ్రీనిధి పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అభినందించారు

## మానవత్వం చాటుకున్న కేంద్ర మంత్రి బండి సంజయ్

**గజ్వేల్ శివారులో డివైడర్ ని ఢీకొట్టి పల్టీలు కొట్టిన కారు**

**కారులో ఎయిర్ బ్యాగ్స్ తెరుచుకోవడంతో తప్పిన ప్రాణాపాయం**



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్**
**మీడియా టుడే , సెప్టెంబర్ 20**

సిద్దిపేట నుండి గజ్వేల్ వైపు వెళ్తున్న కారు అదుపుతప్పి డివైడర్ ను ఢీకొని బోల్తా పడింది. ముందు సీట్లో కూర్చున్న భార్యాభర్తలకు స్వల్ప గాయాలు కాగా వెనుక కూర్చున్న కుమార్తెకు తీవ్ర గాయాలు అయ్యాయి. అదే సమయంలో హైదరాబాద్ నుంచి సిరిసిల్ల వెళ్తున్న కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రమాదానికి గురై న ఘటన చూసి చలించిపోయారు. హుటాహుటిన కారు వద్దకు వెళ్లి భద్రతా సిబ్బందితో కలిసి బాధితులని కారులో నుంచి బయటకు తీసిన కేంద్ర మంత్రి బండి సంజయ్ పోలీస్ వాహనంలో ఆసుపత్రికి తరలించి క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని పోలీసులకు కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆదేశించారు.

## మల్లేశం కుటుంబాన్ని పరామర్శించిన వంటేరు ప్రతాప్ రెడ్డి



**జగదేవ్ పూర్ :సెప్టెంబర్ 20**
**,(మీడియా టుడే):**

జగదేవ్ పూర్ మండలం వెంకటా పూర్ బి.జి. గ్రామానికి చెందిన మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు చెక్కల రాజు తండ్రి చెక్కల మల్లేశం ఇటీవల మృతి చెందారు. ఈ సందర్భంగా మాజీ ఎఫ్‌డీసీ చైర్మన్, నియోజకవర్గ ఇన్‌చార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి మల్లేశం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. మల్లేశం ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పరమేశ్వర్, పీఏసీఎస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, మాజీ ఎంపీటీసీ కిరణ్ గౌడ్, నాయకులు, యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## చలపర్తిలో ఘనంగా జన్ను రవిచంద్రిక జన్మదిన వేడుకలు

**నర్సంపేట సెప్టెంబర్ 20**
**(మీడియా టుడే న్యూస్)**




నర్సంపేట నియోజకవర్గం దుగ్గొండి మండలం చలపర్తి కాలనీ మందిరంలో జన్ను శ్రీనివాస్ బాబు--సునీత దంపతుల మూడవ కుమార్తె జన్ను రవిచంద్రిక జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. డాక్టర్ ఎం.ఎస్. రాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు, కుటుంబ సభ్యులు పాల్గొని రవిచంద్రికతో కేక్ కట్ చేయించారు. అనంతరం ఆమెను ఆప్యాయంగా పలకరించి జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రానున్న రోజుల్లో రవిచంద్రిక మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకుంటూ, ఉన్నతంగా ఎదిగి ఇతరులకు ఆదర్శంగా నిలవాలని భగవంతుడిని కోరుకున్నారు. కార్యక్రమంలో పాల్గొన్న సంఘ సభ్యులు చిన్నారికి తమ ఆశీస్సులు అందజేశారు.

## ఆర్ 9 ఎత్తిపోతల పథకం పైపులైను నిర్మాణ పనులు ముమ్మరం



**నడిగూడెం , సెప్టెంబర్ 20(మీడియా టుడే )-:**

సూర్యాపేటజిల్లా ,మునగాల నడిగూడెం మండలాల పరిధిలో సాగర్ ఎడమ ప్రధాన కాలువపై నిర్మించిన, ఆర్ 9ఎత్తిపోతల పథకం, రామాపురం, కృష్ణానగర్, ఈకే పేట, తెల్లబల్లి, కోదండ రామాపురం ,ఆకుపాముల, నరసింహ పురం, ముకుందాపురం , బరాకత్ గూడెం ,మునగాల, ఈకే పేట తండా గ్రామాలకు చెందిన 4500ఎకరాలకు సాగునీరు అందాల్సి ఉండగా,నేటికీ పూర్తిస్థాయిలో నీరు అందని పరిస్థితి ఉన్నది ఆయకట్టు రైతులు ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి,ఇరిగేషన్ శాఖ మంత్రి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని ఆశ్రయించడంతో ప్రత్యేక పైప్లైన్ కోసం 28 కోట్లు మంజూరు చేశారు,, పైపులైను నిర్మాణం కోసం సేకరించిన భూమికి పరిహారము రైతులకు అందజేశారు నిధులు మంజూరు కావడంతో ప్రత్యేక పైపులైను పనులు మెగా ఇంజనీరింగ్ వర్క్స్ వారు,నెల రోజులుగా ముమ్మరంగా సాగుతున్నాయి పైపులుసరిపడా డంపింగ్ చేసి , తుక్కు రాకుండాకోటింగ్ పనులు ముమ్మరంగా,సాగుతున్నాయి పనులు పూర్తయితే నిర్దేశించిన 4,500 ఎకరాల ఆయకట్టుకు నీరు అందుతాయని రైతులు తెలిపారు

## గర్రెపల్లి రోడ్డుపై చెట్ల నరికివేత

**ట్రాక్టర్ సీజ్ పోలీసులకు కార్యదర్శి ఫిర్యాదు**



**మీడియాటుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి సెప్టెంబర్ 20**

సైదాపూర్ మండల కేంద్రంలోని గర్రెపల్లి గ్రామంలో రోడ్డుపై అనుమతి లేకుండా చెట్లు నరికివేసిన ఘటనపై గ్రామపంచాయతీ కార్యదర్శి ఊస కోయిల రాజీవ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. చెట్లను నరికివేసి తరలించేందుకు ఉపయోగించిన ట్రాక్టర్‌ను అధికారులుసీజ్చేశారు. ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. చెట్ల నరికివేతకు సంబంధించిన పూర్తి వివరాలను అధికారులు సేకరిస్తున్నారు. కాగా, కరోనా సమయంలో ఈ రహదారి వెంట ఉన్న చెట్లు ప్రజలకు నీడనిచ్చి ఎంతో ఉపయోగపడ్డాయని గ్రామస్తులు గుర్తుచేశారు. ప్రజలకు ఉపయోగపడే చెట్లను అనుమతులు లేకుండా నరికివేయడం బాధాకరమని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో కారు బీభత్సవం

**రెండు బైకులు ఢీకొన్న కారు**



**మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (సెప్టెంబర్ 20):**

నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలో శనివారం రాత్రి ఒకరు బీభత్సం సృష్టించింది 2 బైకులను ఢీ ఢీకొట్టింది. నాగర్ కర్నూల్ సమీ పంలోని ఉయ్యాలవాడలో ఎదురుగా వస్తున్న మరో కారు ఉండి కొట్టిన ఘటనలో పలువురికి గాయాలు అయ్యాయి మద్యం మత్తులో ఉన్న కార్ డ్రైవర్ స్థానికులు పట్టుకొని పోలీసులకు అప్పగించారు.

## ఎర్రవల్లి శుద్ధీకరణపై ప్రజాజాగృతి పాదయాత్ర

**దళిత ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే ఘటనలను అడ్డుకోవాలి: డాక్టర్ కవ్వంపల్లి**

**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్**
**మీడియా టుడే , సెప్టెంబర్ 20 :**



ఎర్రవల్లి శుద్ధికరణ ఘటనపై ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు దళితుల ఆత్మగౌరవం, హక్కుల పరిరక్షణ కోసం రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర నిర్వహించ నున్నట్లు టీపీసీసీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు. ఆదివారం ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రతినిధులు, జిల్లా అధ్యక్షులు, ముఖ్య నాయకులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన పాదయాత్రకు సంబంధించిన అంశాలను ప్రస్తావించారు. దళితుల పట్ల వివక్ష, అంటరానితనం వంటి సామాజిక దురాచారాలకు వ్యతిరేకంగా ప్రజల్లో చైతన్యం తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. ఉత్తరాది రాష్ట్రాలకే పరిమితమైందని భావించిన అంటరానితనం వంటి ఘటనలు తెలంగాణలోనూ చోటుచేసుకోవడం ఆందోళన కలిగించే విషయమని అన్నారు. ఇలాంటి ఘటనలపై దళితులు, ప్రజాస్వామ్యవాదులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎర్రవల్లి శుద్ధీకరణ ఘటన దళితుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా ఉందని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా చేపట్టనున్న పాదయాత్రలో ప్రతి పల్లె, ప్రతి దళితవాడకు వెళ్లి ఎర్రవల్లి ఘటనను ప్రజలకు వివరించి సామాజిక చైతన్యం కల్పిస్తామని తెలిపారు. పాదయాత్రకు సంబంధించిన పూర్తి కార్యాచరణను త్వరలోనే ప్రకటిస్తామని డాక్టర్ కవ్వంపల్లి వెల్లడించారు. నెలాఖరులోగా ఎస్సీ సెల్ కమిటీలు పూర్తి చేయాలిఈ నెలాఖరులోగా రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, మండలాలు, ఇతర స్థాయిల్లో ఎస్సీ సెల్ కమిటీల ఏర్పాటు ప్రక్రియను పూర్తి చేయాలని డాక్టర్ కవ్వంపల్లి ఆదేశించారు. కమిటీల ఏర్పాటులో ఏవైనా ఇబ్బందులు ఎదురైతే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. కమిటీల ఏర్పాటు విషయంలో నిర్లక్ష్యం చేయవద్దని జిల్లా అధ్యక్షులకు స్పష్టం చేశారు. నిర్ణీత గడువులోగా కమిటీలను ఏర్పాటు చేయని పక్షంలో సంబంధిత జిల్లా అధ్యక్షులను బాధ్యులను చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ములుగులో విత్తన కంపెనీ చేతిలో ఆదివాసీ రైతులకు మొండిచేయి

**12 క్వింటాళ్ల దిగుబడి, క్వింటాకు రూ.12 వేలంటూ నమ్మించి లక్షల్లో మోసం**

**ములుగు( మీడియా టుడే**
**ఏటూరు నాగారాం**



అడవి బిడ్డల అమాయకత్వాన్ని పెట్టుబడిగా చేసుకుని ఓ ప్రైవేట్ విత్తన కంపెనీ లక్షల్లో మోసానికి పాల్పడింది. ఎకరానికి 12 క్వింటాళ్ల దిగుబడి, క్వింటాలుకు రూ. 12 వేలు ఇస్తామంటూ ఆశపెట్టి, పంట చేతికొచ్చాక ముఖం చాటేసిన ఘటన ములుగు జిల్లా ఏటూరు నాగారం మండలంలో వెలుగుచూసింది. ఈ ఘటన గత ఏడాది మే నెలలో జరగ్గా, బాధితులు న్యాయం కోసం ఏడాదిగా తిరుగుతున్నా ఫలితం లేకపోవడంతో తాజాగా ఈ వ్యవహారం బయటకు వచ్చింది.

**శివాపూర్ లోనే మోసానికి తెరలేపిన కంపెనీ.**

ఏటూరు నాగారం మండలం శివాపూర్ గ్రామానికి చెందిన 10 మందికి పైగా ఆదివాసీ రైతులు ఈ మోసంలో బాధితులుగా మిగిలారు. ఖూ =ఎ ాూస్త్రతీవవ ూవవఎం కంపెనీ పేరుతో ఆర్గనైజర్ తోట రాజు, సబ్ ఆర్గనైజర్ మదారి సంపత్ గ్రామంలోకి వచ్చారు. రైతులతో సమావేశాలు నిర్వహించారు. తమ కంపెనీ విత్తనాలు వేస్తే అధిక దిగుబడి వస్తుందని, మార్కెట్లో లేని విధంగా క్వింటాకు రూ. 12 వేల ధర చెల్లిస్తామని హామీ ఇచ్చారు. దీంతో వారి మాటలు నమ్మిన రైతులు అప్పులు చేసి మరీ పంట సాగు చేశారు.

**నమ్మించి నట్టేట ముంచారు.**

రైతులు పంటను కళ్లల్లో పెట్టుకుని కాపాడుకుని చేతికి తెచ్చారు. కానీ కొనుగోలు సమయానికి కంపెనీ తీరు పూర్తిగా మారిపోయింది. దిగుబడి తక్కువ వచ్చిందని, అనుకున్న నాణ్యత లేదని సాకులు చెబుతూ చెప్పిన ధర ఇవ్వకుండా మొండికేసింది. కొంతమంది రైతులకు అసలు డబ్బులే ఇవ్వకుండా తిప్పించుకుంటోంది. ఈ విషయంపై రైతులు ఆర్గనైజర్ తోట రాజును ప్రశ్నిస్తే, సబ్ ఆర్గనైజర్ మదారి సంపత్ దే తప్పు అని, మదారి సంపత్ ను అడిగితే తోట రాజే బాధ్యుడని చెప్పుకుంటూ ఇద్దరూ తప్పించుకుంటున్నారని బాధితులు చెబుతున్నారు.

**మంత్రి సీతక్కను కలిసినా దక్కని న్యాయం:**

తమకు జరిగిన అన్యాయంపై బాధిత రైతులు ఏకంగా జిల్లా మంత్రి సీతక్కను కలిసి వినతిపత్రం అందజేశారు. అయినా నెలలు గడుస్తున్నా ఎలాంటి చర్యలు తీసుకోలేదని, కంపెనీపై కేసు నమోదు చేయలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో విసిగిపోయిన రైతులు తాజాగా పోలీసులకు ఫిర్యాదు చేశారు. తమకు రావాల్సిన బకాయిలు ఇప్పించి, మోసానికి పాల్పడిన ఖూ =ఎ ాూస్త్రతీవవ ూవవఎం కంపెనీ నిర్వాహకులపై, ఆర్గనైజర్లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. గిరిజన ప్రాంతాల్లోని రైతులకు వ్యవసాయంపై సరైన అవగాహన లేకపోవడాన్ని ఆసరాగా చేసుకుని కొన్ని ప్రైవేట్ కంపెనీలు ఇలా మోసాలకు పాల్పడుతున్నాయని, వ్యవసాయ శాఖ అధికారులు ఇలాంటి కంపెనీలపై నిఘా పెట్టి, అమాయక రైతులను ఆదుకోవాల్సిన అవసరం ఉందని స్థానికులు కోరుతున్నారు.

## మహాత్మ జ్యోతిబాపూలే బీసీ గురుకుల బాలుర పాఠశాల/కళాశాలను డిసిసి అధ్యక్షుడు



**మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (సెప్టెంబర్ 20):** నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలోని శ్రీపురం రోడ్డులో గల మహాత్మ జ్యోతిరావు పూలే బీసీ గురుకుల పాఠశాలను కళాశాలలో టీపీసీసీ ఉపాధ్యక్షుడు డిసిసి అధ్యక్షులు అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని వసతులు, అందుతున్న భోజన నాణ్యత, మరియు విద్యార్థుల భద్రతా ప్రమాణాలను పరిశీలించార. స్థానిక ప్రజాప్రతినిధుల తో కలిసి అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ గురుకులాన్ని సందర్శించి ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. ప్రజా ప్రభుత్వం విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పిస్తుందని, ఉపాధ్యాయులు, విద్యార్థులకు అందుబాటులో ఉంటూ విద్యాభివృద్ధికి తోడ్పాటు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.

## వైఎస్‌సిఅ ఏ వినాయక మండపం వద్ద అన్నదాన కార్యక్రమం

**విగ్రదాత గంగాపురం సతీష్ కల్పనలకు శాలువాతో సన్మానం చేసిన కమిటీ సభ్యులు**

**మీడియా టుడే వలిగొండ సెప్టెంబర్ : 20**



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ కేంద్రంలో వై ఎస్ సిఏ ఆధ్వర్యంలో గత 30 సంవత్సరాలుగా వలిగొండ మెయిన్ రోడ్డు వద్ద వినాయక చవితి పండుగ సందర్భంగా వినాయక విగ్రహం ప్రతిష్టంచడం జరుగుతున్నది. ఈ సంవత్సరం వై ఎస్ సి ఏ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించు వినాయక విగ్రహం దాతగా గంగాపురం సతీష్ కల్పన లు వై ఎస్ ఎ యూత్ కు ఇప్పించడం జరిగినది. వారిని వై ఎస్ సి ఏ యూత్ కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు అనంతరం వై ఎస్ సి ఏ ఆధ్వర్యంలో నెలకొల్పిన వినాయక మండపం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో జాల వలి భాష, పల్సం రాజు, కొండూరు అంజయ్య గంగాపురం బుచ్చిబాబు, వెల్లంకి కొండల్, పబ్బు స్వామి, రచ్చ గణేష్, కొండూరు సాయి, పబ్బు వెంకన్న, కొండూరు భాస్కర్, అజాం, బిక్షపతి, పబ్బు దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ముస్కానిపేట గ్రామంలో ముగ్గుల పోటీలు



**ఇల్లంతకుంట మండల రిపోర్టర్: మీడియా టుడే , సెప్టెంబర్ 20**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రజాసేవా ప్రస్థానానికి 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా, ఇల్లంతకుంట మండలం, ముస్కానిపేట గ్రామంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ముగ్గుల పోటీల్లో గెలుపొందిన విజేతలకు, సింగిరెడ్డి పద్మా వీరారెడ్డి (మాజీ ఎంపీటీసీ) బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహిళా మోర్చా అధ్యక్షురాలు మారవేని దివ్య రాజు హాజరు అయ్యారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, సీనియర్ బీజేపీ నాయకులు, వార్డు సభ్యులు ఇట్టి రెడ్డి లక్ష్మారెడ్డి, దాసరి లావణ్య శ్రీనివాస్, సారా రామశంకర్, ఎల్కా రేణుక,నర్సింగ రెడ్డి, భాస్కర్ రెడ్డి జిల్లా సభ్యురాలు కొలనూరు ముత్తవ్వ, మారేవేని శ్రీశైలం, నరిగెం మహేశ్, మారేవేని తిరుపతితో పాటు వివిధ గ్రామ సీనియర్ బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బిరం హర్షవర్ధన్ రెడ్డిని పరామర్శించిన డిసిసి అధ్యక్షులు



**మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (సెప్టెంబర్ 20):** కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ నేత బిరం హర్షవర్ధన్ రెడ్డి పితృ వియోగంతో దుఃఖంలో ఉన్న బీరం హర్షవర్ధన్ రెడ్డిని, కుటుంబ సభ్యులను నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలం సింగోటంలో అచ్చంపేట ఏమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా బీరం లక్ష్మారెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రతి ఆదివారం అంబేద్కర్ స్మరణ

**నేటి యువత మహనీయుల జీవితాలు, వారి ఆశయాలను అనుసరించాలి**

**అంబేద్కర్ అంటే వ్యక్తి కాదు మహోన్నత వ్యక్తి : మాల మహానాడు ఆఫ్ ఇండియా జిల్లా యూత్ అధ్యక్షులు (మాజీ)నర్ర రాజేందర్**



**జగిత్యాల మీడియా టుడే – సెప్టెంబర్ 20..** ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో ప్రతి ఆదివారం అంబేద్కర్ స్మరణలో భాగంగా జరిగిన ఈ కార్యక్రమానికి మాల మహానాడు ఆఫ్ ఇండియా జిల్లా యూత్ అధ్యక్షులు (మాజీ) నర్ర రాజేందర్ ముఖ్య అతిథిగా పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలు, సేవలను స్మరించుకుంటూ జగిత్యాల జిల్లా కేంద్రంలో ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న అంబేద్కర్ స్మరణ కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాల మహానాడు ఆఫ్ ఇండియా జిల్లా యూత్ అధ్యక్షులు (మాజీ ) నర్ర రాజేందర్ మాట్లాడుతూఅంబేద్కర్‌ను స్మరించుకుంటూ ప్రతి ఆదివారం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్ నిర్వాహకులను అభినందించారు. భారత రాజ్యాంగం ద్వారా డాక్టర్ అంబేద్కర్ కల్పించిన హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని అన్నారు. రాజ్యాంగ హక్కులను తెలుసుకొని ప్రజాస్వామ్య పద్ధతుల్లో పోరాడి వాటిని సాధించుకోవాలని సూచించారు. నేటి యువత విలువలు, ఆశయాలకు దూరమై యువత చెడు మార్గాల వైపు వెళ్లడం ఆందోళన కలిగిస్తోందన్నారు. నేటి యువత మహనీయుల జీవితాలు, వారి ఆశయాలను తెలుసుకోవాలని సూచించారు. కుల, మత, రాజకీయాలకు అతీతంగా కొనసాగుతున్న అంబేద్కర్ స్మరణ కార్యక్ర మంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని కోరారు. భారత సమాజంలో నెలకొన్న సామాజిక, మహిళా వివక్షతో పాటు అనేక అసమానతలను రూపుమాపే విధంగా అంబేద్కర్ గొప్ప రాజ్యాంగాన్ని అందించారని తెలిపారు. ఆయన సేవలను ప్రతి ఆదివారం స్మరించుకోవడం అభినందనీయమన్నారు. భారత రాజ్యాంగం ద్వారా డాక్టర్ అంబేద్కర్ కల్పించిన హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని అన్నారు. రాజ్యాంగ హక్కులను తెలుసుకొని ప్రజాస్వామ్య పద్ధతుల్లో పోరాడి వాటిని సాధించుకోవాలని సూచించారు. అదేవిధంగా రాజ్యాంగ నిర్మాత డా.బి. ఆర్.అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే చూస్తూ ఊరుకునేది లేదు అని అంబేద్కర్ అంటే వ్యక్తి కాదు మహోన్నత శక్తి అని ఆ మహనీయున్ని ప్రపంచం మొత్తం గుర్తిస్తున్నా మన దగ్గర మాత్రం ప్రతిరోజు ఏదో ఒక మూల ఏదో ఒక సంఘటన జరుగుతూనే ఉంది. ఇలాంటి సంఘటన పునరావృతం కాకుండా ఉండాలంటే అంబేద్కర్ వాదులు అందరు సంఘటితమై అంబేద్కర్ రచించిన రాజ్యాంగ విలువలను తెలియజేయాలని అన్నారు. ఈ సందర్భంగా చిత్తారి ప్రభాకర్ మాట్లాడుతూదేశానికి అంబేద్కర్ అందించిన సేవలు, సమానత్వం, సామాజిక న్యాయం, సామాజిక సంస్కరణల కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమన్నారు. అంబేద్కర్ ఆలోచనలు, ఆశయాలు భవిష్యత్ తరాలకు స్ఫూర్తిగా నిలవాలనే ఉద్దేశంతో ప్రతి ఆదివారం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు ఆఫ్ ఇండియా జగిత్యాల జిల్లా అధ్యక్షులు చిత్తారి ప్రభాకర్, తెలంగాణ శక్తి ఎడిటర్ అనంతల కాంతారావు, క్రిస్టియన్ సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్షులు ప్రవీణ్ కుమార్, రిటైర్డ్ జగిత్యాల పట్టణ ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి కంటి అంజయ్య, జగిత్యాల జిల్లా మాల మహానాడు ప్రధాన కార్యదర్శి గిద్దె శంకరయ్య, మిన్నేని రవీందర్ రావు, రుద్ర మనోహర్ దాసరి లచ్చయ్య, బొల్లం ప్రభాకర్, వేల్పుల ప్రవీణ్, కండక్టర్ అశోక్, చెనాల్ల సుమన్, రమేష్, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు శ్రీహరి, వెల్దుర్తి రవి, మాల సంఘాల జేఏసీ కన్వీనర్ కదారి రమేష్, నూకల కుమార్, నూకల అశోక్, కారంగుల అభిషేక్, సంకె మహేష్, కుసుమ సాయి కుమార్, జగిత్యాల జిల్లా అంబేద్కర్ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అశ్రునయనాల మధ్య సర్పంచ్ సుజాతకు అంతిమ వీడ్కోలు

**పాడె మోసిన ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి - అంత్యక్రియలకు భారీగా తరలివచ్చిన ప్రజలు**

**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్**
**మీడియా టుడే , సెప్టెంబర్ 20**

కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలంలోని తాడికల్ గ్రామ సర్పంచ్ దుర్గపు సుజాత (40) అంత్యక్రియలు ఆదివారం అశ్రునయనాల మధ్య నిర్వహించారు. గత కొన్ని నెలలుగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న ఆమె కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం మధ్యాహ్నం తుదిశ్వాస విడిచారు .సుజాత మృతి సమాచారం అందుకున్న విషయం తాడికల్ గ్రామం శోకసంద్రమైంది. సర్పంచ్ మృతి విషయం తెలుసుకున్న మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హుటా హుటిన తాడికల్ గ్రామానికి చేరుకుని సుజాత పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు పార్టీ పతాకాన్ని పార్థివదేహంపై ఉంచి నివాళులు అర్పించారు. ఆమె భర్త దుర్గపు తిరుపతిని ఓదార్చారు. అనంతరం నిర్వహించిన అంతిమయాత్రలో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పాల్గొని సుజాత పాడెను మోశారు. వైకుంఠధామంలో నిర్వహించిన అంత్యక్రియల సందర్భంగా ఎమ్మెల్యేతో పాటు నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు కన్నీటితో కడపటి వీడ్కోలు పలికారు. సర్పంచ్‌గా గ్రామ అభివృద్ధికి సుజాత చేసిన సేవలను పలువురు ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఆమె మృతి గ్రామానికి తీరని లోటని పేర్కొన్నారు. సర్పంచ్ సుజాతకు వీడ్కోలు కలిపిన వారిలో పిసిసి సభ్యుడు మాజీ జెడ్పిటిసి బత్తిని శ్రీనివాస్ గౌడ్, తాడికల్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి తిరుపతి గద్దపాక, మెట్ పల్లి ఫ్యాక్స్ చైర్మన్ లు కీసర సంపత్, గోపగోని బసవయ్య గౌడ్, గాజుల మహేష్, ఏఎంసీ వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి, పార్టీ నాయకులు గట్టు తిరుపతి, ఉప్పుగల్ల మల్లారెడ్డి, గొట్టే మధు,జనగాం రాజయ్య,ఆడెపు అజయ్, బండారు రమేష్,పులికృష్ణ, అంతగిరి వినయ్ కుమార్, సమ్మయ్య, పి.సంపత్ తో పాటు వివిధ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచ్లు,పార్టీ అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు,కార్యకర్తలు,ప్రజలు ఉన్నారు.

**మెట్ పల్లిలో...**

శంకరపట్నం మండలం మెట్‌పల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు, ఉప సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు గొట్టే మధు తల్లి కమల ప్రథమ వర్ధంతి



కార్యక్రమానికి ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హాజరయ్యారు. కమల చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ నాయకులు, మాజీ జెడ్పీటీసీ బత్తిని శ్రీనివాస్ గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

**మన్నెంపల్లిలో..**

తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్.ఎల్. గౌడ్ మొదటి మాసిక సంస్మరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పాల్గొన్నారు. ఎస్.ఎల్. గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

## గురుకుల విద్యార్థి భరత్ మృతి ఘటనపై సమగ్ర విచారణ జరిపి

# బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి

**విచారణ పూర్తయ్యే వరకు సస్పెన్షన్ చేయాలి**

**భరత్ కుటుంబానికి రూ.1 కోటి ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలి -జేసీ నేతల డిమాండ్.**

**మీడియా టుడే నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (సెప్టెంబర్ 20):**

గురుకుల విద్యార్థి భరత్ మృతి ఘటన పై సమగ్ర విచారణ జరిపించాలని బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిప్యూటేషన్ పై కాదు విచారణ పూర్తయ్యే వరకు సస్పెండ్ చేయాలని మృతుడు భరత్ కుటుంబానికి ప్రకటించాలని బీసీ, ఎస్సీ, ఎస్టీ, సంఘం జేఏసీ నేతలు డిమాండ్ చేశారు విద్యా రంగానికి పెద్దపీట వేస్తున్నాం అంటున్న రేవంత్ రెడ్డి కోళ్ల షెడ్డ్ ల్లో బీసీ గురుకులాలు. నిర్వహించడం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం బల్మూర్ మండలానికి చెందిన ఎంజేపీటీబీసీ గురుకుల కళాశాల విద్యార్థి భరత్ (16) మృతి ఘటనపై బీసీ ఎస్సై ఎస్టి జేఏసీ మరియు డి.ఎస్.పి జిల్లా కమిటీ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఈ ఘటన నేపథ్యంలో భరత్ కుటుంబ సభ్యులను పరామర్శించిన అనంతరం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఎంజేపీటీబీసీ గురుకుల కళాశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడడం జరిగింది. విద్యార్థులు కొంతమంది సిబ్బంది నుంచి వేధింపులు, దూషణలు ఎదురయ్యేవని తెలియచేశారుఈ సమస్య అత్యంత తీవ్రమైనవైనందున స్వతంత్రంగా, పారదర్శకంగా సమగ్ర విచారణ జరిపి నిజానిజాలను తేల్చాలని బీసీ , ఎస్సీ ఎస్టీ జేఏసీ డ డీస్పీ డిమాండ్ చేస్తున్నాయి. అక్కడే కళాశాలలో ఉన్న ఆర్ సి ఓ అధికారిని కలిసి వివరాలు అడగగా, సంబంధిత ముగ్గురు సిబ్బందిని డిప్యూటేషన్‌పై పంపినట్లు సమాచారం ఇచ్చారని నాయకులు తెలిపారు. అయితే కేవలం డిప్యూటేషన్‌తో సమస్య పరిష్కారం కాదని, విచారణ పూర్తయ్యే వరకు ఆరోపణలు ఎదుర్కొంటున్న సిబ్బందిని సస్పెండ్ చేసి, అవసరమైతే శాఖాపరమైన మరియు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జేఏసీ జిల్లా కన్వీనర్ పెబ్బేటి నిరంజన్ ముదిరాజ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ సంఘం నాగర్ కర్నూల్ జిల్లా కో-ఆర్డినేటర్ సాయి మహారాజ్ మాట్లాడుతూ బీసీ విద్యార్థుల ప్రాణాలకు విలువ లేదా?"అని ప్రశ్నించారు. భరత్ మృతి ఘటనకు సంబంధించిన ఆరోపణలపై నిష్పక్షపాత విచారణ జరిపి, ఎవరి తప్పు ఉన్నా వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలనిప్రభుత్వం వెంటనే ఈ క్రింది డిమాండ్లను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. భరత్ మృతి ఘటనపై స్వతంత్ర ఉన్నతస్థాయి విచారణ కమిటీ ఏర్పాటు చేయాలని,విద్యార్థి చావు కి కారణం అయిన ప్రిన్సిపల్, సిబ్బందిని డిప్యూటేషన్‌కు మాత్రమే పరిమితం చేయకుండా, విచారణ పూర్తయ్యే వరకు సస్పెండ్ చేయాలని .భరత్ కుటుంబానికి రూ.1 కోటి ఎక్స్‌గ్రేషియా ప్రకటించి, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని,భరత్ కుటుంబానికి న్యాయ సహాయం మరియు అవసరమైన ప్రభుత్వ సహాయాన్ని తక్షణమే అందించాలని,ప్రతి గురుకులంలో సీసీటీవీ కెమెరాలు, సురక్షిత వసతి, తాగునీరు, మరుగుదొడ్లు, వైద్య సదుపాయాలు ఉన్నాయా లేదా అనే దానిపై జిల్లా స్థాయిలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలనినాగర్‌కర్నూల్ జిల్లాలోని అన్ని బీసీ హాస్టళ్లు, గురుకులాల భవనాలపై సేఫ్టీ ఆడిట్ నిర్వహించి, ప్రమాదకరంగా ఉన్న భవనాలను వెంటనే ఖాళీ చేయించి ప్రత్యామ్నాయ భవనాల్లోకి విద్యార్థులను తరలించాలి .తెలకపల్లి, నాగర్‌కర్నూల్



ల్లో కోళ్ల షెడ్ లో వున్న గురుకుల కళాశాలల ను వెంటనే సురక్షితమైన ప్రత్యామ్నాయ భవనాల్లోకి మార్చి, శాశ్వత భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని .జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారులు గురుకులాలను స్వయంగా సందర్శించి విద్యార్థులతో నేరుగా మాట్లాడి సమస్యలను తెలుసుకోవాలని. కానీ విద్యార్థి చనిపోయిన జిల్లా కలెక్టర్ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. కళాశాలకు 3 కి మీ దూరం లో ఉండి ఇప్పటి వరకు హాస్టల్ సందర్శించలేదని ప్రశ్నించారు. బీసీ విద్యార్థులకు నాణ్యమైన విద్య, సురక్షితమైన వసతి కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని సాయి మహారాజ్ పేర్కొన్నారు. విద్యార్థి ప్రాణం పోయిన తర్వాత స్పందించడం కాదని,మరో విద్యార్థికి ఇలాంటి పరిస్థితి రాకుండా ముందుగానే వ్యవస్థను సరిదిద్దాలి. భరత్ మృతి ఘటనలో నిజానిజాలు వెలుగులోకి వచ్చి, బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు మా పోరాటం కొనసాగుతుంది." అని సాయి మహారాజ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో:బిసి ఎస్సీ ఎస్టీ జేఏసీ జిల్లా కన్వీనర్ పెబ్బేటి నిరంజన్ ముదిరాజ్, జిల్లా నాయకులు శివ, గోపాల్ నాయక్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఏలుకుర్తిలో ఘనంగా వినాయక నవరాత్రి ఉత్సవాలు

**ప్రత్యేక పూజల్లో పాల్గొన్న నిమ్స్ లైజనింగ్ అధికారి డాక్టర్ మార్త రమేష్**



**పాలడుగుల నాగరాజు,మీడియా టుడే, గీసుకొండ,సెప్టెంబర్ 20**

మండలం లోని ఏలుకుర్తి హవేలి గ్రామంలో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో, వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా నిమ్స్ హాస్పిటల్ లైజనింగ్ అధికారి, హౌసింగ్ సొసైటీ చైర్మన్ డాక్టర్ మార్త రమేష్ తన స్వగ్రామమైన ఏలుకుర్తి హవేలిలోని వినాయక మండపాన్ని సందర్శించి గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా అర్చకులు భాగవతుల ఉమామహేశ్వర శర్మ ఆధ్వర్యంలో గణపతి హోమంతో పాటు శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాదాలు అందజేసి డాక్టర్ మార్త రమేష్‌కు ఆశీర్వచనం అందించారు. విగ్రహ దాత రమేష్‌ను ఉత్సవ కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా డాక్టర్ మార్త రమేష్ మాట్లాడుతూ గ్రామంలో వినాయక నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ఐకమత్యంతో నిర్వహించడం అభినందనీయమన్నారు.విఘ్నేశ్వర స్వామి కృపాకటాక్షాలతో గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. గణపతి నవరాత్రి ఉత్సవాలు గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పడంతో పాటు ప్రజలందరినీ ఐక్యం చేస్తున్నాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పుంద్రు జయపాల్ రెడ్డి, ఉప సర్పంచ్ కమలాకర్,నర్సింగరావు,రాజిరెడ్డి, కైలాసం, మోహన్, అభిషేక్, రవి, విఘ్నేశ్వర ఉత్సవ కమిటీ సభ్యులు వంశీ, రుద్రదేవ్,తుకారాం,రాజు, భాస్కర్, సాయి ప్రణయ్‌తో పాటు గ్రామస్తులు, మహిళలు, యువకులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని గణనాథుని సేవలో తరించారు.

# మోటకొండూరు మండలంలో భారీగా బిఆర్ఎస్ లోకి చేరికలు



**ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు20(మీడియా టుడే:**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గంలోని మోటకొండూరు మండల కేంద్రంలో మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇంచార్జ్ గొంగిడి సునిత మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ మంత్రి, బిఆర్ఎస్ పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీ నుంచి బిఆర్ఎస్ పార్టీలో భారీగా చేరికలు జరిగాయి.హరీష్ రావుకి వంగపల్లిలో మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికి, భారీ బైక్ ర్యాలీతో మోటకొండూరు మండల కేంద్రానికి తరలివచ్చారు. అనంతరం పార్టీ శ్రేణులు నిర్వహించిన ర్యాలీలో హరీష్ రావు పాల్గొని, డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా మోటకొండూరు మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మండల అధ్యక్షులు సిరబోయిన మల్లేష్ యాదవ్, అనంతుల శోభన్ రెడ్డి, మెట్టు పద్మ రెడ్డి తదితరులు సుమారు 2,000 మంది కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గొంగిడి సునిత మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో తన్నీరు హరీష్ రావు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి హరీష్ రావు పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కంచర్ల రామకృష్ణ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు బూడిద బిక్షమయ్య గౌడ్, పైళ్ల శేఖర్ రెడ్డి, చిరుమర్తి లింగయ్య, కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్, మాజీ డిసిసిబి చైర్మన్, టెస్కాబ్ మాజీ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి, నల్గొండ జిల్లా మాజీ జెడ్పీ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి, కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్,మాజీ మదర్ డెయిరీ చైర్మన్ లింగాల శ్రీకర్ రెడ్డి,భువనగిరి పార్లమెంట్ ఇంచార్జ్ క్యామ మల్లేష్ , బిఆర్ఎస్వీ రాష్ట్రఉపాధ్యక్షులు తుంగ బాలు,బిఆర్ఎస్ నాయకులు కల్లూరి రామచంద్ర రెడ్డితో పాటు అన్ని మండలాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా ప్రెస్ క్లబ్ ప్రథమ వార్షికోత్సవం




**ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు20(మీడియా టుడే):**

యాదాద్రి భువనగిరి జిల్లా మోట కొండూర్ మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ కార్యాలయంలో మోటకొండూరు ప్రెస్ క్లబ్ మొదటి వార్షికోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా క్లబ్ సభ్యులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రెస్ క్లబ్ నిరంతరం కృషి చేస్తుందని సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు చామల మహేందర్ రెడ్డి(వార్త), ఉపాధ్యక్షుడు షేక్ ఉస్మాన్ (ప్రజాపక్షం), ప్రధాన కార్యదర్శి గుర్రాల నాగరాజు(జనంసాక్షి), సంయుక్త కార్యదర్శి సుధగాని నవీన్ గౌడ్(మన తెలంగాణ), కోశాధికారి కంది చంద్రకళ రెడ్డి (ప్రజాదర్బార్), సహాయ కార్యదర్శులు కోల పరశురాములు(నేటి వాస్తవాలు), గట్టిగొప్పుల శ్రీనివాస్(నినాదం) తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గౌలిగూడ సెంట్రల్ గురుద్వారా శతాబ్ది వేడుకలు

**ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో వైభవంగా 'విశాల్ దీవాన్' -హాజరైన వేలాది మంది భక్తులు.. అలరించిన గుర్బాణీ కీర్తనలు**

**ఆకట్టుకున్న 'గురు-కా-లంగర్' సమష్టి భోజనాలు**



**మీడియాటుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి సెప్టెంబర్ 20**

హైదరాబాద్,సేవ, విశ్వాసం, మత సామరస్యానికి ప్రతీకగా నిలిచిన గౌలిగూడ సెంట్రల్ గురుద్వారా సాహిబ్ శతాబ్ది (100 ఏళ్ల) వేడుకలు ఆదివారం నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో అట్టహాసంగా జరిగాయి. తెలంగాణతో పాటు దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వేలాది మంది సిక్కులు, ఇతర వర్గాల ప్రజలు తరలివచ్చి గురు గ్రంథ్ సాహిబ్ జీకి ప్రత్యేక ప్రార్థనలు సమర్పించారు.1926లో ఏర్పాటై, నగర చారిత్రక పరిణామాలకు సాక్షిగా నిలిచిన ఈ గురుద్వారా శతాబ్ది ఉత్సవాల సందర్భంగా ప్రబంధక కమిటీ ఆధ్వర్యంలో 'విశాల్ దీవాన్' ఆధ్యాత్మిక సభను నిర్వహించారు. తఖ్త్ సచ్‌ఖండ్ శ్రీ హజూర్ అబ్చల్‌నగర్ సాహిబ్ జథేదార్ సింగ్ సాహిబ్ సంత్ బాబా కుల్వంత్ సింగ్ జీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నాందేడ్‌కు చెందిన సంత్ బాబా బల్విందర్ సింగ్ జీ, ఢిల్లీ సిక్కు గురుద్వారా మేనేజ్‌మెంట్ కమిటీ అధ్యక్షుడు హర్మీత్ సింగ్ కల్కా తదితరులు పాల్గొన్నారు. ప్రముఖ రాగీ జథాలు ఆలపించిన గుర్బాణీ, శబద్ కీర్తనలు భక్తులను భక్తిపారవశ్యంలో ముంచెత్తాయి. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. శాంతి, సమానత్వం, నిస్వార్థ మానవ సేవే నిజమైన దైవత్వమని పేర్కొన్నారు .గురుద్వారా ప్రబంధక కమిటీ అధ్యక్షుడు ఎస్. త్రిలోక్ సింగ్ మాట్లాడుతూ.. ఈ శతాబ్ది ఉత్సవాలు సర్వమత ఐక్యతకు అద్దం పట్టాయని, భవిష్యత్తులోనూ యువతలో సేవాభావాన్ని, మానవీయ విలువలను పెంపొందించేలా ప్రత్యేక కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.

**సమభావం చాటిన 'గురు-కా-లంగర్':**

వేడుకల ముగింపు సందర్భంగా ఏర్పాటు చేసిన సాంప్రదాయ 'గురు-కా-లంగర్' (సామూహిక ఉచిత అన్నదానం) ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కులమతాల భేదం లేకుండా వేలాది మంది ప్రజలు ఒకే పంక్తిలో కూర్చుని భోజనం చేయడం ద్వారా మానవులంతా ఒక్కటేనన్న సిక్కు తత్వాన్ని, సమానత్వ భావాన్ని చాటిచెప్పారు.

# సీఎం నియోజకవర్గంలో ధ్వజమెత్తిన కవిత

**పాంచజన్య సంకల్ప సభ లో పాల్గొన్న కవిత**

**కోస్గి మీడియా టుడే సెప్టెంబర్ 20:**

కొడంగల్ నియోజకవర్గం కోస్గి రేవంత్ రెడ్డి గడ్డపై కల్వకుంట్ల కవిత శంఖారావం కోస్గి 'పాంచజన్య సంకల్ప సభ'లో కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తిన ౧=నా చీఫ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గమైన కొడంగల్ పరిధిలోని కోస్గి జూనియర్ కళాశాల మైదానంలో తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) ఆధ్వర్యంలో నిర్వహించిన 'పాంచజన్య సంకల్ప సభ' అట్టహాసంగా జరిగింది. రాజధాని హైదరాబాద్ నుండి కొడంగల్ కి రాగా కొడంగల్ నుండి కోస్గి వరకు దాదాపు 200 కార్ల భారీ కాన్వాయ్‌తో తరలివచ్చిన పార్టీ అధినేత్రి కల్వకుంట్ల కవితకు నియోజకవర్గ సరిహద్దుల్లోనూ, కోస్గి పట్టణంలోనూ వేలాది మంది ప్రజలు, పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ఈ బహిరంగ సభలో కవిత ప్రసంగిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలపై తీవ్ర నిప్పులు చెరిగారు.సభలో కల్వకుంట్ల కవిత మాట్లాడిన ముఖ్యాంశాలు:నేను ఎవరి బాణాన్ని కాదు. బహుజనుల బాణాన్ని తనపై వస్తున్న రాజకీయ విమర్శలకు కవిత గట్టి కౌంటర్ ఇచ్చారు. నేను ఎవరి చేతిలోనూ బాణాన్ని కాదు తెలంగాణలోని వెనుకబడిన వర్గాల, బహుజనుల హక్కుల కోసం పోరాడే బహుజన బాణాన్ని అని స్పష్టం చేశారు. సభలో తన పాత రోజులను, కుటుంబం ఎదుర్కొన్న పరిస్థితులను గుర్తుచేసుకుంటూ ఆమె కాస్త భావోద్వేగానికి లోనయ్యారు. నేను పిరికిదాన్ని కాదు నాపై పెట్టిన తప్పుడు కేసుల్లో నా సచ్ఛీలతను సుప్రీంకోర్టు సైతం గుర్తించింది అని ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఆరు గ్యారంటీలపై నిలదీత ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఆశలు చూపి అధికారం దక్కించుకుందని, తీరా గద్దెనెక్కిన తర్వాత ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో సీఎం రేవంత్ రెడ్డి పూర్తిగా విఫలమయ్యారని ఎద్దేవా చేశారు. ఆరు గ్యారంటీల్లో కనీసం సగం కూడా ఎందుకు అమలు చేయలేకపోయారో ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.బహుజన తెలంగాణే మనకు కావలసింది కేవలం కొందరికే పరిమితమయ్యే బంగారు తెలంగాణ కాదు.సమాజంలోని అన్ని వర్గాలకు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు సమాన అధికారాలు దక్కే 'బహుజన తెలంగాణ' రావాలి అని కవిత పిలుపునిచ్చారు.ఉచిత విద్య,ఉచిత వైద్యం హామీ:రాబోయే రోజుల్లో తెలంగాణ రక్షణ సేన అధికారంలోకి వస్తే, పేదలందరికీ అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ఉచిత విద్య మరియు కార్పొరేట్ తరహా ఉచిత వైద్యాన్ని అందిస్తామని పార్టీ తరపున కీలక హామీ ఇచ్చారు. వ్యవసాయం, నిరుద్యోగుల



ఉపాధి సమస్యలపై తమ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.పార్టీలో చేరికలు:ఈ సభ వేదికగా బీజేపీ కొడంగల్ ఇన్‌చార్జ్ రాజా ప్రభాకర్ కులకర్ణి తన అనుచరులతో కలిసి తెలంగాణ రక్షణ సేనలో చేరారు. కవిత వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.సీఎం రేవంత్ రెడ్డి సొంత ఇలాఖా నుంచే కాంగ్రెస్ వైఫల్యాలపై తాము పోరాట శంఖారావాన్ని పూరించామని, ఇక్కడి నుంచే రాబోయే రోజుల్లో ప్రజా ఉద్యమాన్ని రాష్ట్రవ్యాప్తంగా ఉధృతం చేస్తామని కవిత హెచ్చరించారు. ఈ సభలో రాష్ట్ర నలుమూలల నుండి, ముఖ్యంగా గజ్వేల్ మరియు లోకల్ నియోజకవర్గాల నుండి భారీ సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, ఉద్యమకారులు పాల్గొన్నారు.

# బెక్కెం నేలబిల్కులో మద్యం వేలం గ్రామ తీర్మానానికి విరుద్ధమా

**మద్యపాన నిషేధానికి సర్పంచ్, వార్డు సభ్యుల తీర్మానం**

**రైతు కమిటీ ఆధ్వర్యంలో వేలం నిర్వహణపై ప్రజాగ్రహం -ప్రజలఅభిప్రాయాలకుప్రాధాన్యమివ్వాలంటున్న స్థానికులు**



**చిన్నంబావి మీడియా టుడే సెప్టెంబర్ 20**

చిన్నంబావి మండల కేంద్రంలోని బెక్కెం నేలబిల్కు గ్రామంలో మద్యం విక్రయాలకు సంబంధించిన వ్యవహారం వివాదాస్పదంగా మారింది. గ్రామ సర్పంచ్, వార్డు సభ్యులు కలిసి గ్రామంలో మద్యపాన నిషేధం అమలు చేయాలని తీర్మానం చేసిన నేపథ్యంలో, రైతు కమిటీ ఆధ్వర్యంలో బెల్ట్‌షాపు వేలం నిర్వహించినట్లు సమాచారం రావడం చర్చనీయాంశంగా మారింది. గ్రామంలో మద్యం విక్రయాల వల్ల ప్రజలు, ముఖ్యంగా కుటుంబాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనే అభిప్రాయంతో గ్రామ సర్పంచ్, వార్డు సభ్యులు మద్యపాన నిషేధానికి అనుకూలంగా తీర్మానం చేసినట్లు స్థానికులు పేర్కొంటున్నారు. గ్రామ ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని తీసుకున్న ఈ నిర్ణయాన్ని అమలు చేయాల్సిన అవసరం ఉందని వారు అంటున్నారు. అయితే మరోవైపు రైతు కమిటీ ఆధ్వర్యంలో బెల్ట్‌షాపు వేలం నిర్వహించేందుకు చర్యలు చేపట్టినట్లు సమాచారం వెలువడటంతో గ్రామంలో భిన్నాభి ,ప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. గ్రామ పాలకవర్గం చేసిన తీర్మానాన్ని పట్టించు కోకుండా వేలం నిర్వహించడం సముచితమా? అంటూ పలువురు గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. తీర్మానానికి విలువ లేదా గ్రామ సర్పంచ్, వార్డు సభ్యులు ఏకగ్రీవంగా లేదా అధికారికంగా చేసిన తీర్మానానికి సంబంధించి తదుపరి చర్యలు ఎలా ఉండాలి, గ్రామంలో మద్యం విక్రయాలకు అనుమతులు, బెల్ట్‌షాపుల నిర్వహణపై ప్రభుత్వ నిబంధనలు ఏమిటి, అనే అంశాలపై కూడా స్పష్టత అవసరమని స్థానికులు కోరుతున్నారు. గ్రామంలో శాంతియుత వాతావరణం, కుటుంబాల సంక్షేమం, యువత భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని సంబంధిత అధికారులు ఈ వ్యవహారంపై దృష్టి సారించాలని గ్రామస్తులు కోరుతున్నారు. సర్పంచ్, వార్డు సభ్యుల తీర్మానం అమలులో ఉందా? రైతు కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించినట్లు చెబుతున్న వేలానికి అధికారిక అనుమతులు ఉన్నాయా? అనే అంశాలపై అధికారులు స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందని వారు పేర్కొంటున్నారు. గ్రామ పాలకవర్గ తీర్మానం ఒకవైపు రైతు కమిటీ చర్యలు మరోవైపు ఉండటంతో బెక్కెం నేలబిల్కులో మద్యం దుకాణం వ్యవహారం ఇప్పుడు హాట్‌టాపిక్‌గా మారింది. అధికారులు స్పందించి వాస్తవ పరిస్థితులను వెల్లడించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# చిరుత సంచారంతో భోరిగాం అప్రమత్తం

**- చిరుత పులి జడ కోసం ఇద్దరును యానిమల్ ట్రాకర్స్ ను ఏర్పాటు చేసిన బిట్ అధికారి కృష్ణ.**

**- వ్యవసాయ కూలీలు గుంపులుగా వెళ్లాలని బిట్ అధికారి కృష్ణ సూచన.**

తానూర్ సెప్టెంబర్ 19
మీడియా టుడే జిల్లా ప్రతినిధి

మండలంలోని భోరిగాం గ్రామ సమీప బాలాజీ గుట్ట వద్ద చిరుతపులి సంచారం కలకలం రేపింది. శనివారం తెల్లవారుజామున హంగిర్గ గ్రామానికి చెందిన లక్ష్మణ్ బాలాజీ ఆలయంలో పూజ చేసేందుకు వెళ్తుండగా గుట్ట ప్రాంతంలో చిరుతపులి కనిపించింది. దీంతో భయాందోళనకు గురైన ఆయన వెంటనే అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న తానూర్ బీట్ అధికారి కృష్ణ సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకున్నారు. అక్కడ చిరుత సంచరించిన ఆనవాళ్లు, పాదముద్రలను పరిశీలించారు. పాదముద్రలను పరిశీలించిన అనంతరం ఆ ప్రాంతంలో సంచరించింది చిరుతపు లేనని అటవీ శాఖ అధికారులు నిర్ధారించారు.భక్తుల భద్రతకు ప్రత్యేక నిఘాప్రస్తుతం గణేశ్ నిమజ్జన కార్యక్రమాల సందర్భంగా తానూర్ నుంచి పాలేజ్ గ్రామం వైపు భక్తులు కాలినడకన రాకపోకలు సాగిస్తున్నారు. బాలాజీ గుట్ట పరిసరాల్లో చిరుత సంచారం నేపథ్యంలో భక్తుల భద్రతకు అటవీ శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టింది. బీట్ అధికారి కృష్ణ ఆధ్వర్యంలో ఇద్దరు యానిమల్ ట్రాకర్స్ సిబ్బందిని బాలాజీ గుట్ట వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. చిరుత కదలికలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ అప్రమత్తంగా ఉంటామని పేర్కొన్నారు. ఒంటరిగా వెళ్లొద్దుచిరుత సంచారం నేపథ్యంలో వ్యవసాయ కూలీలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని బీట్ అధికారి కృష్ణ సూచించారు. పొలాలకు వెళ్లే సమయంలో ఎవరూ ఒంటరిగా వెళ్లకుండా కనీసం నలుగురు, ఐదుగురు కలిసి వెళ్లాలని, చేతిలో కర్రలు ఉంచుకోవాలని సూచించారు. తెల్లవారుజామున, సాయంత్రం వేళల్లో మరింత జాగ్రత్తగా ఉండాలని చెప్పారు.పశువులపై చిరుత దాడి చేసి నష్టం వాటిల్లినా, లేదా మనుషులకు ప్రాణహాని జరిగినా ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఆర్థిక సాయం అందించే



చర్యలు చేపడతామని బీట్ అధికారి కృష్ణ తెలిపారు. గ్రామస్థులు చిరుతను తరిమేందుకు లేదా పట్టుకునేందుకు ప్రయత్నించకుండా వెంటనే అటవీ శాఖకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

# ఘనంగా గణేష్ నిమజ్జనం



**కోదాడ, సెప్టెంబర్ 20 (మీడియా టుడే)-:**
కోదాడ పట్టణంలోని ఎన్ ఆర్ ఎస్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో గత వారం రోజులుగా వినాయక నవరాత్రుల వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యాసంస్థల్లో విద్యార్థుల ఆధ్వర్యంలో ఈ వేడుకలను నిర్వహించారు. ఎన్ ఆర్ ఎస్ స్కూల్, ఎన్ ఆర్ ఎస్ బాయ్స్ క్యాంపస్, ఎన్ ఆర్ ఎస్ గర్ల్స్ క్యాంపస్ లలో వైభవంగా వేడుకలు జరిపారు.వేడుకలలో 7వ రోజైన ఆదివారం పూజలు నిర్వహించి విగ్రహాలను నిమజ్జనానికి తరలించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ ఆట , పాటలతో, వివిధ రకాల డ్యాన్సులతో కోదాడ పట్టణంలో ఊరేగింపు నిర్వహించి విగ్రహాలను నిమజ్జనానికి తరలించారు. ఈ కార్యక్రమాలలో ఎన్ ఆర్ ఎస్ విద్యా సంస్థల చైర్మన్ వడ్డే రాజేష్ చౌదరి, డైరెక్టర్ మనోహర్ రెడ్డి, కరస్పాండెంట్ వేణుగోపాలరావు, ప్రిన్సిపాల్ గంధం వెంకటరమణ (జీ వీ), వైస్ ప్రిన్సిపల్ పీ ఎన్ ఆర్, క్యాంపస్ ఇంచార్జీలు, లెక్చరర్లు, టీచర్లు, విద్యాసంస్థల సిబ్బంది పాల్గొన్నారు.

# నీడ కరవై.. నేలపైనే నిరీక్షణ

**చిన్నంబావి కేజీబీవీ వద్ద షెడ్డు కరువు.. నేలపైనే పిల్లలతో ముచ్చట్లు**

**నీడ కరువై ఎండలోని నిరీక్షణ!**

**ఎంపీ నిధులతో వెయిటింగ్ షెడ్డు నిర్మించాలని పిల్లల తల్లిదండ్రులు**



**చిన్నంబావి మీడియా టుడే సెప్టెంబర్ 20**
చిన్నంబావిమండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)లో విద్యార్థుల తల్లిదండ్రులకు కనీస వసతులు కరు వయ్యాయి. ప్రతి ఆదివారం పిల్లలను చూసేందుకు వచ్చే తల్లిదండ్రులు ఎండలోనే, నేలపైనే కూర్చోవాల్సిన దుస్థితి నెలకొంది. పాఠశాల ఆవరణలో తల్లిదండ్రుల కోసం ప్రత్యేకంగా షెడ్డు లేకపోవడంతో ఖాళీ ప్రదేశాల్లో పిల్లలతో ముచ్చటిస్తున్నారు. ఇంటి నుంచి తీసుకొచ్చిన ఆహారాన్ని పిల్లలకు అందించి అక్కడే కలిసి తింటున్నారు. చెత్తాచెదారం.. దోమల బెడదతో అవస్థలు పడుతున్నారు. తల్లిదండ్రులు కూర్చునే ప్రదేశంలో చెత్తాచెదారం, పిచ్చిమొక్కలు ఉండటంతో పాటు దోమల బెడద ఉందని వారు వాపోతున్నారు. ఎండ, వాన నుంచి రక్షణ లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రేకుల షెడ్డు నిర్మించాలికేజీబీవీ వద్ద తల్లిదండ్రులు, సంరక్షకుల కోసం వెయిటింగ్ షెడ్డు నిర్మించాలని కోరుతున్నారు. కేజీబీవీల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక నిధులు కేటాయించి, ప్రజాప్రతినిధులు నిధులతో షెడ్డు నిర్మాణానికి చొరవ చూపాలని విజ్ఞప్తి చేస్తున్నారు. అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

## అచ్చంపేట పట్టణంలో ఘనంగా గణేష్ నిమజ్జన కార్యక్రమం

**గణేష్ నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే.**



**మీడియా టుడే అచ్చంపేట (సెప్టెంబర్ 20):**
నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణంలో శనివారం నిర్వహించిన గణేష్ నిమజ్జన కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పాల్గొని, గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అచ్చంపేట పట్టణంలో నిర్వహించిన గణేష్ నిమజ్జనం కార్యక్రమంలో పట్టణ పుర ప్రముఖులు విగ్రహ ఏర్పాటు నిర్వాహకులతో కలిసి పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన వివిధ సంస్కృతిక కార్యక్రమాలు , ఎంతో భక్తిశ్రద్ధలతో ఆనందోత్సవం మధ్య ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని తిలకించారు.ఈ సందర్భంగా భక్తులకు, ప్రజలకు గణేష్ నవరాత్రుల శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కార్యకర్తలు ప్రజలు భక్తులు పాల్గొన్నారు.

# హైవేపై కారు దగ్ధం.. డాక్టర్ మృతి





**సూర్యాపేట, సెప్టెంబర్ 20 (మీడియా టుడే):**
సూర్యాపేట మండలం పిల్లలమర్రి గ్రామ పరిధిలోని ఎన్ హెచ్-365 బీబీ హైవేపై ఆదివారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. పిల్లలమర్రి వంతెన వద్ద కారు అదుపుతప్పి వంతెన రైలింగ్‌ను బలంగా ఢీకొట్టడంతో వాహనంలో మంటలు చెలరేగి ఖమ్మం పట్టణానికి చెందిన వైద్యుడు అక్కడికక్కడే మృతి చెందాడు.పోలీసుల వివరాల ప్రకారం.. ఖమ్మం నుంచి హైదరాబాద్ వైపు వెళ్తున్న బ్లాక్ కలర్ వోల్వో కారు (నంబర్ టి జీ 03 టి ఆర్ 7634) ఉదయం సుమారు 7:15 గంటల సమయంలో ప్రమాదానికి గురైంది. మృతుడిని ప్రకాశం జిల్లా కొత్తపట్నానికి చెందిన కసుకుర్తి జగదీష్ (50) గా గుర్తించారు. ఆయన ప్రస్తుతం గత 20 ఏళ్లుగా ఖమ్మం జిల్లాలోని మమత ఆసుపత్రిలో న్యూరో సర్జన్‌గా పనిచేస్తున్నారు. జగదీష్ ఈరోజు ఉదయం సుమారు 6:30 గంటలకు ఖమ్మం నుంచి హైదరాబాద్‌లో నివసిస్తున్న తన భార్య, ఇద్దరు కుమార్తెలను కలుసుకునేందుకు బయలుదేరినట్లు పోలీసులు తెలిపారు.మృతుడి సోదరుడు కసుకుర్తి రమేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్ఐ ఎం. అనిల్ రెడ్డి తెలిపారు.

# అభివృద్ధి పనులతో దేవరకద్ర నియోజకవర్గానికి మహర్దశ

**రాష్ట్ర రోడ్లు,భవనాల శాఖా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

**- రూ.134.98 కోట్లతో మీనుగోనిపల్లిలో నావీ రోడ్డు పనులకు, రూ.40 కోట్లతో ముచ్చింతలలో హై లెవెల్ బ్రిడ్జి పనులకు శంకుస్థాపన**

**- కురుమూర్తి ఘాట్ రోడ్డు పనుల పరిశీలన.- రూ.48 కోట్లతో కౌకుంట్ల, మూసాపేట, మదనాపూర్ మండలాల్లో సమీకృత కార్యాలయ సముదాయాలు**

**- మంత్రి వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి, కలెక్టర్ ఖుష్బూ గుప్తా.**



**మహబూబ్‌నగర్. మీడియా టుడే. ప్రతినిధి. సెప్టెంబర్(20):-**
దేవరకద్ర నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి, ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యంతో అభివృద్ధి పనులు చేపడుతోందని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు .దేవరకద్ర మండలం మీనుగోనిపల్లి గ్రామంలో రోడ్లు, భవనాల శాఖ ఆధ్వర్యంలో రూ.134.98 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న ఎచ్.ఎ.ఎం రోడ్డు అభివృద్ధి పనులకు, కౌకుంట్ల మండలం ముచ్చింతల గ్రామంలో రూ.40 కోట్లతో నిర్మించనున్న హై లెవెల్ బ్రిడ్జి పనులకు రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తాతో కలిసి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం కురుమూర్తి ఘాట్ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేవరకద్ర నియోజకవర్గంలో రహదారులు, ప్రభుత్వ కార్యాలయాలు, వైద్య, విద్యా మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందన్నారు. రూ.48 కోట్లతో మూడు మండల సమీకృత కార్యాలయ సముదాయాలుకౌకుంట్ల, మూసాపేట, మదనాపూర్ మండలాల్లో ఒక్కో మండల సమీకృత కార్యాలయ సముదాయాన్ని రూ.16 కోట్ల చొప్పున మొత్తం రూ.48 కోట్లతో నిర్మించనున్నట్లు మంత్రి తెలిపారు. దసరా సందర్భంగా ఈ పనులకు శంకుస్థాపనలు పూర్తి చేసి, నవంబర్ మొదటి వారంలో నిర్మాణ పనులు ప్రారంభించేలా చర్యలు చేపట్టనున్నట్లు ప్రకటించారు.దేవరకద్ర మున్సిపల్ కార్యాలయం నిర్మాణానికి అవసరమైన స్థలానికి సంబంధించి కూడా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి చెప్పారు. దానికి సంబంధించి ప్రత్యామ్నాయ స్థలం కోసం అవసరమైన ప్రతిపాదనలు పంపాలని కలెక్టర్‌ను కోరారు.కురుమూర్తి ఘాట్ రోడ్డు పనులకు అనుమతులుకురుమూర్తి స్వామి దేవాలయానికి వచ్చే భక్తులకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించేందుకు నిర్మిస్తున్న. ఘాట్ రోడ్డు పనులను వేగంగా పూర్తి చేయడంతో పాటు భక్తుల సౌకర్యార్థం గెస్ట్‌హౌస్‌లను కూడా అందుబాటులోకి తీసుకురానున్నట్లు చెప్పారు.దేవరకద్రకు ప్రత్యేక గుర్తింపు తీసుకురానున్న బ్రహ్మోస్ ప్రాజెక్టుదేవరకద్ర ప్రాంతానికి ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చే బ్రహ్మోస్ క్షిపణి తయారీ యూనిట్ ఏర్పాటు ప్రక్రియ కొనసాగుతోందని మంత్రి తెలిపారు. ఈ ప్రాజెక్టు కోసం భూములు ఇస్తున్న రైతులకు ఎకరాకు రూ.20 లక్షల చొప్పున నష్టపరిహారం అందిస్తున్నట్లు పేర్కొన్నారు. రైతులకు ఎలాంటి నష్టం కలగకుండా అవసరమైన చర్యలు చేపడతామన్నారు.దేవరకద్రలో రూ.100 కోట్లకు పైగా వ్యయంతో 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం, కోర్టు భవనాలు, డిగ్రీ కళాశాల, మదనాపురం వద్ద రూ.6 కోట్లతో హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం తదితర అభివృద్ధి పనులు కొనసాగుతున్నట్లు మంత్రి వివరించారు.25 వేల కోట్లతో పాలమూరు రంగా రెడ్డి ప్రాజెక్ట్ 90 శాతం పనులు పూర్తి చేసినట్లు గత పాలకులు చెప్పడం అబద్ధం అన్నారు.దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి నియోజ కవర్గ అభి వృద్ధిపై ప్రత్యేక శ్రద్ధతో పనిచేస్తున్నారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో దేవరకద్ర నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.తాగునీటినిపొదుపుగా వినియోగించుకోవాలి: మంత్రి వాకిటి శ్రీహరిప్రస్తుతం ఎల్‌నినో ప్రభావంతో నెలకొన్న కరవు పరిస్థితుల దృష్ట్యా తాగునీటిని జాగ్రత్తగా వినియోగించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, క్రీడలు, యువజన స్వసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు.నీటి లభ్యత తగ్గిన నేపథ్యంలో రైతులు ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందని, రైతులను ఆదుకోవడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు. రైతు రుణమాఫీతో పాటు రైతు భరోసా కింద ఎకరాకు రూ.12 వేల చొప్పున ప్రభుత్వం అందిస్తోందన్నారు.కృష్ణా నదిలో నీటి లభ్యత తగ్గిందని, జూరాల నుంచి వచ్చే నీరు రామన్‌పాడు, కోయిల్‌సాగర్, మక్తల్, పాలమూరు, కొల్లాపూర్ ప్రాంతాలకు కీలకమని అన్నారు. రానున్న నెలల్లో తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని రైతులు, ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఒక పంటకు ఇబ్బంది కలగడం బాధాకరమే అయినప్పటికీ, తాగునీటిని కాపాడుకో కపోతే రానున్న ఎనిమిది, తొమ్మిది నెలల్లో మనుషులతో పాటు పశువులు, పక్షులు, ఇతర జంతువులకు కూడా నీటి సమస్య ఏర్పడే ప్రమాదం ఉందన్నారు. నీటి సమస్యపై రాజకీయాలకు తావివ్వకుండా అందరూ సంయమనంతో వ్యవహరించాలని కోరారు.రైతులు బాగుంటేనే సమాజం బాగుంటుందని, రైతులకు అండగా నిలిచేందుకు ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోందన్నారు. పేదల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని, దేవరకద్రలో రోడ్లు, ఇందిరమ్మ ఇళ్లు, కోర్టు భవనాలు, మండల సమీకృత కార్యాలయ సముదాయాల నిర్మాణ పనులు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. పేదలకు సన్నబియ్యం అందిస్తున్నట్లు తెలిపారు. దేవరకద్ర, మక్తల్ నియోజకవర్గాలు అన్నద మ్ముల్లా అభివృద్ధిలో ముందుకు సాగుతున్నాయని మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు.అభివృద్ధి పనులకు మరింత ప్రాధాన్యం: ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి.దేవరకద్ర నియోజక వర్గంలో గత ప్రభుత్వం రహదారుల అభివృద్ధిపై నిర్లక్ష్యం వహించిందని దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి అన్నారు. కురుమూర్తి ఘాట్ రోడ్డు నిర్మాణ పనులు సుమారు రూ.110 కోట్లతో కొనసాగుతున్నట్లు తెలిపారు. మదనాపురం హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణాన్ని రూ.6 కోట్లతో పూర్తి చేసి ప్రారంభించనున్నట్లు చెప్పారు. నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న పనులతో ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, ఎస్.పి. డి. జానకి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, అసిస్టెంట్ కలెక్టర్ (అండర్ ట్రైనీ) సాయి శివాని, దేవరకద్ర మున్సిపల్ చైర్మన్ దమయంతి, ప్రజాప్రతినిధులు, మార్కెట్ కమిటీ చైర్మన్లు, మున్సిపల్ కౌన్సిలర్లు, వివిధ శాఖల అధికారులు, పాల్గొన్నారు.

# కాకులమర్రి లక్ష్మణ్ బాబు ఆధ్వర్యంలో BRSలో ఉద్యమకారుల చేరిక

**TRS మల్లంపల్లి మండల పార్టీ అధ్యక్షుడు పాలేపు శీను ఆధ్వర్యంలో కార్యక్రమం**

**మల్లంపల్లి మండల సాధన సమితి అధ్యక్షులు గోల్కొండ రాజు ఆధ్వర్యంలో పలువురు ఉద్యమకారులు పార్టీలో చేరిక**



**మల్లంపల్లి మండల ప్రతినిధి సెప్టెంబర్ 20( మీడియా టుడే )**
ములుగులోనిBRSపార్టీ కార్యాలయంలో BRS మల్లంపల్లి మండల పార్టీ అధ్యక్షుడు పాలేపు శీను ఆధ్వర్యంలో, కాకులమర్రి లక్ష్మణ్ బాబు సమక్షంలో మల్లంపల్లి మండల సాధన సమితి అధ్యక్షులు గోల్కొండ రాజు ఆధ్వర్యంలోని పలువురు ఉద్యమకారులు BRS పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కాకులమర్రి లక్ష్మణ్ బాబు వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.మల్లంపల్లి మండల సాధన కోసం గతంలో ప్రజలతో కలిసి ఉద్యమించిన ఉద్యమ కారులు, మండలం ఏర్పడిన అనంతరం మల్లంపల్లి అభివృద్ధి కోసం మరోసారి రాజకీయంగా ముందుకు సాగాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు.

**మండల సాధన ఉద్యమం నుంచి అభివృద్ధి పోరాటం**

మల్లంపల్లి మండల సాధన కోసం సంవత్సరాల తరబడి ప్రజలతో కలిసి పోరాటం చేసిన మండల సాధన సమితి అధ్యక్షులు గోల్కొండ రాజు మాట్లాడుతూ.. మండలం సాధించడం తమ ఉద్యమ ప్రస్థానంలో ఒక ముఖ్యమైన ఘట్టమని, అయితే మండలం ఏర్పడినంత మాత్రాన ప్రజల సమస్యలు పూర్తిగా పరిష్కారం కాలేదని అన్నారు.మల్లంపల్లికి అవసరమైన ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ ఆసుపత్రి, 108 అంబులెన్స్, పోలీస్ స్టేషన్, బస్‌స్టాండ్, గ్రంథాలయం, విద్యా సదుపాయాలు, రహదారులు తదితర మౌలిక వసతుల కోసం ప్రజల తరఫున నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.

**డబ్బు పంపిణీ లేకుండా సుమారు 600 ఓట్లు**

స్థానిక ఎన్నికల్లో ఎలాంటి డబ్బు పంపిణీ, ప్రలోభాలకు పాల్పడకుండా ప్రజల మధ్యకు వెళ్లి సుమారు 600 ఓట్లు సాధించామని తెలిపారు. ఆ ఓట్లు తమపై ప్రజలు ఉంచిన నమ్మకానికి ప్రతీకగా భావిస్తున్నామని పేర్కొన్నారు. “డబ్బుతో వచ్చిన ఓటు ఒకరోజు ఉంటుంది.. నమ్మకంతో వచ్చిన ఓటు తరతరాలు ఉంటుంది” అని అన్నారు.

**మేరుగు రాజుకు తెలంగాణ ఉద్యమ నేపథ్యం**

ఈ కార్యక్రమంలో పాల్గొన్న మేరుగు రాజుకు తెలంగాణ ఉద్యమం, విద్యార్థి ఉద్యమం, ప్రజాసంఘాల నేపథ్యం ఉంది. గతంలో ఇండియన్ లెజెండ్స్ యూత్ అధ్యక్షుడిగా పనిచేసిన ఆయన, తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సమయంలో ఉస్మానియా యూనివర్సిటీ వేదికగా తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషిస్తూ విప్లవ ఉద్యమ సహచరుడిగా పనిచేశారు.అలాగే ఆదివాసీ హక్కులు, బడుగు బలహీన వర్గాల హక్కులు, సామాజిక న్యాయం కోసం జరిగిన వివిధ ప్రజా ఉద్యమాల్లో భాగస్వామిగా పనిచేసిన అనుభవం తనకు ఉందని మేరుగు రాజు తెలిపారు. ఉద్యమ స్ఫూర్తితో ప్రజా సమస్యల పరిష్కారం కోసం రాజకీయ వేదిక ద్వారా కూడా తన వంతు కృషి చేస్తానని అన్నారు.

**మల్లంపల్లి అభివృద్ధిపై మరో పోరాటం**

“మండలం సాధించడం ఒక లక్ష్యం.. మండలం అభివృద్ధి చెందేలా చేయడం మరో లక్ష్యం” అనే సంకల్పంతో ముందుకు సాగుతున్నామని ఉద్యమ కారులు తెలిపారు.మల్లంపల్లి మండలానికి అవసరమైన మౌలిక వసతుల సాధన కోసం ప్రజలను కలుపుకొని ముందుకు సాగుతామని, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.“ మండలం కోసం పోరాడాం.. అభివృద్ధి కోసం మరోసారి పోరాడతాం.. మల్లంపల్లి కోసం మా ప్రయాణం కొనసాగుతుంది” అని వారు స్పష్టం చేశార .కార్యక్రమంలో పాల్గొన్నవారుఈ కార్యక్రమంలో ఒన్నాల మహేష్, బత్తిని అజయ్, ముడెడ్ల నవీన్, గోల్కొండ మహేందర్, పల్లెబోయిన అరవింద్, రుత్విక్, ఎం.డి. అఫ్సర్, కూరాకుల వంశీ, కార్తిక్, గుండ కర్ణాకర్, గాజు అజయ్, ఎస్.కె. పాషా పాల్గొన్నారు.వీరితో పాటు శ్రీనగర్ సర్పంచ్ ఆకుల మల్లేష్, మాజీ ఎంపీటీసీ మాచర్ల ప్రభాకర్, మొర్రి రాజుయాదవ్, నారోజు హరినాథ్, శ్రీనివాస్ రెడ్డి, మహమ్మద్ జాని, మహమ్మద్ చోటు, మహమ్మద్ పాషా, బక్కి శ్రీను, నాయకుల ప్రభాకర్, తూర్పాటి మధు, సుధాకర్ రెడ్డి, రాయల్ రవి, సతీష్, సంపత్, గోవింద నాయక్, గోపాలరెడ్డి, వినయ్ కుమార్, ఏటూరునాగారం సర్పంచ్ శ్రీలత, జంగాలపల్లి సర్పంచ్ మోహన్, భూక్యా మురళి, బుల్లెట్ ఓదెలు తదితరులు పాల్గొన్నారు.

# ఫాంహౌస్ భూములపై ఇంత హడావుడి ఎందుకు?

## రైతుల గోడు పట్టదా?

**మల్లంపల్లి ప్రతినిధి సెప్టెంబర్ 20 (మీడియా టుడే)**
ఎర్రవల్లి ఫాంహౌస్ పరిసరాల్లోని భూములపై జరుగుతున్న సర్వే, విచారణ అంశంపై కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు దృష్టి సారించడంపై బీఆర్ఎస్ నేత ఎండీ జానీ ప్రశ్నలు సంధించారు. ఒకరి భూములపై ఆరోపణలు ఉంటే చట్టబద్ధమైన సంస్థలు నిబంధనల ప్రకారం విచారణ చేపట్టాలని, ప్రజాప్రతినిధులు మాత్రం తెలంగాణ రైతులు ఎదుర్కొంటున్న విద్యుత్, సాగునీరు, ఎరువులు, పెట్టుబడి భారం, పంటలకు గిట్టుబాటు ధర వంటి సమస్యలపై దృష్టి పెట్టాలని అన్నారు. రైతుల పొలాల్లోకి వెళ్లి వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి కృషి చేయాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉందన్నారు. ఎవరిపైనైనా అక్రమ భూములు, ఆస్తులకు సంబంధించిన ఆరోపణలు ఉంటే పార్టీలకు అతీతంగా ఒకే చట్టపరమైన ప్రమాణాలతో పారదర్శక విచారణ జరగాలని కోరారు. కేసీఆర్ భూములపై విచారణ కోరుతున్న కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులపై కూడా ఏవైనా ఆరోపణలు ఉంటే వాటిపైనా చట్టబద్ధంగా విచారణ జరిపించేందుకు సిద్ధంగా ఉన్నారా? అని జానీ ప్రశ్నించారు. రాజకీయ ఆరోపణల కంటే రైతుల సమస్యలు, ప్రజా సమస్యల



పరిష్కారానికే ప్రాధాన్యత ఇవ్వాలని, “ఫాంహౌస్ భూములపై దృష్టి పెట్టే సమయం ఉంది.. రైతుల పొలాల్లోకి వెళ్లేందుకు సమయం లేదా?” అని కాంగ్రెస్ ప్రజాప్రతి నిధులను ప్రశ్నించారు.

# జామ్ ప్రీమియర్ లీగ్ ఆధ్వర్యంలో చిన్నారుల క్రీడా పోటీలు

**మట్టి గణపతిని పూజిద్దాం - పర్యావరణాన్ని కాపాడుదాం**



**నిర్మల్ జిల్లా:సారంగాపూర్ మీడియా టుడే సెప్టెంబర్ 20**
జామ్ ప్రీమియర్ లీగ్, గ్రామ విలేజ్ డెవలప్‌మెంట్ కమిటీ (ఎణజ) ఆధ్వర్యంలో పట్టాభి రామ క్రికెట్ గ్రౌండ్‌లో చిన్నారులకు వివిధ క్రీడా పోటీలు నిర్వహించారు. పోటీల్లో చిన్నారులు ఉత్సాహంగా పాల్గొనగా, విజేతలకు బహుమతులు అందజేశారు. పిల్లల్లో క్రీడా స్ఫూర్తితో పాటు ప్రతిభను ప్రోత్సహించేందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని పలువురు అన్నారు.జామ్ ప్రీమియర్ లీగ్ సభ్యుల ఆధ్వర్యంలో ఇప్పటికే కర్షలగుట్ట దుర్గామాత ఆలయం వద్ద మట్టి గణపతిని ప్రతిష్ఠించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి గణపతులను పూజించాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పర్యావరణాన్ని కాపాడాలని సూచించారు. గణపతి లడ్డూ ప్రసాదానికి వేలం పాట నిర్వహించారు.కార్యక్రమంలో గ్రామ ఎణజ సభ్యులు, సర్పంచ్ కరిపే రవళి విలాస్, అధ్యక్షులు గడ్డల రాజు, వార్డు సభ్యులు, జామ్ ప్రీమియర్ లీగ్ సభ్యులు, గ్రామస్థులు, చిన్నారులు పాల్గొన్నారు.

# నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా గండీడ్ మండల యువకుల రక్తదాన శిబిరం




**మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 20 (మీడియా టుడే):**
మహబూబ్ నగర్ జిల్లా, గండీడ్ మండలంలోని చిన్నవార్వాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భారతీయ జనతా పార్టీ గండీడ్ మండల శాఖ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని మండల యువకులు ఆదివారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వనపర్తి జిల్లా ఇంచార్జ్ గిరి ముని శ్రీనివాస్ మాట్లాడుతూ..ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో ముందంజలో ఉందని, వారి అడుగుజాడల్లో నడుస్తూ ప్రజలకు సేవ చేయడమే బీజేపీ లక్ష్యమని అన్నారు. రక్తదానం వంటి పవిత్రమైన సేవా కార్యక్రమాల ద్వారా ఎంతోమంది ప్రాణాలను కాపాడగలమని పిలుపునిచ్చారు. అనంతరం రక్తదానం చేసిన దాతలకుప్రశంసా పత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు మల్కయ్య, రాజు, మండల ఉపాధ్యక్షులువెంకటేష్,ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులురఘు, మండల కార్యదర్శి నరేష్, కోశాధికారి శ్రీనివాస్, మాజీ మండల ఓబీసీ మోర్చా అధ్యక్షులు బాలయ్య, మండల సోషల్ మీడియా ఇంచార్జ్ వనపల్లి నవీన్, గ్రామ బూత్ అధ్యక్షులు సన్యం రాజు మరియు మండల బీజేపీ యువ నాయకులు పవన్, కృష్ణ, శ్రీనివాస్, మోహన్, కృష్ణ శివ, నరేష్, కురుమయ్య,చెన్నకేశవులు, శ్రీకాంత్, హనుమంతు, గణేష్, బీజేపీనాయకులు, కార్యకర్తలు, గ్రామ యువత, గ్రామ ప్రజలుతదితరులుపాల్గొన్నారు.

# గీసుకొండలో ఘనంగా కుంకుమార్చన

**- వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో భక్తిశ్రద్ధలతో పూజలు..**

**- మహిళల ప్రత్యేక భాగస్వామ్యం**




**పాలడుగుల నాగరాజు,మీడియా టుడే, గీసుకొండ, సెప్టెంబర్ 20,**
మండల కేంద్రంలోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో ఆదివారం కుంకుమార్చన పూజను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కుటుంబ సౌభాగ్యం, పిల్లాపాపల క్షేమాన్ని ఆకాంక్షిస్తూ గ్రామ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. బెజ్జంకి బిక్షపతి దైవజ్ఞ, బెజ్జంకి లక్ష్మీకాంత్ ఆచార్యుల ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం సర్పంచ్ వీరగోని రాజకుమార్ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ చేపట్టగా గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు.ఈ కార్యక్రమంలో దేవాలయ అధ్యక్షుడు తాటికొండ నరేందర్,కర్ణకంటి గణేష్, జైనూజు కనకాచారి, కర్ణకంటి సత్యనారాయణ, కర్ణకంటి బ్రహ్మాచారి, శివప్రసాద్‌తో పాటు శ్రీ లక్ష్మీ గణపతి యూత్ సభ్యులు కర్ణకంటి కోటిలింగాచారి, కోదండాచారి, వంశీ,నాగరాజు, అఖిల్, ఈశ్వర్, గట్ల సాయి, పొగాకు దీపక్, యశ్వంత్ రామ్ పాల్గొన్నారు.

# దానం నాగేందర్‌పై హైకోర్టు అనర్హత వేటు

# ప్రజాస్వామ్యానికి, రాజ్యాంగానికి న్యాయం గెలిచింది

**- ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ- రాజ్యాంగంలోని పదో షెడ్యూల్‌ను కఠినంగా అమలు చేయాలి**

**- ఆప్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ మిస్ హేమా సుదర్శన్ జిల్లోజు**




**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, సెప్టెంబర్ 20:** పార్టీ ఫిరాయింపులపై స్పీకర్ ఇచ్చిన ఉత్తర్వులను హైకోర్టు కొట్టివేయడం కీలక పరిణామం.మిగిలిన పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలపై కూడా తక్షణ చర్యలు తీసుకోవాలి అని ఆప్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ మిస్ హేమా సుదర్శన్ జిల్లోజు అన్నారు.ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ పార్టీ ఫిరాయింపు వ్యవహారంలో తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పును ఆప్ తెలంగాణ స్వాగతిస్తుందని ఆప్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు హేమా సుదర్శన్ జిల్లోజు తెలిపారు. బీఆర్ఎస్ తరఫున ఎమ్మెల్యేగా గెలిచిన దానం నాగేందర్ అనంతరం కాంగ్రెస్‌లో చేరడమే కాకుండా, 2024 లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బీఫామ్‌పై సికింద్రాబాద్ లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేసిన అంశాన్ని హైకోర్టు పరిగణనలోకి తీసుకుని, 2024 ఏప్రిల్ 23 నుంచే ఆయన ఎమ్మెల్యేగా అనర్హుడని ప్రకటించింది. అలాగే ఆయన పార్టీ మారలేదంటూ స్పీకర్ ఇచ్చిన ఉత్తర్వులను హైకోర్టు కొట్టివేసింది. ఖైరతాబాద్ అసెంబ్లీ స్థానం ఖాళీగా ఉన్నట్లు నోటిఫై చేసే విధంగా తీర్పు ప్రతిని ఎన్నికల సంఘానికి, అసెంబ్లీ స్పీకర్‌కు పంపాలని కూడా ఆదేశించింది. "న్యాయం గెలిచింది. రాజ్యాంగం గెలిచింది. పార్టీ ఫిరాయింపులపై ప్రజల్లో ఉన్న అనుమానాలకు ఈ తీర్పు ఒక ముఖ్యమైన రాజ్యాంగపరమైన సందేశం" అని ఆమె పేర్కొన్నారు. మిగిలిన ఎమ్మెల్యేలపై కూడా చర్యలు తీసుకోవాలి. దానం నాగేందర్‌తో పాటు బీఆర్ఎస్ టికెట్‌పై గెలిచి కాంగ్రెస్‌లో చేరినట్లు అనర్హత పిటిషన్లు ఎదుర్కొన్న ఎమ్మెల్యేలు(1): కడియం శ్రీహరి – – స్టేషన్ ఘన్‌పూర్(2): పోచారం శ్రీనివాస్ రెడ్డి – బాన్సువాడ(3): తెల్లం వెంకట్రావు -- భద్రాచలం(4): డాక్టర్ సంజయ్ కుమార్ – జగిత్యాల(5): అరికెపూడి గాంధీ -- శేరిలింగం పల్లి(6): టి. ప్రకాశ్ గౌడ్ – రాజేంద్రనగర్(7): బండ్ల కృష్ణమోహన్ రెడ్డి -- గద్వాల్(8): కాలే యాదయ్య – చేవెళ్ల(9): గూడెం మహిపాల్ రెడ్డి -- పటాన్‌చెరు.పేర్లు నమోద య్యాయి.వీరిలో గూడెం మహిపాల్‌రెడ్డి తిరిగి బీఆర్ఎస్‌లోకి వచ్చిన నేపథ్యంలో ఆయనను మినహాయించి మిగిలిన తొమ్మిది మందిపై చర్యలు కోరుతూ బీఆర్ఎస్ తరఫున హైకోర్టులో పిటిషన్లు దాఖలైనట్లు నివేదికలు పేర్కొంటున్నాయి. "ఒక ఎమ్మెల్యే విషయంలో హైకోర్టు స్పీకర్ ఉత్తర్వులను రద్దు చేసి అనర్హతను ప్రకటించిన నేపథ్యంలో, మిగిలిన పార్టీ ఫిరాయింపు కేసులను కూడా పారదర్శకంగా, రాజ్యాంగ నిబం ధనలకు అనుగుణంగా త్వరి తగతిన పరిష్కరించాలి. ప్రజలు ఎన్నుకున్న ప్రతినిధులు పార్టీ మారితే రాజ్యాంగంలోని పదో షెడ్యూల్‌ను గౌరవించాల్సిందే" అని ఆప్ తెలంగాణ డిమాండ్ చేస్తోంది.ఆప్ తెలంగాణ డిమాండ్లు:మిగిలిన పార్టీ ఫిరా యింపు ఎమ్మెల్యేల కేసులను తక్షణమే పరిష్కరించాలి. రాజ్యాంగంలోని పదో షెడ్యూల్‌ను కఠినంగా అమలు చేయాలి. పార్టీ ఫిరాయింపుల విషయంలో ప్రజలకు పూర్తి పారదర్శకత కల్పించాలి. ప్రజల తీర్పును గౌరవించే విధంగా ఎమ్మెల్యేలపై నిర్ణయాలు తీసుకోవాలి. పార్టీ ఫిరాయింపుల వల్ల ఏర్పడే రాజకీయ అస్థిరతకు అడ్డుకట్ట వేయాలి. "పార్టీ ఫిరాయింపులకు రాజకీయ లాభాల కోసం ప్రోత్సాహం ఇవ్వకుండా, రాజ్యాంగ విలువలు మరియు ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానికీ, శాసనసభకీ ఉంది. ఈ విషయంలో ఆప్ తెలంగాణ ప్రజల తరఫున నిరంతరం ప్రశ్నిస్తూనే ఉంటుంది" అని ఆమె స్పష్టం చేశారు.

# నేటి నుండి ఆమరణ నిరాహార దీక్షకు అక్కెం నాగరాజు సిద్ధం!

**సెప్టెంబర్ 21 నుంచి దీక్ష - అనంతారం బిక్కవాగు బ్రిడ్జి నిర్మాణమే డిమాండ్**

**రోడ్లు వద్దు... ఓట్లు ముద్దు**

**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మీడియా టుడే , సెప్టెంబర్ 20**



ఇల్లంతకుంట మండల కేంద్రానికి అనుకొనివున్న అనంతారం బిక్కవాగుపై బ్రిడ్జి నిర్మాణం ఏండ్లు గడుస్తున్నా పూర్తి కాకపోవడంపై అక్కెం నాగరాజు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణను ప్రశ్నించారు. గతంలో 'ఎమ్మెల్యే ఆన్ వీల్స్' కార్యక్రమంలో భాగంగా గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ఇచ్చిన హామీ నెల రోజుల గడువు ఇప్పటికే ముగిసినా పనులు పూర్తి కాలేదని ఆరోపించారు. "ఓట్లు ముద్దు.. రోడ్లు వద్దా?" అంటూ ఎమ్మెల్యేను ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో ప్రజలు, వారి ఓట్లు గుర్తుకొస్తాయని..సమస్యలు పరిష్కరించాల్సిన సమయంలో మాత్రం పట్టించుకోవడం లేదని విమర్శించారు. అనంతారం బ్రిడ్జి సమస్యపై ఎమ్మెల్యే తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు. అలాగే అనంతారం – రహీంఖాన్‌పేట రోడ్డు అధ్వానంగా మారడంతో మోడల్ స్కూల్ విద్యార్థులు, రైతులు, గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. బ్రిడ్జికి ఇరువైపులా ప్రమాదకర పరిస్థితులు ఉన్నాయని పేర్కొన్నారు. ఇప్పటికే ఇచ్చిన నెల రోజుల గడువు ముగిసిన నేపథ్యంలో సెప్టెంబర్ 21 నుంచి తానే ఆమరణ నిరాహార దీక్షకు దిగుతానని అక్కెం నాగరాజు స్పష్టం చేశారు. బ్రిడ్జి నిర్మాణం పూర్తయ్యే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని తెలిపారు.

# ఇందిరమ్మ ఇళ్లతో పేదల సొంతింటి కల సాకారం

**- ఎమ్మెల్యే కాలే యాదయ్య - ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన ఎమ్మెల్యే కాలే యాదయ్య**





**చేవెళ్ల, సెప్టెంబర్ 20(మీడియా టుడే):**
సొంతింటి కలను సాకారం చేసేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. చేవెళ్ల మండలం తలారం గుద్దాగు గ్రామంలో గూడెం అమృత--గోపాల్ నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటిని ఆదివారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇంట్లో ప్రత్యేక పూజలు నిర్వహించి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేద కుటుంబాలకు సొంత గూడు కల్పించడమే ప్రభుత్వ ఉద్దేశమన్నారు. అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. సొంత ఇల్లు ప్రతి కుటుంబానికి జీవితంలో ఎంతో ఆనందకరమైన విషయమని, కొత్త ఇంట్లో అమృత--గోపాల్ కుటుంబం సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రాధాన్యమని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, మౌలిక వసతుల కల్పనకు నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మీ ప్రసన్న శేఖర్, గ్రామ ఉపసర్పంచ్ నవాజ్, మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, మండల అధ్యక్షుడు గిరిధర్ రెడ్డి, ముడిమ్యాల పిఏసిఎస్ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి, సర్పంచులు లొంక శ్రీనివాస్ గౌడ్, పామెన రాములు, మహిపాల్ రెడ్డి, జిల్లా కార్యదర్శి మాణిక్యం, రామ్ రెడ్డి, జనార్ధన్, పడాల ప్రభాకర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కమిషనర్ ఆదేశాలకే దిక్కులేదు

**పలుసార్లు కలిసినా కదలని ఫైల్! - పోలీస్ బాస్ ఉత్తర్వులనే బేఖాతరు చేసిన 4వటౌన్**

**ఎస్హెచ్ఓ -బాధితురాలు -సుదీర్ఘ న్యాయపోరాటం**

**నిజామాబాదు సెప్టెంబర్ 20 (మీడియా టుడే ప్రతినిధి)**
:ఉన్నతాధికారుల ఉత్తర్వులను క్షేత్రస్థాయి పోలీస్ అధికారులు ఏ విధంగా తుంగలో తొక్కుతున్నారో చెప్పడానికి నిజామాబాద్‌లో జరుగుతున్న ఈ ఘటనే నిదర్శనం. స్వయంగా నగర పోలీస్ కమిషనర్ (జూ) ఒక వివాదానికి సంబంధించి వెంటనే కేసు నమోదు చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినప్పటికీ, సదరు 4వ స్టేషన్ హౌస్ సర్ అధికారి ఇప్పటివరకు ఎఫ్ఐఆర్ నమోదు చేయకపోవడం తీవ్ర సంచలనంగా మారిందికమిషనర్‌ను పలుసార్లు కలిసినా స్పందన శూన్యం:బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం.. తనకు జరిగిన అన్యాయంపై స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినప్పటికీ అక్కడి పోలీసులు కేసు నమోదు చేయకుండా నిర్లక్ష్యం వహించారు. దీంతో బాధితుడు ఏకంగా నాలుగు సార్లు పోలీస్ కమిషనర్‌ను వ్యక్తిగతంగా కలిసి తన గోడు వెళ్లబోసుకున్నారు. బాధితురాలుపరిస్థితిని చూసి చలించిన కమిషనర్, వెంటనే సదరు స్టేషన్ పరిధిలోని ఎస్ ఎచ్ ఓ కి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టాలని ప్రతిసారీ ఆదేశించారు. అయితే, కమిషనర్ ఆఫీస్ నుండి స్వయంగా ఆదేశాలు వెళ్లినా.. సదరు ఎస్ఎచ్ఓమాత్రం కమిషనర్ ఆర్డర్లను సైతం బేఖాతరు చేస్తూ రకరకాల కొర్రీలతో కాలయాపన చేస్తుండడం పోలీస్ శాఖలోనే తీవ్ర చర్చనీయాంశంగా మారింది .ఆర్టీఐ అప్పీళ్లు, అథారిటీకి పిటిషన్లు దాఖలు:ఈ వ్యవహారంలో పారదర్శకత కోసం బాధితుడు సమాచార హక్కు చట్టం ద్వారా దరఖాస్తు చేసుకోగా, పోలీస్ శాఖ నుండి మొదట అరకొర సమాధానం వచ్చింది. దీనిపై వెనక్కి తగ్గని బాధితుడు ఇప్పటికే ఆర్టీఐ మొదటి అప్పీల్ కూడా దాఖలు చేశారు. అంతటితో ఆగకుండా, పోలీస్ అధికారుల విధివిస్మర ణపై పోలీస్ కంప్లైంట్స్ అథారిటీ కి కూడా రాతపూర్వకంగా పిటిషన్ సమర్పించారు. ఉన్నతాధి కారుల ఆదేశాల కాపీలు, ఆర్ టీ ఐ అప్పీళ్లు, అథారిటీ పిటిషన్లు అన్నీ చేతిలో ఉన్నా.. క్షేత్రస్థాయిలో ఎఫ్ఐఆర్ నమోదు కాకపోవడం సామాన్యుడికి చట్టంపై నమ్మకం పోయేలా చేస్తోందని బాధితుడు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.న్యాయస్థానం వైపు బాధితురాలు




అడుగులు:దేశంలో అమల్లోకి వచ్చిన నూతన నేర చట్టం భారతీయ నాగరిక్ సురక్షా సంహ, 2023 ప్రకారం.. కాగ్నిజబుల్ నేరం జరిగినట్లు సమాచారం వస్తే వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేయడం పోలీసుల ప్రాథమిక విధి. పైగా ఉన్నతాధికారి ఉత్తర్వులను ఉద్దేశ పూర్వకంగా తిరస్కరించడం తీవ్రమైన విధివి స్మరణ కిందికే వస్తుంది.పోలీస్ వ్యవస్థలోని అన్ని స్థాయిల్లో న్యాయం కోసం ప్రయత్నించి విసిగిపోయిన బాధితుడు.. తాను సేకరించిన అన్ని బలమైన ఆధారాలతో (4 సార్లు సీపీని కలిసిన వివరాలు, ఆర్టీఐ అప్పీల్, అథారిటీ పిటిషన్ రశీదులు) త్వరలోనే జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కోర్టు , హైకోర్టును ఆశ్రం యించి న్యాయపోరాటం చేయనున్నట్లు ప్రకటించారు. ఉన్నతాధికారుల ఆదేశాలకే విలువ లేకపోతే ఇక సామాన్య ప్రజలకు రక్షణ ఎక్కడ ఉంటుందని బాధితురాలు ప్రశ్నిస్తున్నారు.

# ఆలేరులో ఘనంగా వినాయక నిమజ్జన శోభాయాత్ర



**ఆలేరు ఆర్సీ,సెప్టెంబరు 20(మీడియా టుడే):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలోని పోచమ్మ తల్లి దేవాలయం వద్ద కొలువైన శ్రీ సిద్ధి వినాయక స్వామివారి నిమజ్జన శోభాయాత్రను శ్రీ భగత్ సింగ్ యూత్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. డప్పు చప్పుళ్లు, గణపతి బప్పా మోరియా నినాదాలతో పట్టణ పురవీధులు మార్మోగాయి. యూత్ సభ్యులు, భక్తులు ఉత్సాహంగా పాల్గొని శోభాయాత్రను నిర్వహించారు.పట్టణంలోని ప్రధాన వీధుల గుండా సాగిన శోభాయాత్ర భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. యువత పెద్ద సంఖ్యలో పాల్గొని నృత్యాలు చేస్తూ సందడి చేశారు. అనంతరం గణనాథుడి విగ్రహాన్ని నిమజ్జనానికి తరలించారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు బోట్ల విశ్వేశ్వర్, సబ్బన్ సుభాష్, పాశీకంటి శ్రీనివాస్, బండ శ్రీనివాస్, దయ్యాల సిద్ధులు, గాడిపెల్లి కృష్ణమూర్తి, నరసింహులు, శీల వెంకటేష్, పిడిశెట్టి తిరుపతి, ఆడెపు రాములు, సబ్బన్ లక్ష్మీనారాయణ, శ్రీధర్, కుడికాల భాను ప్రసాద్, బండ అశ్వత్, సబ్బన్ నవీన్, సునీల్, శీల కార్తీక్, పాశీకంటి రోహన్ కుమార్, కుడికాల రాకేష్, సబ్బన్ గణవర్ధన్, ఆడెపు భరత్, బండ మనోజ్, నితిన్, శీల అఖిల్, పాశీకంటి దీక్షిత్, సబ్బన్ సాయి రిషబ్, ఆడెపు సంధ్య, శ్వేత, కుడికాల నందిని, ఆడెపు శ్వేత, నందిని, సబ్బన్ చిన్మయి తన్వి, దయ్యాల చైత్ర, శీల జగదీష్, లవ, కుశల్ తదితరులు పాల్గొన్నారు.

# గణనాథుని ఆశీస్సులు అందరికీ ఉండాలి

**- సీపీఐ కాలనీలో వైభవంగా వినాయక ఉత్సవాలు.. ప్రత్యేక పూజల్లో ఎమ్మెల్యే కాలే యాదయ్య**

**- ఘనంగా అన్నప్రసాద వితరణ కార్యక్రమం**

**- 57 వేలకు లడ్డు దక్కించుకున్న పెద్దగోళ్ల మల్లేష్,చిన్న లడ్డును 50 వేలకు దక్కించుకున్న కావేరీ సత్యనారాయణ**

**చేవెళ్ల, సెప్టెంబర్ 20(మీడియా టుడే):** చేవెళ్ల మున్సిపల్ 17వ వార్డు సీపీఐ కాలనీలో వినాయక యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుని ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఏడో రోజు చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, మున్సిపల్ చైర్పర్సన్ పాల్గొని గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గణనాథుని ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం వినాయక యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేవెళ్ల పీఏసీఎస్ చైర్మన్ దేవర వెంకట్‌రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షుడు ఆగిరెడ్డి, కౌన్సిలర్లు కృష్ణ నాయక్, మద్దెల శ్రీనివాస్, బీజేపీ మున్సిపల్ అధ్యక్షుడు అత్తెలి అనంత్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ వైభవ్ రెడ్డి, ప్రారంభించారు. నిమర్జనం సందర్భంగా లడ్డువేలం పాట ఉత్సాహంగా కొనసాగింది. పెద్ద లడ్డును పెద్దగోళ్ల మల్లేష్ 57001



రూపాయికి దక్కించు కున్నారు. చిన్న లడ్డును కావేరి సత్యనారాయణ 50001 రూపాయలకు దక్కించుకున్నారు. ప్రత్యేక పూజల్లో వైస్ చైర్మన్ రాము గౌడ్, పీసీసీ ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ సున్నపు వసంతం, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి, కౌన్సిలర్లు శైలజ ఆగిరెడ్డి, మనీషా అనంత్ రెడ్డి, మంగలి కళ్యాణి యాదగిరి, దేవులపల్లి శ్రీనివాస్ రెడ్డి, ధవల్గారి గోపాల్ రెడ్డి, మూడిమ్యాల పీఏసీఎస్ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి, మాజీ సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు మధుసూదన్ గుప్తా, కో ఆప్షన్ సభ్యులు ఫరిన్ ఖదీర్ పాషా, లావణ్య శంకర్, జంగీర్, మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్,



మండల అధ్యక్షుడు గిరిధర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్, రామా గౌడ్, చందు, బ్యాగరి నరసింహులు, రమేష్, కడమంచి ఆనంద్, బాబు, బీజేపీ మున్సిపల్ కార్యదర్శి పత్తి సత్యనారాయణ, కరికే సత్యనారాయణ, బండారి శేఖర్‌రెడ్డి, మాధవరెడ్డి, గణేష్, తెలుగు శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్ , కాసుల రాఘవ్ గౌడ్, శ్రీనివాస్, వినాయక యూత్ అసోసియేషన్ సభ్యులు మైపాల్, మహేష్, బాబురావు, భాను, మనీ, చంటి, రమేష్, సందీప్, శివ, సంజయ్, నవదీప్, సర్జున్, అంకిత్, శ్రీనివాస్, సాయిరాం, లోకేష్, చింటూ, బంటి, తదితరులు పాల్గొన్నారు.

# దేశంలోనే మొట్టమొదటి విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్

**ఏఐఎస్ఎఫ్ 90వ వార్షికోత్సవ వేడుకలను జయప్రదం చేయండి**

**గోడపత్రికలను ఆవిష్కరించిన ఏఐఎస్ఎఫ్ నాయకులు**

**గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (సెప్టెంబర్ 20)**

అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) 90వ వార్షికోత్సవ వేడుకలను జయప్రదం చేయాలని కోరుతూ జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బీసీ కళాశాల బాలుర వసతి గృహంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు గోడపత్రికలను ఆవిష్కరిం చారు.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ప్రవీణ్, జిల్లా అధ్యక్షుడు భరత్ మాట్లాడుతూ, ఈ నెల 28, 29, 30 తేదీల్లో హనుమకొండ నగరంలో ఏఐఎస్ఎఫ్ 90వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. దేశంలోనే మొట్టమొదటి విద్యార్థి సంఘంగా ఏఐఎస్ఎఫ్ ఆవిర్భవిం చిందని, భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమంలో విద్యార్థులను భాగ స్వాములను చేస్తూ ఏఐఎస్ఎఫ్ కీలక పాత్ర పోషిం చిందని తెలిపారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరే కంగా జరిగిన పోరాటంలోనూ, తెలంగాణ ఉద్యమం లోనూ ఏఐఎస్ఎఫ్ విద్యార్థులు కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు.90 సంవత్సరాలుగా విద్యారంగ సమస్యలపై అలుపెరుగని పోరాటాలు నిర్వహిస్తూ, విద్యార్థుల్లో చైతన్యాన్ని నింపుతున్న సంఘంగా ఏఐ ఎస్ఎఫ్ కొనసాగుతోందని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగ సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తున్నాయని వారు విమర్శిం చారు. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షి ప్‌లు, ఫీజు



రీయిం బర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని, సంక్షేమ హాస్టళ్లు, గురుకులాల్లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఏఐఎస్ఎఫ్ 90వ వార్షికోత్సవ వేడుకలను విజయవంతంగా నిర్వహి ంచడంతో పాటు, ఈ వేడుకల స్ఫూర్తితో భవి ష్యత్తులో విద్యారంగ సమ స్యలపై మరింత రెట్టింపు ఉత్సాహంతో పోరాటాలు నిర్వహిస్తామని నాయకులు తెలిపారు.ఈ కార్యక్ర మంలో ఏఐఎస్ఎఫ్ డివిజన్ కార్యదర్శి శివకుమార్ నియోజకవర్గ ఉపా ధ్యక్షుడు మంజునాథ్, నాయకులు మల్లేష్, అంజి, శివ తదితరులు పాల్గొన్నారు

# కమిషనర్ ఆదేశాలకే దిక్కులేదు

**పలుసార్లు కలిసినా కదలని ఫైల్! -పోలీస్ బాస్ ఉత్తర్వులనే బేఖాతరు చేసిన 4వటౌన్**

**ఎస్హెచ్ఓ . బాధితురాలు సుదీర్ఘ న్యాయపోరాటం**

**నిజామాబాదు సెప్టెంబర్ 20 (మీడియా టుడే ప్రతినిధి)**

:ఉన్నతాధికారుల ఉత్తర్వులను క్షేత్రస్థాయి పోలీస్ అధికారులు ఏ విధంగా తుంగలో తొక్కుతున్నారో చెప్పడానికి నిజామాబాద్‌లో జరుగుతున్న ఈ ఘటనే నిదర్శనం. స్వయంగా నగర పోలీస్ కమిషనర్ (జూ) ఒక వివాదానికి సంబంధించి వెంటనే కేసు నమోదు చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినప్పటికీ, సదరు 4వ స్టేషన్ హౌస్ సర్ అధికారి ఇప్పటివరకు ఎఫ్ఐఆర్ నమోదు చేయకపోవడం తీవ్ర సంచలనంగా మారింది

**కమిషనర్‌ను పలుసార్లు కలిసినా స్పందన శూన్యం:**

బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం.. తనకు జరిగిన అన్యాయంపై స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినప్పటికీ అక్కడి పోలీసులు కేసు నమోదు చేయకుండా నిర్లక్ష్యం వహించారు. దీంతో బాధితుడు ఏకంగా నాలుగు సార్లు పోలీస్ కమిషనర్‌ను వ్యక్తిగతంగా కలిసి తన గోడు వెళ్లబోసుకున్నారు. **బాధితురాలు** పరిస్థితిని చూసి చలించిన కమిషనర్, వెంటనే సదరు స్టేషన్ పరిధిలోని ఎస్ ఎచ్ ఓ కి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టాలని ప్రతిసారీ ఆదేశించారు. అయితే, కమిషనర్ ఆఫీస్ నుండి స్వయంగా ఆదేశాలు వెళ్లినా.. సదరు ఎస్ఎచ్ఓమాత్రం కమిషనర్ ఆర్డర్లను సైతం బేఖాతరు చేస్తూ రకరకాల కొర్రీలతో కాలయాపన చేస్తుండడం పోలీస్ శాఖలోనే తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

**ఆర్టీఐ అప్పీళ్లు, అథారిటీకి పిటిషన్లు దాఖలు:**

ఈ వ్యవహారంలో పారదర్శకత కోసం బాధితుడు సమాచార హక్కు చట్టం ద్వారా దరఖాస్తు చేసుకోగా, పోలీస్ శాఖ నుండి మొదట అరకొర సమాధానం వచ్చింది. దీనిపై వెనక్కి తగ్గని బాధితుడు ఇప్పటికే ఆర్టీఐ మొదటి అప్పీల్ కూడా దాఖలు చేశారు. అంతటితో ఆగకుండా, పోలీస్ అధికారుల విధివిస్మరణపై పోలీస్ కంప్లైంట్స్ అథారిటీ కి కూడా రాతపూర్వకంగా పిటిషన్ సమర్పిం చారు. ఉన్నతాధికారుల ఆదేశాల కాపీలు, ఆర్ టీ ఐ అప్పీళ్లు, అథారిటీ పిటిషన్లు అన్నీ చేతిలో ఉన్నా.. క్షేత్రస్థాయిలో ఎఫ్ఐఆర్ నమోదు కాకపోవడం సామాన్యుడికి చట్టంపై నమ్మకం పోయేలా చేస్తోందని బాధితుడు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**న్యాయస్థానం వైపు బాధితురాలు అడుగులు:**

దేశంలో అమల్లోకి వచ్చిన నూతన నేర చట్టం భారతీయ నాగరిక్ సురక్షా సంహ, 2023 ప్రకారం.. కాగ్నిజబుల్ నేరం జరిగినట్లు సమాచారం వస్తే వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేయడం పోలీసుల ప్రాథమిక విధి. పైగా ఉన్నతా ధికారి ఉత్తర్వులను ఉద్దేశపూర్వకంగా తిరస్కరించడం తీవ్రమైన విధివిస్మరణ కిందికే వస్తుంది.పోలీస్ వ్యవస్థలోని అన్ని స్థాయిల్లో న్యాయం కోసం ప్రయత్నించి విసిగిపోయిన బాధితుడు.. తాను సేకరించిన అన్ని బలమైన ఆధారాలతో (4 సార్లు సీపీని కలిసిన వివరాలు, ఆర్టీఐ అప్పీల్, అథారిటీ పిటిషన్ రశీదులు) త్వరలోనే జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కోర్టు , హైకోర్టును ఆశ్రయించి న్యాయపోరాటం చేయనున్నట్లు ప్రకటించారు. ఉన్నతాధికారుల ఆదేశాలకే విలువ లేకపోతే ఇక సామాన్య ప్రజలకు రక్షణ ఎక్కడ ఉంటుందని బాధితురాలు ప్రశ్నిస్తున్నారు.




# తిరుమల నగర్ కాలనీలో ఘనంగా వినాయక నిమజ్జనం

**బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి ) సెప్టెంబర్ 20 న్యూస్**

57వ నాదర్‌గుల్ డివిజన్ పరిధిలోని తిరుమల నగర్ కాలనీలో వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. యూత్ అసోసియేషన్ సభ్యులు రాకేష్, రాజేష్‌ల ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమంలో పలువురు ముఖ్య అతిథులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి సామిడి చరణ్ రెడ్డి, 58వ డివిజన్ ప్రశాంతి హిల్స్ యూత్ అధ్యక్షులు వరికుప్పల శివ, సెక్టార్ ఎస్ఐ హాజరయ్యారు.ఈ సందర్భంగా కాలనీ సభ్యులు, యూత్ అసోసియేషన్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. భక్తుల సందడితో కాలనీలో పండుగ వాతావరణం నెలకొంది.



# శ్రీ వినాయక యూత్ ఆధ్వర్యంలో విఘ్నేశ్వర ప్రత్యేక పూజలు

**పాలడుగుల నాగరాజు, మీడియా టుడే, గీసుకొండ,సెప్టెంబర్ 20**



శ్రీ వినాయక యూత్ ఆధ్వర్యంలో విఘ్నేశ్వర స్వామికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు స్వీకరిం చారు.ఈ కార్యక్రమంలో గాధం శ్రీలత, కుమార్, సాంబయ్య, సాంబలక్ష్మి,రమేష్ అయ్యగారు, విగ్రహ దాత మండల రవి, లడ్డూ దాత గడ్డల నాగరాజు,న్యాల నర్సయ్య, రమేష్, కాగిత మహేష్, కంది రణిల్ రెడ్డి, జల్లెల కొమురయ్య, గాధం శివ,ఆడెపు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

# అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎంపీపీ



**త్రిపురారం సెప్టెంబర్ 20 మీడియా టుడే (నలగొండ జిల్లా బ్యూరో)**

త్రిపురారం మండల కేంద్రంలో నేతి నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అనుముల పాండమ్మ శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తులు, ప్రజలకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో త్రిపురారం సర్పంచ్ బైరం లక్ష్మీ కృష్ణ, ఉప సర్పంచ్ అనుముల నాగమణి పాపిరెడ్డి, వార్డు సభ్యుడు పల్లెబోయిన సైదులు యాదవ్, టీఆర్ఎస్ మండల నాయకులు అనుముల శ్యాంసుందర్ రెడ్డి, మజ్జిగపు శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# PRC మంచి ఫిట్‌మెంట్‌తో, పెండింగ్‌లో ఉన్న అన్ని ఋణాలు ఇప్పించే బాధ్యత నాదే

**ఉపాధ్యాయ ఎమ్మెల్సీ , గద్వాల ఎమ్మెల్యే**

**గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (సెప్టెంబర్ 20)**



గద్వాల జిల్లా అనంత ఫంక్షన్ హాల్ లో ౹ా=ుఖ ుూ జోగులాంబ గద్వాల జిల్లా శాఖ సర్వసభ్య సమావేశం గద్వాల నందు జిల్లా అధ్యక్షులు పచ్చర్ల తిమ్మారెడ్డి అధ్యక్షతన జిల్లా ప్రధాన కార్యదర్శి బి.ఎన్. వేణుగోపాల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అతిథులుగా గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ శ్రీ పింగిలి శ్రీపాల్ రెడ్డి గారు పెన్షనర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్రీ మీపేరి వెంకట్ రెడ్డి, ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షులు శ్రీ బుచ్చారెడ్డి, జిల్లా మాజీ అధ్యక్షులు శ్రీ పరమేశ్వర్ రెడ్డి, జిల్లా గౌరవ అధ్యక్షులు శ్రీ నరసింహారెడ్డి, +ఎవీం సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీ వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.అదేవిధంగా జోగులాంబ గద్వాల జిల్లాలో ఉపాధ్యాయులకు అండదండగా ఉంటూ, విద్యాభివృద్ధికి విశేష కృషి చేస్తున్న గద్వాల ఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ని ఈ సందర్భంగా ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి అభినందించారు.ఉపాధ్యాయ ఎమ్మెల్సీ శ్రీ పింగిలి శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూరాష్ట్రంలోని ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న౹ా=జను మంచి ఫిట్‌మెంట్‌తో అమలు చేయించడంతో పాటు, పెండింగ్‌లో ఉన్న 6 ఋణాలను ఇప్పించే బాధ్యత తనదేనని పేర్కొన్నారు.ముఖ్యమంత్రితో జరగనున్న సమావేశంలో ఉపాధ్యాయుల సమస్యలపై చర్చలు సఫలీకృతం కాకపోతే,౹ా=ుఖ ుూ సంఘం పక్షాన ఉద్యమ కార్యాచరణను ప్రకటిస్తామని ఆయన తెలిపారు.ఉపాధ్యాయుల సమస్యలపై నిరంతరం కృషి చేస్తున్న సంఘం౹ా=ుఖ ుూ ఎమ్మెల్యే మాట్లాడుతూ..ఉపాధ్యాయులు విద్యాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తూ పేద విద్యార్థులను ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలని సూచించారు.ఉపాధ్యాయులపై ఉన్న విద్యా బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దాలని ఆయన అన్నారు. ఉపాధ్యాయులకు సంబంధించిన ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురావడంతో పాటు, గౌరవ ఎమ్మెల్సీ శ్రీ పింగిలి శ్రీపాల్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లాలని, ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ శ్రీ పింగిలి శ్రీపాల్ రెడ్డిని ఎమ్మెల్యే ఈ సందర్భంగా అభినందించారు.ఈ సమావేశంలో ఉమ్మడి జిల్లా జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జంబురామన్ గౌడ, జిల్లా సీనియర్ నాయకులు రమేష్ నాయుడు,మాజీ ఎంపీపీ విజయ్, జిల్లా సర్పంచ్ల సంఘ అధ్యక్షుడు రాజశేఖర్, మాజీ కౌన్సిలర్ తుమ్మల నరసింహులు యాదవ్, నాయకులు జిల్లాలోని 13 మండలాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, మండల కార్యవర్గ సభ్యులు, రాష్ట్ర మరియు జిల్లా బాధ్యులు, ౹ా=ుఖ ుూ ప్రాథమిక సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# బండారుపల్లిలో ఘనంగా మహా అన్నదాన కార్యక్రమం

**మహాగణపతి కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.**

**ములుగు జిల్లా బండారుపల్లి సెప్టెంబర్20(మీడియా టుడే)**



మహాగణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 16వ సంవత్సరం బాల గణపతిని ప్రతిష్టించి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఆదివారం కార్యక్రమాన్ని నిర్వహించి భక్తులకు అన్నదానం చేశారు.ఈ మహా అన్నదాన కార్యక్రమానికి బుద్ధార్తి భాస్కర్, మిట్ట పరమేష్, మధుకర్‌తో పాటు గ్రామ పెద్దలు, మహాగణపతి కమిటీ సభ్యులు, రైతులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు.మహాగణపతి కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు మరియు దాతల సహకారంతో మహా అన్నదాన కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం భక్తిశ్రద్ధలతో గణపతి నవరాత్రి ఉత్సవాలను నిర్వహిస్తున్నామని, గ్రామ ప్రజల సహకారంతో కార్యక్రమాలను ఘనంగా కొనసాగిస్తున్నామని తెలిపారు. అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు నిర్వాహకులను అభినందించా